అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 7-3-2018

సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 4 సంచిక : 68 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar, Mahaboobnagar, Warangal | W O W | 14 + 16 పేజీలు ధర : 5.00

కొలువుల దందా

హెచ్‌సీయూలో అక్రమ నియామకాలు

- జాతీయత లేకున్నా పర్మినెంట్ ఉద్యోగాలు
- పీజీ లేకుండానే పీహెచ్‌డీ చేసినా జాబ్
- స్క్రీనింగ్ కమిటీ వద్దన్నా పట్టించుకోని వైనం
- ఎలాంటి ఎంక్వైరీలు లేకుండానే నియామకాలు
- రింగ్ మాస్టర్ నాటి వీసీ రామస్వామి..?
- స.హ చట్టం సమాచారంతో వెలుగులోకి...

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) అక్రమ నియామకాలకు అడ్డాగా మారిపోతున్నది. నిబంధనలకు విరుద్ధంగా కొలువులు కట్టబెడుతున్నారు. "వడ్డించేవాడు మనోడైతే..." అనే సామెత హెచ్‌సీయూ అధికారులకు సరిగ్గా సరిపోతుంది. జాతీయత లేకున్నా, పీజీలు లేకున్నా ప్రొఫెసర్ ఉద్యోగులు కట్టబెట్టేస్తున్నారు. ఈ అక్రమ నియామకాలపై హెచ్‌సీయూ అధికారులకు ఫిర్యాదులందినా విచారణ చేయకుండా తప్పించుకుంటున్నారు. వర్సిటీలో జరిగిన అక్రమ నియామకాలపై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం..



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నిత్యం ఏదో ఓ అంశంతో వార్తల్లో నిలుస్తున్నది. తాజాగా వర్సిటీలో అక్రమ నియామకాల అంశం సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి వచ్చింది. 2007 నుంచి 2012 వరకు జరిగిన వివిధ నియామకాల్లో ఈ అక్రమాలు చోటు చేసుకున్నాయి. జాతీయత తప్పుచెప్పిన వారిపై చర్యలు తీసుకోకుండా వారికి ప్రమోషన్లు ఇస్తున్న వర్సిటీ, ఇటీవల విద్యార్థతలు తప్పుచెప్పారనే సాకుతో 20ఏండ్ల నుంచి పనిచేస్తున్న ఓ ఉద్యోగిని తొలగించిన విషయం తెలిసిందే. ఈ నియామకాల వెనుక పెద్దమొత్తంలో చేతులు మారినట్టు వర్సిటీలో ప్రచారం సాగుతోంది. అయితే కొన్ని మాత్రమే బయటికి రాగా..ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగాయో అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

పీజీ లేకుండానే పీహెచ్‌డీ...

వర్సిటీలో 2011 డిసెంబర్‌లో మెడికల్ సైన్స్ విభాగంలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ వేశారు. దీనిలో 35మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 22మంది అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు దరఖాస్తు చేశారు. ఈ పోస్టుకు తప్పనిసరిగా పీజీతో పాటు పీహెచ్‌డీ అర్హత తప్పనిసరి. కానీ రిషిభరద్వాజ్ అనే వ్యక్తికి ఎలాంటి పీజీ లేకుండా పీహెచ్‌డీ ఉన్నా, ఆయన ఆ కొలువు ఇచ్చేశారు. చిత్రంగా స్క్రీనింగ్ కమిటీ రిమార్కుల్లోనూ పీజీ లేదు, టీచింగ్, రిసెర్చ్ ఎక్స్‌పీరియన్స్ లేదు అని రాశారు. గుడ్ ...11లో

రెండులక్షల కోట్లు ఆవిరి

- భయపెట్టిన బ్యాంకింగ్ స్టాక్స్
- ఎగిసి.. పడిన స్టాక్ మార్కెట్లు



వివరాలు 12లో



గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- 28 మంది మృతి

వివరాలు 2లో

ఉద్యోగం రాలేదని వికలాంగుడి ఆత్మహత్య

- ఎల్బీనగర్ సాగర్ రింగ్‌రోడ్డులోని హాస్టల్‌లో ఘటన
- ఘటనా స్థలాన్ని సందర్శించిన పలువురు ప్రముఖులు
- మృతునికి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

వివరాలు 11లో

హింసారాజకీయానికి పుట్టగతులుండవు

కోల్‌కతా ప్రదర్శనలో సీతారామ్ ఏచూరి



వివరాలు 2లో

బీసీ నిధులపై శ్వేతపత్రం ఇవ్వండి..

- రాబోయే బడ్జెట్‌లో సబ్‌ప్లాన్‌ను ప్రకటించాలి : రాష్ట్ర సదస్సులో వక్తల డిమాండ్
- సర్వే గణాంకాలను బయటపెట్టాలి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి ఇప్పటిదాకా బీసీ సంక్షేమం కోసం ఎన్ని నిధులు కేటాయించారో చెప్పాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈ అంశంపై తక్షణం శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని వారు కోరారు. 'బీసీల సమగ్రాభివృద్ధి కోసం ప్రణాళికను ప్రకటించాలని' డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లె గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మెన్ ప్రొఫెసర్ కె.మురళీ మనోహర్ మాట్లాడుతూ... రాబోయే బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనారిటీల కోసం ఎన్ని నిధులు కేటాయిస్తున్నారో...11లో

నినాదాల హోరు...

రెండోరోజూ పార్లమెంట్ స్తంభన

వివరాలు 11లో



రూ.5 కోట్ల బంగారం స్వాధీనం

- ప్రభుత్వానికి పన్ను కట్టాల్సి వస్తుందని తరలింపు
- ముగ్గురి అరెస్టు




నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వానికి పన్ను కట్టాల్సి వస్తుందని బంగారు ఆభరణాలను గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న ముగ్గురిని సౌత్‌జోన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.5కోట్ల విలువైన 15.239 కిలోల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి బషీర్‌బాగ్‌లోని కమిషనరేట్‌లో సౌత్‌జోన్ డీసీపీ సత్యనారాయణతో కలిసి పోలీసు కమిషనర్ వీవీ శ్రీనివాసరావు మంగళవారం విలేకర్లకు వివరించారు. వి.అగర్వాల్ ఛత్రినాకాలోని రాజారామ్ జువెలరీ షాపు యజమాని. తన వద్ద ఉన్న ...11లో

మూడో ఫ్రంట్ మంచిదే...

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు



వివరాలు 11లో



ధరావత్ గల్లంతు

ఉమ్మడి మెదక్ జిల్లాలోనే రూ.1.80 కోట్లు

- 2013 స్థానిక సంస్థల ఎన్నికల డిపాజిట్ సొమ్ము ఇవ్వని అధికారులు
- డబ్బులు సీఎం సహాయనిధికి, పథకాలకు మళ్లింపు?



నవతెలంగాణ - సంగారెడ్డి ప్రతినిధి

ఐదేండ్ల కింద స్థానిక సంస్థల్లో పోటీచేసిన అభ్యర్థుల ధరావత్ సొమ్మును అధికారులు నేటికీ ఇవ్వలేదు. 'మా డబ్బులు ఇప్పించండి సారూ' అంటూ ఎంపీడీఓ, ఆర్డీఓ, కలెక్టర్ల చుట్టూ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఎన్నికల్లో డిపాజిట్లు దక్కించుకున్న అభ్యర్థులు తిరుగుతున్నా వారు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. ఒక్క మెదక్ ఉమ్మడి జిల్లాలోనే అక్షరాల కోటి ఎనభై లక్షల రూపాయలను అధికారులు చెల్లించాల్సి ఉంది. మరో వైపు స్థానిక ఎన్నికల డిపాజిటు మొత్తాలను సీఎంఆర్ఎఫ్ ఖాతాలకు, పలు పథకాలకు వెచ్చిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది.

ఉమ్మడి మెదక్ జిల్లాలో 46 జడ్పీటీసీ, 550 ఎంపీటీసీ, 1,066 గ్రామ పంచాయతీ, 10,444 వార్డులకు 2013లో ఎన్నికలు నిర్వహించారు. ఇందులో 69 గ్రామాల్లో సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 995 గ్రామాల్లో 3,236 మంది పోటీ చేశారు. మొత్తం 1,412 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా, 9,016 వార్డులకు 23,650 మంది పోటీచేశారు. 46 మండలాల్లో 300 మంది జడ్పీటీసీ స్థానాలకు, 590 ఎంపీటీసీ స్థానాలకు 1,650 మంది అభ్యర్థులు పోటీచేశారు. ఎన్నికల్లో వార్డుమెంబర్లుగా పోటీచేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు రూ.250, ఓసీలు రూ.500 చొప్పున, సర్పంచ్ అభ్యర్థులు ఓసీలు రూ.2వేలు, మిగతావారు రూ.వెయ్యి డిపాజిట్ చేశారు. ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేసినవారిలో ఓసీలు రూ.2వేలు, ఇతరులు రూ. 1,250, జడ్పీటీసీ స్థానాల్లో ఓసీ అభ్యర్థులు రూ5వేలు, బీసీ,ఎస్సీ,ఎస్టీలు రూ. 2500 చొప్పున డిపాజిట్లు చేశారు. అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం అభ్యర్థుల నుంచి డిపాజిట్ల రూపంలో 1.80కోట్లు వసూలయ్యాయి. ఆయా అభ్యర్థులు ఎన్నికల నామినేషన్ల సమయంలో ఎంపీడీఓల ఖాతాల్లో జమ చేశారు. ఎన్నికల్లో పోటీ చేసి డిపాజిట్లను కోల్పోయిన అభ్యర్థుల మొత్తాలను ప్రభుత్వ ఖాతాలో జమ చేసి, ఓడిపోయిన...11లో

తమిళనాడులో పెరియార్ విగ్రహం ధ్వంసం

ఇద్దరు బీజేపీ కార్యకర్తల అరెస్ట్



వివరాలు 2లో

భజరంగ్‌దళ్ పైశాచికం

- తల్లి వేళ్లు కోసి.. తనయుడిపై అరాచకం
- గుజరాత్‌లో ముస్లిం కుటుంబంపై విరుచుకుపడ్డ హిందూత్వశక్తులు

వివరాలు 2లో












త్రిపురలో హింసోన్మాదం

- ఇద్దరు మృతి
- రెచ్చిపోతున్న హిందూత్వవాదులు
- లెనిన్ మరో విగ్రహం విధ్వంసం
- దాడులపై మిన్నంటుతున్న నిరసనలు

అగర్తల, న్యూఢిల్లీ, కోల్‌కతా : త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన నాటి నుంచి ఆ రాష్ట్రంలో హింసోన్మాదానికి తెరలేచింది.. ఆర్ఎస్ఎస్, బీజేపీ, ఐపీఎఫ్‌టీ కార్యకర్తల విధ్వంసకాండతో అట్టుడుకుతున్నది. లెఫ్ట్ కార్యకర్తలు, ప్రత్యేకంగా సీపీఐ(ఎం) కార్యాలయాలను లక్ష్యంగా చేసుకొని హిందూత్వవాదులు, వేర్పాటువాదులు మూకుమ్మడిగా రెచ్చిపోతున్నారు. బెలోనియా పట్టణంలో భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తూ... హిందూత్వవాదులు లెనిన్ విగ్రహాన్ని జేసీబీని ఉపయోగించి మరీ కూల్చివేసిన ఘటన వారి విధ్వంసకాండకు పరాకాష్టగా మారింది. అక్కడితో ఆగని వారి విధ్వంస కాండ మంగళవారం రష్యన్ విప్లవకారుడి మరో విగ్రహాన్ని ధ్వంసం చేశారు. దక్షిణ త్రిపురలోని సబ్‌రూమ్ పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అనేక ప్రాంతాల్లో జరుగుతున్న దాడులు ఇంకా బయటకురావడంలేదు. త్రిపురలో ఒక చిన్న పట్టణమైన జిరానియాలో ఇద్దరు కార్యకర్తలను హత్య చేశారు. బాంబుపేలుడు ఘటనలో ఒక మహిళ మృతిచెందగా, మరో కార్యకర్తను అతి కిరాతకంగా కత్తులతో పొడిచి హత్య చేశారు. ధలై జిల్లాలోని కమల్పూర్‌లో 19 మంది సీపీఐ(ఎం) కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారు. అక్కడ సీపీఐ(ఎం) కార్యదర్శి నివాసం సహా నాలుగు ఇండ్లను తగులబెట్టారు. కాగా దీనిపై సీపీఐ(ఎం) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వారికి 'కమ్యూనిజం ఫోబియా' పట్టుకుందని విమర్శించింది. ఫలితాలు వెలువడిన ఒక్క శనివారం రోజునే తమ కార్యకర్తలతోపాటు, పార్టీ కార్యాలయాలపై విధ్వంసానికి సంబంధించిన 200లకు పైగా కేసులు నమోదైనట్టు సీపీఐ(ఎం) తెలిపింది. సోమవారం నాటికి 415 మంది సీపీఐ(ఎం) కార్యకర్తలు, మద్దతులపై 'భౌతిక దాడులు' జరిగాయని, 1.539 మంది కార్యకర్తలు, మద్దతుదారుల ఇండ్లను ధ్వంసం చేశారనీ, 196 ఇండ్లకు నిప్పుపెట్టారనీ, 134 పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారనీ, 64 కార్యాలయాలు తగులబెట్టారని, బీజేపీ, దాని భాగస్వామ్య పక్షం ఐపీఎఫ్‌టీ మద్దతుదారులు కలసి 208 కార్యాలయాలను 'బలవంతంగా ఆక్రమించుకున్నారని' సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కార్యదర్శి బిజన్ ధర్ చెప్పారు. బీజేపీ-ఐపీఎఫ్‌టీ బెదిరింపులతో సీపీఐ(ఎం) కార్యకర్తలు ఇండ్లకు కూడా వెళ్ళలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని అన్నారు. భౌతికదాడుల ద్వారా సీపీఐ(ఎం) పునాదిని నాశనం చేయాలని వారు భావిస్తున్నారు. ఆ లక్ష్యంతోనే కార్యాలయాలపై దాడులు, విధ్వంసకాండ జరుగుతున్నదని అన్నారు.

ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యమైనవి కావు : డి రాజా

ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు ఆమోదయోగ్యమైనవి కావని సీపీఐ నేత డి రాజా అన్నారు. త్రిపురలో హింసాత్మక ఘటనలను ఆయన ఖండించారు. 'మన దేశం బహుళ పార్టీల ప్రజాస్వామ్యంలో ఒకసారి ఓ పార్టీ గెలిస్తే.. మరోసారి మరో పార్టీ గెలుస్తుంది. దానర్థం విగ్రహాలను కూల్చివేసి విధ్వంసం సృష్టించాలని కాదు. చట్టం తన పని తాను చేయాలి' అని రాజా అన్నారు.

కోల్‌కతాలో నిరసనలు

త్రిపురలో లెనిన్ విగ్రహాని కూల్చివేసిన ఘటనకు నిరసనగా కోల్‌కతాలో సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎస్‌యూసీఐ) కార్యకర్తలు నిరసనలకు దిగారు. మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

భిన్న సిద్ధాంతాల మేళవింపే మన దేశం : జేడీయూ

భిన్న సిద్ధాంతాల మేళవింపే మన దేశమని గుర్తుంచుకోవాలని జేడీయూ నేత, ఎంపీ హరివంశ్ అన్నారు. 'లెనిన్ విగ్రహాన్ని కూలివేయడం చాలా తప్పు. ఈ దేశ ప్రజలు విభిన్న సిద్ధాంతాలను నమ్ముతారు.

రిపబ్లిక్ రష్యా కుప్పకూలిన తర్వాత అక్కడ లెనిన్ విగ్రహాలను కూల్చివేసిన ఘటనలు చోటుచేసుకున్నాయి. కానీ, భారతదేశం రష్యా కాదు, అన్ని సిద్ధాంతాలకు ఇక్కడ మద్దతు ఇవ్వాలి. 1970లో పేదల కోసం భారీ విప్లవాన్ని లెనిన్ సాధించిపెట్టారు. అలాంటి నేత విగ్రహాలను కూల్చివేయడం దారుణం' అని జేడీయూ ఎంపీ అన్నారు. అటు కేంద్రం, ఇటు బీహార్‌లో బీజేపీ, జేడీయూ భాగస్వామ్యపక్షాలుగా ఉన్న విషయం తెలిసిందే.

హింసాకాండను ఆపండి : సీపీఐ(ఎం)

తక్షణమే హింసాకాండను ఆపాలని బీజేపీ, ఐపీఎఫ్‌టీ కూటమికి సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేసింది. సీపీఐ(ఎం) నేత గౌతమ్ దాస్ మంగళవారం ఇక్కడ మీడియాతో మాట్లాడారు. మంగళవారం నుంచి రాష్ట్రంలో 10, 12వ తరగతి పరీక్షలు జరుగుతున్నాయనీ... విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొనైనా ఈ హింసాకాండను తక్షణం ఆపాలని దాస్ అన్నారు. 'బోర్డు పరీక్షలు రాస్తున్న విద్యార్థుల ఇండ్లపై కూడా దాడులు జరిగినట్టు మా దృష్టికి వచ్చింది. విద్యార్థులను పరీక్షలు రాయనివ్వాలని పాలక పార్టీకి మేం విజ్ఞప్తి చేస్తున్నాం' అన్నారు.

విదేశీ నాయకుల అవసరమేంటి?

ఒక విదేశీయుడి విగ్రహం ఇక్కడ అవసరమేంటని హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హన్స్‌రాజ్ అహిర్ ప్రశ్నించారు. మహాత్మాగాంధీ, జన్‌సంఘ్ వ్యవస్థాపకులు దీన్ దయాల్ ఉపాధ్యాయ వంటి భారతీయ నాయకుల విగ్రహాలను పెట్టాలని సూచించారు.

మోడీకి లెఫ్ట్ ఎంపీల వినతి

త్రిపురలో చెలరేగుతున్న హత్యాకాండ నేపథ్యంలో ప్రధాన మంత్రి మోడీకి సీపీఐ(ఎం), లెఫ్ట్ ఎంపీలు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో నేత, లోక్‌సభ సభ్యులు మహమ్మద్ సలీం నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం ప్రధానిని కలిసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి బీజేపీ గూండాలు సీపీఐ(ఎం) కార్యకర్తలు, వారి నివాసాలు, పార్టీ కార్యాలయాలపై విధ్వంసకాండకు దిగుతున్నారని అందులో పేర్కొన్నారు. ఘటనలకు సంబంధించిన వివరాలను ఉదాహరించారు.

514 మంది గాయపడ్డారనీ, 1539 ఇండ్లపై దాడులు చేశారనీ, 196 ఇండ్లు అగ్నికి ఆహుతయ్యాయని, 134 పార్టీ కార్యాలయాలు ధ్వంసం చేశారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆ దాడులు నిరాఘాటంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ దాడులను, హింసను ఆపడానికి, పరిస్థితి మరింత తీవ్రతరం కాకుండా రాష్ట్రంలో శాంతి, సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆ వినతిపత్రంలో ప్రధానమంత్రిని కోరారు.

హింసా రాజకీయానికి పుట్టగతులుండవు : ఏచూరి



'అసెంబ్లీ ఫలితాలు వెలువడిన నాటి నుంచి త్రిపురలో రాజకీయ హింసకు బీజేపీ -ఆర్ఎస్ఎస్ తెరలేపింది. హింసాకాండను ప్రోత్సహిస్తే మినహా వారికి రాజకీయ భవిష్యత్తులేదని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి అన్నారు. ఇలాంటి హింసారాజకీయానికి పుట్టగతులుండవన్నారు. త్రిపుర ప్రజలు వారికి ఒక గుణపాఠం చెబుతారని ఏచూరి హెచ్చరించారు. బీజేపీ -ఆర్ఎస్ఎస్ స్వభావం ఇదే. దాడుల నేపథ్యంలో గవర్నర్ సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు' అని విమర్శించారు. త్రిపురలో విగ్రహాన్ని కూల్చివేతనకు నిరసనగా కోల్‌కతాలో సీపీఐ(ఎం) నేతలు, కార్యకర్తలు భారీ నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు.

హింస, ద్వేషంతో నిండినవే వామపక్షాలు రాజకీయాలు : మోడీ



తన పార్టీ కార్యకర్తల విధ్వంసకాండపై నోరుమెదపని మోడీ.. వామపక్షాలపైనే బురదచల్లే ప్రయత్నం చేశారు. వామపక్ష రాజకీయాలు హింస, ద్వేషంతో నిండినవని ఆరోపించారు. ప్రజలు వారిని ప్రతిచోటా తిరస్కరించారని అన్నారు. 'ఇది ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నదనీ, దేశంలో ఇప్పుడు ఒక్క కేరళలో మాత్రమే అధికారంలో ఉన్నదనీ, వారు తెరమరుగు అంచున ఉన్నారని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. విధ్వంసకాండపై మాత్రం ఆయన నోరుమెదపలేదు. బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం మట్లాడారు. త్రిపురలో గెలుపు 'సైద్ధాంతిక విజయం' ఆయన అభివర్ణించారు.

లెనిన్ ఒకరకమైన తీవ్రవాది.. దేశంలో ఆయన విగ్రహమెందుకు? సుబ్రమణ్యస్వామి



లెనిన్ విగ్రహ ధ్వంసంపై బీజేపీ రాజ్యసభ సభ్యులు సుబ్రమణ్యస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'లెనిన్ ఒకరకమైన తీవ్రవాది, ఆయన విగ్రహం బ.ా ం ెత ద ే శ ం లో అవసరమేంటి? సీపీఐ(ఎం) కావాలనుకుంటే ఆయన విగ్రహాన్ని తన పార్టీ ప్రధాన కార్యాలయంలో పెట్టుకొని పూజలు చేసుకోవాలి.. తప్ప బయటకాదు' అని స్వామి వ్యాఖ్యానించారు. 'విగ్రహాన్ని విధ్వంసం చేయలేదు.. బీజేపీ ఆ విగ్రహాన్ని సీపీఐ(ఎం) కార్యాలయానికి తరలించింది' అన్నారు. 'లెనిన్ విదేశీయుడు. రష్యాలో నియంతృత్వ పాలన కోసం అనేక మందిని ఆయన హతమార్చాడు. అటువంటి ఉగ్రవాదుల విగ్రహాలను మనదేశంలో నిలబెట్టాలని మీరు ఎందుకు అనుకుంటున్నారు?' అని స్వామి ప్రశ్నించారు.

విగ్రహం తల భాగంతో ఫుడ్‌బాల్ ఆడారు.. : ప్రత్యక్షసాక్షి

త్రిపుర దక్షిణ ప్రాంతంలోని బెలోనియా పట్టణం నడిబొడ్డున లెనిన్ విగ్రహం ఉంది. 2013 శాసనసభ ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపొందిన తర్వాత వ్లాదిమిర్ లెనిన్ విగ్రహాన్ని నిర్మించారు. రాష్ట్రంలో బీజేపీ కూటమి విజయం నేపథ్యంలో ఉత్సవాలు జరుపుకుంటున్న ఆ పార్టీ కార్యకర్తలు దాదాపు 200 మంది లెనిన్ విగ్రహం వద్ద గుమిగూడారు. జేసీబీ సహాయంతో 11.5 అడుగుల ఫైబర్ గ్లాస్‌తో తయారుచేసిన కార్మికవర్గ నేత లెనిన్ విగ్రహాన్ని కూల్చివేశారు. 'భారత్ మాతా కి జై' అంటూ నినాదాలు చేస్తూ విధ్వంసకాండకు దిగారు. 'విగ్రహం కిందపడిన తర్వాత.. శరీర భాగంతో తల భాగాన్ని వేరు చేశారు. కార్మిక నేత లెనిన్ తల భాగాన్ని తీసుకొని బీజేపీ కార్యకర్తలు ఫుట్ బాల్ ఆడుకున్నారు' అని ఆ ఘటన ప్రత్యక్ష సాక్షి తపస్‌దత్తా చెప్పారు. జేసీబీ డ్రైవర్ అశీశ్ పాల్‌ను అరెస్టు చేశామని, ఆ తర్వాత బెయిల్‌పై విడుదల చేశామని దక్షిణ త్రిపుర పోలీసు ఇన్స్‌పెక్టర్ ఇప్పర్ మోన్‌చెక్ తెలిపారు.

గుజరాత్‌లో ఘోర ప్రమాదం

కాలువలో ట్రక్కు పడి 28 మంది దుర్మరణం

అహ్మదాబాద్ : ట్రక్కు అదుపుతప్పి కాలువలో పడటంతో 28 మంది దుర్మరణంపాలైన విషాద ఘటన గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. బొటాడ్ జిల్లాలోని అనిద గ్రామంలో ఓ వివాహ వేడుకలో పాల్గొనడానికి 60 మందితో వెళ్తున్న ట్రక్కు.. రంగోలా దగ్గరలో భావ్‌నగర్-రాజ్‌కోట్ రాష్ట్ర రోడ్డు పై ఉన్న ఓ బ్రిడ్జి వద్ద కాలువలో పడటంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనలో 28 మంది మృతి చెందగా, 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలికి చేరిన పోలీసు అధికారులు.. సహాయక చర్యలను పర్యవేక్షించారు. కాగా మృతుల కుటుంబాలకు రాష్ట్ర సీఎం విజయ్‌రూపానీ రూ. 4 లక్షల చొప్పున నష్ట పరిహారం ప్రకటించారు.

కార్తీకి సుప్రీంకోర్టులో చుక్కెదురు

న్యూఢిల్లీ: ఐఎన్ఎక్స్ మీడియా కేసులో అరెస్టయిన కార్తీ చిదంబరానికి సుప్రీంకోర్టులో చుక్కెదురయింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సమన్లను సవాలు చేస్తూ కార్తీ దాఖలు చేసిన ముందస్తు బెయిలు పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్, డీవై చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కాగా, సీబీఐ కస్టడీని మరో మూడు రోజులపాటు పొడిగిస్తూ పాటియాల హౌస్ కోర్టు తీర్పునిచ్చింది. అయితే కార్తీని ప్రశ్నించడానికి 9 రోజుల కస్టడీని కోరుతూ తొలుత సీబీఐ కోర్టును కోరింది. దర్యాప్తునకు కార్తీ సహకరించడం లేదని, అందుకోసం అతన్ని ప్రశ్నించడానికి మరింత సమయం ఇవ్వాలని సీబీఐ తరపు న్యాయవాది తుషార్ మెహతా కోర్టుకు తన వాదనలో తెలిపారు.

భజరంగ్ దళ్ పైశాచికం

గాంధీనగర్: గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో ఓ వృద్ధ ముస్లిం మహిళ, ఆమె తనయుడిపై భజరంగ్‌దళ్ కార్యకర్తలు తెగబడ్డారు. ఆ ఇద్దరిపై ప్రాణ హానికి పాల్పడ్డవారిపై చర్య తీసుకోవాలని అల్పసంఖ్యాక వర్గాల సంఘం కార్యకర్తలు గుజరాత్ డీజీపీ శివానంద్ ఝాకు వినతి పత్రం ఇచ్చారు. గాంధీనగర్ శివారులోని ఛత్రాల్ గ్రామంలో మంగళవారం ఉదయం 52ఏండ్ల రోషన్ బీవీ సయ్యద్ పొలం పనులకు వెళ్తుండగా భజరంగ్ దళ్ కార్యకర్తలు ఆమెను పట్టుకుని వేళ్ల కోసేశారు. తల్లిని కాపాడాటానికి యత్నించిన తనయుడు ఫర్జాన్ సయ్యద్‌నూ తీవ్రంగా కొట్టారు. అతడి తలకు, చేతులకు గాయాలయ్యాయి. వారిద్దరూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈదాడి ఘటన తెలియగానే ఛత్రాల్ గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. గతేడాది బాబ్రీ విధ్వంస దినాన్ని ఆ గ్రామంలో పాటించారు. అప్పటినుంచి ఛత్రాల్ గ్రామంలో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో హిందూత్వ మూకలు తల్లి, తనయుడిపై దాడికి దిగడం గమనార్హం.

మేఘాలయ సీఎంగా కాన్రాడ్ సంగ్మా..

షిల్లాంగ్: మేఘాలయ 12వ ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ(ఎన్‌పీపీ) అధ్యక్షుడు కాన్రాడ్ సంగ్మా ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌సభ మాజీ స్పీకర్, మాజీ సీఎం పి.ఎ సంగ్మా కొడుకైన కాన్రాడ్.. ప్రస్తుతం ఆ రాష్ట్రంలోని తురా నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయనతో మేఘాలయ గవర్నర్ గంగాప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించారు. శనివారం వెల్లడైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 59 స్థానాలకు గానూ కాంగ్రెస్ 21, ఎన్‌పీపీ 19, యునైటెడ్ డెమోక్రటిక్ పార్టీ(యూడీపీ) 6, పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్(పీడీఎఫ్) 4, హిల్ స్టేట్ పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ(హెచ్ఎస్‌పీడీపీ) 2, బీజేపీ 2 సీట్లు సాధించగా.. ఇతరులు 5 నియోజకవర్గాల్లో గెలుపొందారు. కాగా.. తనకు 34 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నదని(ఎన్‌పీపీ 19, యూడీపీ 6, బీజేపీ 2, పీడీఎఫ్ 4, హెచ్ఎస్‌పీడీపీ 2, స్వతంత్రులు 1), ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కాన్రాడ్ సంగ్మా.. గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో మంగళవారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హాజరయ్యారు. ఐదు పార్టీలు కలిసి ఏర్పాటు చేసిన కొత్త ప్రభుత్వం.. పూర్తి కాలం కొనసాగుతుందా ? అన్నది ప్రశ్నార్థకమే. ఇదిలా ఉంటే బుధవారం(నేడు) జరగబోయే అసెంబ్లీ సమావేశంలో సంగ్మా బల నిరూపణ చేసుకోవాల్సి ఉంటుంది.

పిన్న వయస్సులో ఆర్థిక శాఖ మంత్రిగా...

నలభై ఏండ్ల వయస్సున్న కాన్రాడ్ 1999లో రాజకీయ ఆరంగేట్రం చేశారు. 2004లో తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ 182 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2008లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన కాన్రాడ్.. పిన్న వయస్సులో మేఘాలయ ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. 2016లో పి.ఎ సంగ్మా మరణం అనంతరం కాన్రాడ్.. ఎన్‌పీపీ అధ్యక్ష పదవిని చేపట్టారు.

నాగాలాండ్ సీఎంగా నెఫియూ రియో..

16లోగా బల పరీక్షలో నెగ్గాలి : గవర్నర్

బీజేపీకి ఉప ముఖ్యమంత్రి పదవి !

కొహిమా: నాగాలాండ్ ముఖ్యమంత్రిగా నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ నేత నెఫియూ రియో నియమితులయ్యారు. అయితే.. ఈనెల 16 లోగా అసెంబ్లీలో బల నిరూపణ చేసుకోవాలని రియోకు ఆ రాష్ట్ర గవర్నర్ పిబి ఆచార్య సూచించారు. ఇటీవల విడుదలైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నాగా పీపుల్స్ ఫ్రంట్(ఎన్‌పీఎఫ్) 27, నేషనల్ డెమోక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ(ఎన్‌డీపీపీ) 17, బీజేపీ 12 స్థానాల్లో విజయం సాధించాయి. అయితే..ఎన్‌డీపీపీకి మద్దతు తెలుపుతూ గవర్నర్‌కు బీజేపీ లేఖ సమర్పించింది. ఈ క్రమంలోనే ఎన్‌పీఎఫ్ నేత, నాగాలాండ్ ముఖ్యమంత్రి టిఆర్ జెలియాంగ్ మంగళవారం ఉదయం తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా రియోను గవర్నర్ నియమించారు. నాగాలాండ్ ముఖ్యమంత్రిగా నెఫియూ రియో.. గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. రియో ఇదివరకు మూడుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా(2003-2014 మధ్యకాలంలో) పని చేశారు. ప్రస్తుతం ఆయన లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోవైపు.. బీజేపీ శాసనసభా పక్ష నేతగా సోమవారం ఎన్నికైన వై ప్యాటన్.. రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నట్టు తెలుస్తున్నది.

జునైద్ కుటుంబ అభ్యర్థనను కొట్టివేసిన హైకోర్టు

చండీగఢ్: పంజాబ్ హర్యానా హైకోర్టులో జునైద్ ఖాన్ కుటుంబీకులు చేసిన అభ్యర్థన మళ్లీ తిరస్కరణకు గురయింది. జునైద్ ఖాన్ హత్యను సీబీఐతో విచారణ జరిపించాలని వేసిన దావాను హైకోర్టు సింగిల్ బెంచ్ గతేడాది నవంబర్‌లో తిరస్కరించిన విషయం తెలిసిందే. అయితే దీనిపై మళ్లీ అప్పీల్ చేయగా తాజాగా హైకోర్టు డివిజన్ బెంచ్ దానిని మంగళవారం కొట్టివేసింది. సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి పిటిషన్‌దారులకు రెండు వారాల గడువు ఇచ్చింది. నేర విచారణపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ విచారించరాదు అని హర్యానా ప్రభుత్వం మంగళవారం వాదించింది. అయితే ఈ హత్యపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని, సీబీఐ దర్యాప్తు అవసరం లేదని సింగిల్ బెంచ్ ప్లీని కొట్టివేస్తూ పేర్కొన్నది. గతేడాది జూన్‌లో ఈద్ సందర్భంగా షాపింగ్ చేయడానికి ఢిల్లీ వెళ్లి తిరిగి మహారాష్ట్రకు ట్రెయిన్‌లో వస్తున్న జునైద్, అతని ముగ్గురు సోదరులుపై కొందరు దాడిచేశారు. ఈ దాడిలో జునైద్ ఖాన్ కడుపులో కత్తితో పొడవడంతో ఆయన మృతిచెందాడు. గోహంతకులు, ఉగ్రవాదులని అరుస్తూ వీరిపై మతపరమైన దాడులకు దిగిన సంగతి తెలిసిందే.

మహారాష్ట్రలో మొదలైన 'లాంగ్ మార్చ్'

నాసిక్ నుంచి ముంబయికి రైతుల పాదయాత్ర

సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

నాసిక్ : సమస్యలు పరిష్కరించాలని మహారాష్ట్ర సర్కారుకు అన్నదాతలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిష్ప్రయోజనంగానే మిగిలింది. దీంతో రైతులు తమ ఉద్యమాన్ని ఉధృతం చేశారు. డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఆలిండియా కిసాన్ సభ(ఏఐకేఎస్) ఆధ్వర్యంలో రైతులు 'లాంగ్ మార్చ్' పేరుతో పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. దాదాపు 25 వేల మందితో ఈ పాదయాత్ర మంగళవారం నాసిక్‌లో ప్రారంభమైంది. 180 కిలోమీటర్ల దూరం సాగనున్న లాంగ్ మార్చ్.. ఈనెల 12న రాష్ట్ర రాజధాని ముంబయిలో ముగియనున్నది. పాదయాత్ర ప్రారంభం సందర్భంగా ఏఐకేఎస్ కార్యదర్శి రాజు దిస్లే మాట్లాడుతూ.. రైతు రుణాలు, విద్యుత్ బిల్లులను పూర్తిగా మాఫీ చేసి, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ఫడ్నవీస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాదయాత్రలో థానె, పాల్‌గఢ్ జిల్లాల రైతులు కూడా పాల్గొంటారని వివరించారు. పాదయాత్ర ముగింపు రోజున ముంబయిలో ఉన్న రాష్ట్ర అసెంబ్లీ భవనాన్ని ముట్టడిస్తామని చెప్పారు. రాష్ట్రంలో గతేడాది జూన్ నుంచి 1,753 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన తెలిపారు.

రైతుల డిమాండ్లు..

స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి.

వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి.

అటవీ హక్కుల చట్టంలో అమలుతో పాటు ఆలయ భూములు, పచ్చిక భూముల్లో రైతులకు వాటా ఇవ్వాలి.

పంట నష్టానికి తగిన పరిహారం చెల్లించాలి.

ప్రజా పంపిణీ వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

బుల్లెట్ రైలు, సూపర్ హైవే లాంటి అభివృద్ధి ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వం చేపడుతున్న బలవంతపు భూసేకరణను ఆపాలి.

తమిళనాడులో పెరియార్ విగ్రహం ధ్వంసం

- ఇద్దరు బీజేపీ కార్యకర్తల అరెస్ట్



వెల్లోర్: తమిళనాడులోని వెల్లోర్ జిల్లా తిరుప్పట్టూరు పట్టణంలో మంగళవారం రాత్రి పెరియార్ విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ఆ పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి ముత్తుకుమరన్‌తోపాటు ఆ పార్టీ కార్యకర్త ఫ్రాన్సిస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పెరియార్‌గా పేరున్న ఈవి రామస్వామి నాయకర్ తమిళనాట ద్రవిడ ఉద్యమానికి సిద్ధాంతకర్త, హేతువాది. త్రిపురలో లెనిన్ విగ్రహాల కూల్చివేత సంఘటన తర్వాత ఆ చర్యను సమర్థిస్తూ తమిళనాడుకు చెందిన బీజేపీ నేత, ఆ పార్టీ జాతీయ కార్యదర్శి హెచ్ రాజా ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టిన కొన్ని గంటల్లోనే ఈ ఘటన జరగడం గమనార్హం. ఈ రోజు లెనిన్ విగ్రహం, రేపు ఈవి రామస్వామి విగ్రహమంటూ హెచ్ రాజా తన వ్యాఖ్యల్ని పోస్ట్ చేశాడు. తన వ్యాఖ్యలపై డీఎంకేసహా తమిళ పార్టీల నేతలు హెచ్చరికలు జారీ చేయడంతో ఫేస్‌బుక్ నుంచి రాజా వాటిని తొలగించాడు.

సీపీఐ (ఎం) అఖిల భారత మహాసభకు చురుగ్గా ఏర్పాట్లు

పరిశీలించిన రాఘవులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో జరగబోయే సీపీఐ (ఎం) అఖిల భారత మహాసభకు ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు వీటిని పరిశీలించారు. మహాసభ నిర్వహణ కోసం నియమించిన 21 కమిటీల్లో జరుగుతున్న కృషిని ఆయన సమీక్షించారు. కేంద్ర కమిటీ సభ్యులు ఆర్.అరుణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.వెంకట్, నంద్యాల నర్సింహారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.ప్రభాకర్, సీఐటీయూ నాయకులు కోటంరాజుతో కలిసి ఆయన మహాసభ వేదికైన ఆర్టీసీ కళాభవన్‌ను పరిశీలించారు. కళా నిలయంలో మహాసభ వేదిక, భోజనశాల, అలంకరణ, ఇతర ఏర్పాట్లపై బాధ్యులతో సమీక్షించారు.

ప్రత్యామ్నాయ విధానాలే కీలకం...

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేండ్ల కాలంలో ఆర్థిక, సామాజిక రంగాల్లో నిరంకుశ పోకడలు పతాక స్థాయికి చేరాయి. ప్రభుత్వమే రాజ్యాంగ ధిక్కరణకు పాల్పడుతున్నది. దీర్ఘకాలంగా దేశానికి రక్షణ కవచంగా ఉన్న లౌకికతత్వం స్థానంలో కాషాయీకరణను, మతోన్మాదాన్ని తీవ్రతరం చేసి భావోద్వేగాలను పెంపొందించే చర్యలకు ఆరెస్సెస్, బీజేపీ పాల్పడుతున్నాయి. మరో వైపు ఆర్థికరంగంలో స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలు బీజేపీ అండతో లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నా యి. ఈ నేపథ్యంలో ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అను కూల విధానాలపై సంఘటిత ఉద్యమాల నిర్మాణానికి హైదరాబా ద్ మహాసభ వేదిక కానుంది. ఏప్రిల్ 18 నుంచి 22 వరకు జరిగే ఈ మహాసభలో ప్రత్యామ్నాయ ప్రజా విధానాలకు రూపకల్పన చేసేందుకు సీపీఐ (ఎం) సమాయత్తమవుతున్నది.

'త్రిపుర' ఘటనలపై నేడు నిరసన

త్రిపురలో బీజేపీ అరాచకాలు, లెనిన్ విగ్రహ విధ్వంసాలకు నిరసనగా బుధవారం హైదరాబాద్‌లో వామపక్షాల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉదయం 11.30 గంటలకు నగరంలోని బషీర్‌బాగ్ చౌరస్తా వద్ద జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ (ఎం).. ప్రజానీకానికి పిలుపునిచ్చింది.

వంచించాడు...చంపేశాడు..

- పెండ్లి చేసుకోవాలని అడగటంతో హత్య
- మృతదేహాన్ని పూడ్చిపెట్టి మరో అమ్మాయితో పెండ్లి
- యువతి తండ్రి ఫిర్యాదుతో ఘటన వెలుగులోకి


(ఫైల్)

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

ప్రేమపేరుతో వెంట తిరిగాడు. మరో అమ్మాయితో అతని పెండ్లి జరుగబోతుందని తెలుసుకున్న యువతి అతన్ని ప్రశ్నించింది. తనను పెండ్లి చేసుకోవాలని నిలదీసింది. దీంతో ఆ యువతిని 'మాట్లాడుకుందాం రా' అంటూ పిలిచి దారుణంగా హత్య చేశాడు. ఆపై బావి వద్ద పూడ్చిపెట్టాడు. మరో యువతిని పెండ్లి చేసుకున్నాడు. తన కూతురు కనిపించట్లేదని యువతి తండ్రి ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టగా విషయం వెలుగులోకి వచ్చి కటకటాలపాలయ్యాడు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో మంగళవారం వెలుగుజూసింది. పోలీసుల వివరాల ప్రకారం... మోత్కూరు మండలకేంద్రానికి చెందిన రజక సామాజిక తరగతికి చెందిన బొడ్డుపల్లి భార్గవి(25), అదే మండలంలోని బుజిలాపురం గ్రామానికి చెందిన గౌడ సామాజిక తరగతికి చెందిన కాసగాని నరేశ్ ఆత్మకూర్(ఎం) మండలకేంద్రంలోని వినాయక ప్రయివేట్ ఆస్పత్రిలో పనిచేస్తున్నారు. వారిద్దరూ కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. మరోవైపు నరేశ్ వేరే అమ్మాయిని పెండ్లి చేసుకునేందుకు సిద్ధపడ్డాడు. పెండ్లి ముహూర్తం ఈ నెల నాలుగో తేదీన అని ఖరారైంది. ఈ విషయం తెలిసిన భార్గవి 'నన్ను ప్రేమించి మరో అమ్మాయితో పెండ్లి' ఏంటి అంటూ పలుమార్లు ప్రశ్నించింది. తనను పెండ్లి చేసుకోవాలని నిలదీసింది. దీంతో 'బుజిలాపురం రా. మనమిద్దరం మాట్లాడు కుందాం' అంటూ నరేశ్ భార్గవిని మూడో తేదీన పిలిచాడు. దీంతో భార్గవి ఆ బుజిలాపురం వెళ్లగా...ఓ బావి వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ దారుణంగా హత్య చేశాడు. వెంటనే అక్కడే గుంట తీసి పాతిపెట్టాడు. ఎవ్వరికీ అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు. మరుసటి రోజు గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన వేరే అమ్మాయిని పెండ్లి చేసుకున్నాడు. మూడో తేదీ నుంచి తన కూతురు కనిపించటం లేదని, బుజిలాపురం గ్రామానికి చెందిన నరేశ్‌పై అనుమానం ఉందని భార్గవి తండ్రి బొడ్డుపల్లి లక్ష్మయ్య ఆత్మకూరు(ఎం) పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో నరేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా...భార్గవిని చంపేసి తన గ్రామంలోని వ్యవసాయ బావి వద్ద పూడ్చిపెట్టినట్టు ఒప్పుకున్నాడు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని..అక్కడ తవ్వించగా భార్గవి మృతదేహం బయటపడింది. భార్గవిని నరేశ్ ఒక్కడే హత్య చేశాడా? ఇతరులెవరైనా సహకరించారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణకు 24.46, ఏపీకి 9.30 టీఎంసీలు

- మార్చి నెల అవసరాల కోసం కృష్ణా జలాల కేటాయింపు
- ఉత్తర్వులు జారీ చేసిన బోర్డు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

మార్చి నెల తాగు, సాగునీటి అవసరాల కోసం తెలంగాణకు 24.46, ఏపీకి 9.30 టీఎంసీల నీటిని కేటాయిస్తూ కృష్ణా బోర్డు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నీటి కేటాయింపుల కోసం ఈ నెల 2 వ తేదీన సమావేశమైన బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు బోర్డు కార్యదర్శి ఎ. పరమేశం తెలిపారు. గతంలో కుదిరిన ఒప్పందం మేరకు 2017-18 నీటి సంవత్సరానికి 66:34 నిష్పత్తిలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు నీటి కేటాయింపులు చేసినట్టు ఆయన రెండు రాష్ట్రాలకూ పంపిన ఒక లేఖలో పేర్కొన్నారు. ఆగస్టు 18 వరకూ 46 టీఎంసీలు కావాలని తెలంగాణ, మే నెలాఖరు వరకూ 30.38 టీఎంసీలు కావాలని ఏపీ తమ ఇండెంట్‌లో కోరాయని, గతంలో చేసిన కేటాయింపులు, వాస్తవ వినియోగం ఆధారంగా తాజా కేటాయింపులు చేసినట్టు పరమేశం వివరించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో కనీస నీటి మట్టం స్థాయి వరకూ లభ్యమయ్యే 33.37 టీఎంసీల నీటిని రెండు రాష్ట్రాలకూ కేటాయిస్తున్నట్టు ఆయన తెలిపారు. నాగార్జునసాగర్‌లో మార్చి 15 వరకూ 520 అడుగులు, మార్చి నెలఖరుకు 515 అడుగుల వరకు నీటి నిల్వ ఉండే విధంగా రెండు రాష్ట్రాలూ చర్యలు తీసుకోవాలని బోర్డు కార్యదర్శి కోరారు. శ్రీశైలం కుడి గట్టు పవర్‌హౌస్ ద్వారా నీటిని విడుదల చేయాలని ఆయన ఆదేశించారు.

ఉద్యోగం రాలేదని వికలాంగుడి ఆత్మహత్య

- ఎల్బీనగర్ సాగర్ రింగ్‌రోడ్డులోని హాస్టల్‌లో ఘటన
- ఘటనా స్థలాన్ని సందర్శించిన పలువురు ప్రముఖులు
- మృతునికి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి


(ఫైల్)

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఉద్యోగం రాలేదని ఓ వికలాంగ నిరుద్యోగి మృతిచెందిన ఘటన ఎల్బీనగర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా, మర్రిగూడకు చెందిన మహేందర్ సాగర్ రింగ్‌రోడ్డులోని ప్రభుత్వ వికలాంగుల హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ వరకు చదువుకున్నాడు. చాలాకాలం నుంచి ఉద్యోగాల భర్తీ కోసం ఎదురుచూస్తున్నాడు. కానీ ప్రభుత్వం ఎంతకీ భర్తీచేయకపోవడంతో ఆరునెలల నుంచి తీవ్ర నిరాశకు లోనయ్యాడు. ఇక ఉద్యోగం సాధించలేనని మనస్తాపానికి గురై మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు హాస్టల్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని ఆత్మహత్య విషయం ఆ నోట ఈనోట బయటకు పొక్కింది. దీన్ని తెలుసుకున్న ఎల్బీనగర్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీడీపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, జస్టిస్ చంద్రకుమార్, సీపీఐ(ఎం) రంగా రెడ్డి నాయ కులు చంద్ర మోహన్, వికలాంగుల సంఘం నాయకులు రాజేందర్, అంజ య్యలు హాస్టల్ వద్దకు చేరుకుని మహేందర్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నిరుద్యోగం అధికం గా పెరిగిందన్నారు. ఎంతోమంది వేలు ఖర్చుచేసి కోచింగ్‌లకు వెళ్లి చివరకు ఉద్యోగ ప్రకటన రాకపోవడంతో మనస్తాపానికి గురై ఇలా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం మహేందర్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు..వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ఉద్యోగాల భర్తీ చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు. కాగా ఇది ప్రభుత్వ హత్యేనని టీపీసీసీ వికలాంగుల విభాగం చైర్మెన్ వీరయ్య ఆరోపించారు.

వృద్ధురాలిపై లైంగికదాడి

- కర్రతో కొట్టి పరారీ
- హైదరాబాద్‌లో ఘటన

నవతెలంగాణ - రాజేంద్రనగర్

ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై ఓ యువకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆపై కర్రతో దాడి చేశాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం... మధుబన్‌కాలనీకి చెందిన వృద్ధురాలు (77) మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆమె ఇంట్లో భోజనం చేస్తుండగా గుర్తు తెలియని యువకుడు ఇంట్లోకి ప్రవేశించి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. తర్వాత ఆమెపై కర్రతో దాడి చేశాడు. ఈ ఘటనలో వృద్ధురాలి తలకు తీవ్ర గాయమైంది. బాధితురాలు కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడ్డ ఆమెను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. నిందితుడు పరారీలో ఉన్నాడు. కేసు దర్యాప్తులో ఉంది.

వైద్యరంగం అభివృద్ధికి కృషి

- త్వరలో 10వేల పోస్టుల భర్తీ : మంత్రి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కార్పొరేషన్

కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రులను తీర్చిదిద్దుతున్నట్టు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. త్వరలోనే వైద్య ఆరోగ్యశాఖలో 10వేల పోస్టులను భర్తీ చేయనున్నట్టు తెలిపారు. వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో డయాల సిస్ సెంటర్‌తోపాటు సీనియర్ రెసిడెంట్ భవనం, సర్జరీ యూనిట్-7ను మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విద్య, వైద్య, ఆరోగ్య రంగాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. అందులో భాగం గానే ఎంజీఎం ఆస్పత్రిలో న్యూబార్న్ (అప్పుడే పుట్టిన పిల్లలు) విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. సర్జరీ విభాగాలు ఇప్పటికే ఆరు యూనిట్లు ఉన్నప్ప టికీ ఇబ్బం దుల దృష్ట్యా మరో 30 పడకలతో సర్జరీ యూనిట్‌ను, మెకనైజ్డ్ లాండ్రీ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కాకతీయ వైద్య కళాశాలలో సూపర్ స్పెషాలిటీ భవనాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. వైద్యరంగం అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నట్టు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. అందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా కేసీఆర్ కిట్ సూపర్‌హిట్‌గా నిలిచిందని తెలిపారు. ఫార్మా-డీ విద్యార్థుల డిమాండ్ల పరిష్కారం కోసం కమిటీ వేశామన్నారు.

సంపాదకీయం

పార్లమెంట్ సమావేశాలు



పార్లమెంట్ మలివిడత బడ్జెట్ సమావేశాలు ముందుకు సాగడం లేదు. పలు అంశాలు చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. పార్లమెంట్ బయట కూడా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. పాలకపక్షం మాత్రం చర్చలకు సిద్ధపడటం లేదు. ఉభయసభలను సజావుగా నడిచేలా చూడటంలో పాలక పార్టీదే ప్రధాన బాధ్యత. వాయిదాలతో కాలం వెళ్లబుచ్చడం సమంజసం కాదు. ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుపట్టడంలో అర్థం ఉంది. దేశ సంపదను లూటీ చేసి, విదేశాలకు పారిపోతున్న వారికి విరుగుడు కనుక్కోవాలి. నీరవ్‌మోడీ ఆర్థిక నేరాలు ఒక్క బ్యాంకు వరకే పరిమితం కాలేదు సరికదా యిరవై బ్యాంకులకు సంబంధం ఉన్నట్టు తెలుస్తున్నది. ప్రభుత్వరంగ బ్యాంకులే కుంభకోణాలకు కారణం కాబట్టి వాటిని ప్రయివేటీకరించాలని తప్పుడు ప్రచారం జరుగుతున్నది. ప్రయివేటు బ్యాంకులు కూడా నీరవ్‌మోడీ నీడలో ఉన్నాయి. సిరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ సంస్థ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఓ) విచారణ మొదలుపెట్టింది.

ఆర్థిక నేరాలకు పాల్పడి ఒకరి తర్వాత ఒకరు దేశం విడిచి పారిపోతున్నారు. నిరర్థక ఆస్తులు పెరిగిపోతున్నాయి. బ్యాంకుల మీద విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత పాలకులదే. జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి అధ్యయనం చేయాలి. స్కామ్‌కు కారకులను కనుగొనాలి. అసలు దోషులను శిక్షించాలి.

దేశంలో ప్రయివేటు రంగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న ఐసీఐసీఐ బ్యాంకు ఎమ్‌డీ, సీయిఓ చందాకొచ్చార్‌కు, యాక్సిస్ బ్యాంక్ ఎమ్‌డీ శిఖాశర్మకు ఇన్వెస్టిగేషన్ సంస్థ సమన్లు జారీ చేసింది. ప్రయివేటు రంగం బ్యాంకుల భద్రత బయటపడింది. నీరవ్‌మోడీ సంస్థలకు సంబంధం లేదనీ, ఆయన మామ మోహిత్ చౌక్సీకి చెందిన గీతాంజలి గ్రూప్‌కు మాత్రమే రుణం యిచ్చినట్టు ఐసీఐసీఐ బ్యాంకు తెలిపింది. కానీ ఆ రుణమెంతో తెలుపలేదు. ప్రయివేటు బ్యాంకులకు నోటీసులు యివ్వడం వలన షేర్‌మార్కెట్ లావాదేవీలపై తీవ్ర ప్రభావం పడింది. లాభాలతో మొదలైన వర్తకం క్రమంగా నష్టాల్లోకి జారిపోయింది. చివరి గంటల్లో మదుపరులు భారీగా విక్రయాలకు పాల్పడ్డారు. ఫలితంగా రూ. 2 లక్షల కోట్ల మేరకు సంపద ఆవిరైపోయినట్టు ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. ప్రయివేటు బ్యాంకులు స్కామ్‌లకు అతీతం కాదనేది తేలిపోయింది.


పీఎన్‌బీ స్కామ్‌లో ఇప్పటి వరకు 15 మందిని అరెస్టు చేశారు. మంగళవారం నాడు గీతాంజలి గ్రూప్ ఆపరేషన్స్ ఉపాధ్యక్షుడు విపుల్‌ను ముంబయి విమానాశ్రయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. సీబీఐ ప్రశ్నిస్తున్నది. బ్యాంకు కుంభకోణం మా కాలంలో కాదు అని కమలనాథులు పలుకుతున్నారు. కానీ బీజేపీ మాజీ ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హానే కాంగ్రెస్ పాలనలో నీరవ్ చేసిన అప్పులు ఎన్ని? బీజేపీ పాలనలో చేసిన అప్పులు ఎన్నో ప్రకటించాలని కోరటం గమనార్హం. 2017-18లో రూ. 4వేల కోట్లకు పైగా తీసుకొని తిరిగి చెల్లించలేదని తెలుస్తున్నది. బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు 2015లో వైభవపురణియా ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌కు బ్యాంకులలో జరుగుతున్న అవకతవకలు ఎల్ఓయూల సంగతి తెలియజేశారు. పట్టించుకోలేదు. మరో స్వచ్ఛంద సంస్థ గుజరాత్ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ముద్దాయిని చేస్తూ 2016లో కేసు వేసింది. అయినా పాలకులకు కనువిప్పు కలుగలేదు. ఇంకొకరు సాక్షాత్తు ప్రధానికి ఉత్తరం రాశారు. ముట్టినట్టుగా రశీదు వచ్చింది. ప్రతి దానికి స్పందించే ప్రధాని ఉత్తరాన్ని ఉట్టిమీద ఎందుకు పెట్టారో జవాబు చెప్పాలి.

దేశంలోనే అత్యంత ధనవంతులలో నీరవ్‌మోడీ 85వ వాడు. బ్యాంకుల్లో డిపాజిట్ లేకుండా ఎలాంటి షూరిటీ లేకుండా అప్పులు ఎలా ఇచ్చారనేది అసలు సమస్య. ఆడిట్‌లో ఎందుకు తెలుసుకోలేక పోయారో చెప్పడం లేదు. ప్రభుత్వ బ్యాంకుల్లో మిత్తి తక్కువ ఇచ్చినా భద్రత ఉంటుందని తెలిసి దాచుకున్నారు. ఖాతాదారుల నష్టానికి బాధ్యత ఎవరో చెప్పాలి. ఒక ఎల్ఓయూకు 90 రోజుల కాలపరిమితిలోపు తిరిగి చెల్లించాలి. సామాన్యులు లోన్ తీసుకుంటే ఇండ్ల ముందు నిలబడి జప్తు చేస్తారు. రూ. 12వేల కోట్లు పైచిలుకు కొన్నేండ్లుగా పేరుకుపోతే బ్యాంకు యాజమాన్యం ఎందుకు పట్టించుకోలేదో! ఇది రాజకీయ అండదండలు లేకుండా సాధ్యమయ్యే పనికాదు. స్కాం బయటపడేముందు దావోస్ ఆర్థిక సదస్సులో నీరవ్ మోడీ ప్రత్యక్షం కావడం నరేంద్ర మోడీతో ఫొటో దిగడం. ఇది ఎలా జరిగిందో ప్రధాని నోరు విప్పి చెప్పాలి.

2001లో గుజరాత్‌కు చెందిన కేతన్‌పరేఖ్ విదేశీ గుత్త సంస్థలతో కలిసి స్వదేశీ షేర్ హోల్డర్‌ను నిలువునా ముంచారు. బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎటువంటి సెక్యూరిటీ లేకుండానే డిస్కౌంటింగ్ సదుపాయాలు కల్పించింది. కేతన్ పరేఖ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 130 కోట్లు బకాయి పడ్డారు. మర్కంటైల్ కో ఆపరేటివ్ బ్యాంక్, గుజరాత్‌లోని 168 సహకార బ్యాంకులు సుమారు రూ. వెయ్యి కోట్ల రుణాలు స్టాక్ బ్రోకర్ సంస్థలకు అప్పుగా ఇచ్చాయి. ఈ వెయ్యికోట్లలో ఒక కేతన్ పరేఖ్‌కు 600 కోట్లు ఇచ్చారు. ఫలితంగా 24కు పైగా సహకార బ్యాంకులు మూత పడ్డాయి. కొన్ని బ్యాంకులు సంక్షోభంలో పడ్డాయి. ఇదికూడా బీజేపీ పాలనలో జరగడం విశేషం. పార్లమెంటులో చర్చించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి మోసాలను బయట పెట్టారు. దోషులను శిక్షించారు. ఆర్థిక నేరాలకు పాల్పడి ఒకరి తర్వాత ఒకరు దేశం విడిచి పారిపోతున్నారు. నిరర్థక ఆస్తులు పెరిగిపోతున్నాయి. బ్యాంకుల మీద విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత పాలకులదే. జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి అధ్యయనం చేయాలి. స్కామ్‌కు కారకులను కనుగొనాలి. అసలు దోషులను శిక్షించాలి.

తక్షణ - వ్యూహాత్మక అవసరాలను అనుసంధానం చేసే

సీపీఐ(ఎం) రాజకీయ ఎత్తుగడల విధానం



బి.వి రాఘవులు

ఇరవైరెండో మహాసభకు సమర్పించబోయే ప్రస్తుత ముసాయిదా రాజకీయ తీర్మానం ముందు భాగంలో పేర్కొన్న గుణపాఠాలను, క్రింద వివరించబడిన తక్షణ పరిస్థితులను గమనంలో ఉంచుకుని రూపొందించబడింది.

వామపక్ష ప్రజాతంత్ర సంఘటన స్థానంలో వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల సంఘటన, తృతీయ ప్రత్యామ్నాయం, తృతీయ సంఘటన వంటి కర్తవ్యాలు అమలుచేయడానికి ప్రయత్నించడం, బలమైన ప్రాంతీయ బూర్జువా పార్టీలతో నిరంతరంగా సహచర్యం, కొన్నిసార్లు కాంగ్రెస్‌తో కూడా ఒడంబడికలకు, అవగాహనకు రావడం, యుపిఏ ప్రభుత్వాన్ని సమర్థించినప్పుడు స్వతంత్రంగా వ్యవహరించడంలో జరిగిన

ప్రస్తుత రాజకీయ పరిస్థితి, వివిధ పార్టీలు నిర్వహిస్తున్న పాత్ర వంటి అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని కేంద్ర కమిటీ పార్టీ, ప్రజా ఉద్యమం పురోగమించేందుకు తోడ్పడే రాజకీయ విధానాన్ని రూపొందించింది. మతోన్మాద, నిరంకుశ, అభివృద్ధి నిరోధక మోడీ ప్రభుత్వాన్ని ప్రతిఘటించడం, ఓడించడం పార్టీ ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నది.

లోపాలు, ఎత్తుగడల విధానంలో పొరపాట్ల మూలంగా జరిగాయని, దీనివలన వామపక్ష శక్తుల పురోగమనానికి నష్టం జరిగిందని 21వ మహాసభ రాజకీయ ఎత్తుగడల సమీక్ష నిర్ధారించింది. ఎన్నికల ఎత్తుగడలపై కేంద్రీకరించినందున, దానిచుట్టూ పార్టీ కార్యకలాపాలు తిరిగినందున సరళీకరణకు వ్యతిరేకంగా జరగాల్సిన పోరాటం, సమగ్రంగా జరగాల్సిన మతోన్మాద వ్యతిరేక పోరాటం, నిరంతరం ప్రయత్నించాల్సిన వామపక్ష ప్రజాతంత్ర నిర్మాణ కర్తవ్యం అశ్రద్ధకు గురయ్యాయి. ఈ బలహీనత ఆఖరికి తక్షణ ఎన్నికల కర్తవ్యాలను నిర్వహించడానికి కూడా వామపక్షాలు అశక్తులయ్యే స్థితికి వచ్చింది. ఈ బలహీనతలు కేంద్ర కమిటీ రూపొందించిన ప్రస్తుత ముసాయిదా తీర్మానంలో పునరావృతం కాకుండా జాగ్రత్త వహించింది.

పరిస్థితులపై అంచనా

జాతీయ పరిస్థితిలో నాలుగు ముఖ్యాంశాలను తీర్మానం పేర్కొన్నది. (1) సరళీకరణ విధానాల అమలు వేగం, తీవ్రత, లోతు పెరిగింది. (2) హిందూత్వ మతోన్మాద చర్యలు తీవ్రమయ్యాయి. (3) పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనం చేసే ప్రయత్నాలు పెరిగాయి. (4) అమెరికాతో జూనియర్ భాగస్వామిగా వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడింది. బీజేపీ అధికారంలోకి వచ్చిన 10 నెలల తర్వాత జరిగిన 21వ పార్టీ మహాసభ రూపొందించిన రాజకీయ తీర్మానంలో గుర్తించిన ధోరణులన్నీ ఈ మూడేండ్లలో మరింత తీవ్రరూపం దాల్చాయి. అధికారాన్ని ఉపయోగించుకుని సమాజంలోని అన్ని పార్శ్వాల్లోకి మతోన్మాదాన్ని వ్యాపింపజేసే ప్రయత్నం చేస్తున్నది.

మరోవైపు మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాలకు, మతోన్మాద ఎజెండాకు, నిరంకుశ పోకడలకు ప్రతిఘటన కూడా ఈ కాలంలో పెరిగింది. కేంద్ర బీజేపీ విధానాలపై అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతున్నది. బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలపై సైతం ప్రజలలో ప్రతికూలత పెరుగుతున్నది. బీజేపీ విధానాలను ప్రతిఘటించగలం అన్న విశ్వాసం రోజురోజుకూ పెరుగుతున్నది. రైతుల పోరాటాలు, దళితుల పోరాటాలు, కార్మిక ఉద్యమాలు, ఆదివాసీ ఆందోళనలు, విద్యార్థి ఆందోళనలు, కళాకారులు, మేధావుల నిరసనలు పెరిగాయి. అనేక ఐక్య వేదికలు ఏర్పడ్డాయి.

బీజేపీ మతోన్మాద శక్తులను నికరంగా ప్రతిఘటించే శక్తిగా వామపక్షాలు, ముఖ్యంగా సీపీఐ(ఎం)కు లౌకికవాదులలో ప్రతిష్ట పెరిగింది. మతోన్మాద సమస్యలపై పోరాటంలో కాంగ్రెస్ సాచివేతగా వ్యవహరిస్తున్నది. త్రిపురలో మొత్తం కాంగ్రెస్ ప్లేటు మార్చి బీజేపీ అవతారం ఎత్తింది. ప్రాంతీయ పార్టీలు అవకాశవాదంతో వ్యవహరిస్తున్నాయి. కేరళలో సీపీఐ(ఎం) ప్రాణాలొడ్డి హిందూత్వ మతోన్మాద శక్తులను ప్రతిఘటిస్తున్నది. హిందూత్వ మతోన్మాదులకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాడుతున్నందునే హిందూత్వ శక్తులకు, బడాబూర్జువా పాలకవర్గాలకు కాంగ్రెస్సో, ప్రాంతీయ పార్టీలో ప్రధాన ఆటంకాలుగా కనిపించడంలేదు. సీపీఐ(ఎం) కనిపిస్తున్నది. అందుకే దాని బలమైన కేంద్రాలను సైతం బలహీనం చేయాలని కుట్రలు చేస్తున్నాయి. అన్ని రకాల అక్రమాలకు పాల్పడి త్రిపురలో వామపక్షాలను దెబ్బతీయడానికి పూనుకుంది. వామపక్ష ప్రజాతంత్ర శక్తుల బలాన్ని పెంచుకోవడమే ఈ కుట్రలను తిప్పికొట్టడానికి మార్గం. ఎన్నికల అవసరం పేరుతో వామపక్షాల శక్తిని బలహీనం చేసుకునే ఎత్తుగడలు అనుసరించి తక్షణ పరిస్థితుల్లో జోక్యం చేసుకునే శక్తిని కూడా కోల్పోయే స్థితి తెచ్చుకోకూడదు. ఇటువంటి పరిస్థితులలో వర్గ, రాజకీయ శక్తుల బలాబలాల మార్పు కోసం బీజేపీ మతోన్మాద ప్రభుత్వాన్ని ఓడించడం కోసం అవసరమైన రాజకీయ విధానం రూపొందించుకోవడానికి వివిధ రాజకీయ పార్టీలు నిర్వహిస్తున్న వర్గ పాత్రపై అంచనా, వాటితో మనం వ్యవహరించాల్సిన వైఖరిపై స్పష్టత అవసరం. వివిధ పార్టీలకు సంబంధించి రాజకీయ తీర్మానం క్రింది విధంగా అంచనా వేసింది.

బీజేపీ

బీజేపీ భారత పాలకవర్గాల ప్రధాన పార్టీగా ఆవిర్భవించింది. బీజేపీ అధికారానికి వచ్చిన తర్వాత సరళీకరణ విధానాలు ఉధృతంగా అమలు జరుపుతున్నది. అందుకే దేశంలోని బడాబూర్జువా వర్గం సరళీకరణ విధానాలను ఇంకా ముందుకు తీసుకెళ్ళడం కోసం బీజేపీ వెనక సమీకరించబడింది. పూర్తి మెజారిటీతో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు మన ప్రధాన దాడి దానిపైనే ఎక్కుపెట్టాలి. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజానీకాన్ని విస్తృతంగా సమీకరించేందుకు, లౌకిక ప్రజాస్వామిక శక్తుల విశాల ఐక్యత సాధించేందుకు ఉమ్మడి వేదికల్లోకి సమీకరించాలి. అయితే, ఈ వేదికలు ఎన్నికల పొత్తులకు, అవగాహనలకు ప్రాతిపదికగా పరిగణించకూడదు.

కాంగ్రెస్

కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఒకే వర్గ స్వభావం కలిగిఉన్నాయి. బడా బూర్జువా భూస్వామ్య వర్గాల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించేవి. కాంగ్రెస్ లౌకిక పార్టీగా చెప్పుకుంటూ కూడా మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా నికరంగా, నిలకడగా పోరాడటం లేదు. సరళీకరణ విధానాలను భుజానికెత్తుకోవడంలోనూ, అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడంలో ఆద్యురాలిగా ఉండటమే కాక వాటిని కొనసాగిస్తూనే ఉన్నది. సరళీకరణ విధానాలు కాంగ్రెస్ హయాంలోనే అవి ప్రారంభమయ్యాయి. అది అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ ఆ విధానాలు అమలుచేస్తున్నది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అన్ని కీలక సందర్భాల్లో సరళీకరణ విధానాలను అమలు జరపడంలో బీజేపీకి మద్దతుగా నిలబడింది. తమ విధానాలనే బీజేపీ కొనసాగిస్తున్నదని దెప్పిపొడుస్తున్నది.

ఇటువంటి బడా బూర్జువా పార్టీని ఐక్య సంఘటనలో భాగస్వామిగాను, మిత్రునిగాను పరిగణించలేము. అయితే నేడు సంఘపరివార్‌తో లింకు ఉన్న బీజేపీ అధికారంలో ఉండి ప్రధాన



ప్రమాదకారిగా ఉన్నందున, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్‌ను, బీజేపీని ఒకే గాట కట్టకూడదు.

పార్లమెంటులో అంగీకృత సమస్యలపై కాంగ్రెస్ సహా అన్ని లౌకిక, ప్రతిపక్ష పార్టీలతో సహకరించే వైఖరి అవలంబించాలి. పార్లమెంటు బయట కూడా మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా సమీకరణ కోసం అన్ని లౌకిక ప్రతిపక్ష శక్తులతో సహకరించాలి. అలాగే వర్గ, ప్రజాసంఘాల ఐక్య కార్యాచరణను కాంగ్రెస్ సహా అన్ని బూర్జువా పార్టీల వెనకున్న ప్రజలను రాబట్టుకునే పద్ధతిలో అభివృద్ధి చెయ్యాలి. అయితే, ఈ కృషి కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తు లేదా అవగాహన అన్న దృష్టితో జరగకూడదు.

ప్రాంతీయ పార్టీలు

ప్రాంతీయ పార్టీలు ప్రాంతీయ బూర్జువా వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా బడా బూర్జువా పార్టీలుగా ఉన్న బీజేపీ, కాంగ్రెస్‌తో కొన్ని వైరుధ్యాలున్నా తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సరళీకరణ విధానాలనే అమలు చేస్తున్నాయి. బీజేపీ మతోన్మాదం పట్ల అవకాశవాదంగా వ్యవహరిస్తున్నాయి. అయితే అన్ని పార్టీలు ఒకేరకంగా లేవు. ప్రాంతీయ పార్టీలు బలంలోను, సామాజిక, వర్గ ప్రాతినిధ్యంలోను ఎంతో వైవిధ్యం కలిగి ఉన్నాయి. అందువలన వివిధ రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు నిర్వహిస్తున్న పాత్రను దృష్టిలో ఉంచుకుని వామపక్ష ప్రజాతంత్ర శక్తుల పురోగమనాన్ని గమనంలో ఉంచుకుని, వాటితో మనం వ్యవహరించాల్సిన ఎత్తుగడలు నిర్ణయించుకోవాల్సి ఉంటుంది.

రాజకీయ ఎత్తుగడల విధానంలో ముఖ్యమైన అంశాలు

ప్రస్తుత రాజకీయ పరిస్థితి, వివిధ పార్టీలు నిర్వహిస్తున్న పాత్ర వంటి అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని కేంద్ర కమిటీ పార్టీ, ప్రజా ఉద్యమం పురోగమించేందుకు తోడ్పడే రాజకీయ విధానాన్ని రూపొందించింది. మతోన్మాద, నిరంకుశ, అభివృద్ధి నిరోధక మోడీ ప్రభుత్వాన్ని ప్రతిఘటించడం, ఓడించడం పార్టీ ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నది. ఈ తక్షణ కర్తవ్యాన్ని ప్రజా పోరాటాలతో వామపక్ష ప్రజాతంత్ర శక్తులను బలపర్చుకునే కర్తవ్యాన్ని మేళవించి ముందుకు తీసుకుపోయే విధంగా రాజకీయ ఎత్తుగడల విధానం రూపొందించింది.

రాజకీయ విధానాన్ని క్రిందివిధంగా పేర్కొన్నది.

1) కేంద్ర బీజేపీ ప్రభుత్వం, కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలు సహా ఇతర పార్టీలు నడిపే రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి. ఐక్య కార్యాచరణ అభివృద్ధి చెయ్యాలి. అన్ని స్థాయిల్లోను ప్రజా ఉద్యమాలను, ఐక్య పోరాటాలను అభివృద్ధి చేసేందుకు ఉమ్మడి వేదికలను నిర్మించాలి. తద్వారా బూర్జువా పార్టీల వెనకున్న ప్రజలను కూడా సమీకరించేందుకు ప్రయత్నించాలి.

2) ప్రభుత్వంలోనూ, బయట కూడా ఉన్న హిందూత్వ శక్తుల ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు లౌకిక ప్రజాతంత్ర శక్తులను విశాల ప్రాతిపదికపై సమీకరించాలి, వేదికలను నిర్మించాలి. మతోన్మాద, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, సామాజిక న్యాయం కోసం క్షేత్రస్థాయి సమీకరణపై కేంద్రీకరించాలి. అయితే ఈ వేదికలను రాజకీయ లేక ఎన్నికల కలయికగా చూడరాదు.

3) పార్టీ స్వతంత్ర బలాన్ని పెంచుకోవడానికి, వామపక్ష ఐక్యతను బలపర్చడానికి, విస్తృతపర్చడానికి ప్రాధాన్యతనివ్వాలి. అన్ని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులను నిర్దిష్ట కార్యక్రమం ప్రాతిపదికపై ఉమ్మడి ఉద్యమాలలోకి, పోరాటాలలోకి సమీకరించాలి. ఈ శక్తులను రాష్ట్రాల పరిస్థితులకనుగుణంగా ఐక్యం చేసేందుకు కృషి చేయాలి. అఖిల భారత స్థాయిలో వామపక్ష ప్రజాతంత్ర శక్తుల సంఘటన నిర్మాణానికి నిరంతరరాయంగా ప్రయత్నించాలి.

4) ఎన్నికల్లో అనుసరించాల్సిన ఎత్తుగడలు కూడా రాజకీయ ఎత్తుగడల విధానంలో ఒక ముఖ్యమైన అంతర్భాగం. హిందూత్వ మతోన్మాద శక్తులను బలహీనపర్చేందుకు, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు బీజేపీ ప్రభుత్వాన్ని, దాని మిత్రులను ఓడించడం అవసరం. ఇందుకోసం బీజేపీ వ్యతిరేక ఓట్లను గరిష్ట స్థాయిలో సమీకరించేందుకు పైన వివరించిన రాజకీయ అవగాహనకు లోబడి ఎన్నికల ఎత్తుగడలను అనుసరించాలి. అయితే కాంగ్రెస్‌తో ఎన్నికల పొత్తు గానీ, అవగాహన గానీ లేకుండా ఈ కృషి జరగాలి.

ముగింపు

తక్షణ పరిస్థితుల్లో జోక్యం చేసుకోవడానికి తోడ్పడటంతోపాటు, పార్టీ, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల పురోగమనానికి ఊతమిచ్చేట్టుగా ప్రస్తుత రాజకీయ తీర్మానం రూపొందించబడింది. సరళీకరణ విధానాలపై పోరాటాన్ని, మతోన్మాదాన్ని సమగ్రంగా ప్రతిఘటించడాన్ని, వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణాన్ని, అలాగే అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాల్సిన కర్తవ్యాన్ని మేళవించి దిశానిర్దేశం చేయడం ప్రస్తుత రాజకీయ తీర్మానం ప్రత్యేకత. ■

భారాలు మోపిన పార్టీలకు ఇటలీలో శృంగభంగం




ఎం కోటేశ్వరరావు ...

పొదుపు లేదా మరొక సాకుతో కార్మికవర్గంపై భారాలు మోపిన పార్టీలకు ఇటలీలో ఆదివారం నాడు జరిగిన ఎన్నికలలో శృంగభంగమైంది. ఓటర్లు ఏ పార్టీకి మెజారిటీ లేని తీర్పునిచ్చారు. భిన్న వైఖరులు కలిగిన పార్టీలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందా ? లేక మరోమారు ఎన్నికలకే పార్టీలు మొగ్గు చూపుతాయా అన్నది ఓ పెద్ద ప్రశ్న. ఈ తీర్పు ఇటలీకే గాక ఐరోపా మొత్తానికి చెడు సంకేతమని కొందరు వ్యాఖ్యానించారు. ఈనెల 23న జరిగే పార్లమెంట్ తొలి సమావేశం నాటికి సంకీర్ణం గురించి ఒక స్పష్టత వచ్చే అవకాశం వుంది. పొదుపు పేరుతో కార్మికవర్గంపై మోపుతున్న భారాలు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలకు కారణమైన నయా వుదారవాద విధానాలకు వ్యతిరేకంగా ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితిని సొమ్ము చేసుకుంటున్న మితవాద, పచ్చి మితవాదశక్తులు ఇటలీలో కూడా అదేపని చేశాయి.

ఐరోపా యూనియన్‌లో నాలుగో పెద్ద దేశమైన ఇటలీలో దారిద్ర్యం తీవ్రంగా ఉంది. నిరుద్యోగం కూడా తీవ్రంగా ఉంది. అసంతృప్తి అంతేస్థాయిలో తలెత్తి అక్కడి పాలక డెమోక్రటిక్ పార్టీ ఎన్నడూలేని రీతిలో మట్టి కరిచింది. పాలకులుగా మితవాద సిల్వియో బెర్లుస్కోని, వామపక్ష పార్టీగా చెప్పుకొనే సోషల్ డెమోక్రాట్లు రోమన్ ప్రోడీ, మాసిమో డి అలెమా, మట్టో రెంజీ ఎవరు అధికారంలో వున్నప్పటికీ ప్రజావ్యతిరేక విధానాలు అవలంబించటంలో మాత్రం ఎలాంటి తేడాల్లేవ్. ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని ప్రజాకర్షక నినాదాలతో మితవాద శక్తులు మెజారిటీ సాధించాయి. పార్లమెంట్ ఉభయ సభలలో 945 స్థానాలున్నాయి. డిప్యూటీల ఛాంబర్‌గా పిలిచే దిగువ సభలోని 630 సీట్లకు గాను ప్రస్తుతం అధికారంలో వున్న డెమోక్రటిక్ పార్టీ కూటమికి కేవలం 112 సీట్లే వచ్చాయి. గత ఎన్నికలలో ఇదే సంఘటనకు 345 వచ్చాయి. ఈ ఎన్నికలలో అతి పెద్ద కూటమిగా అవతరించిన మితవాద కూటమి 260 స్థానాలతో ముందుంది. గతంలోనూ, ఇప్పుడు ఒంటరిగా పోటీ చేసిన ఫైవ్ స్టార్ పార్టీ బలం 109 నుంచి 221పెరిగి అతి పెద్ద పార్టీగా అవతరించింది. మరోచిన్న పార్టీ 14 స్థానాలు తెచ్చుకుంది. ఫలితాలు వెలువడిన వెంటనే వెల్లడైన స్పందనల ప్రకారం ఈ కూటములలో ఏదీ మరొకదానితో జతకట్టే అవకాశం లేదు. అసాధారణ సంకీర్ణం కూడా ఏర్పడవచ్చు. జర్మనీలో గతేడాది సెప్టెంబరులో జరిగిన ఎన్నికలలో ఏ పార్టీకి మెజారిటీ రాని స్థితిలో పాలక క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీతో మరోసారి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సోషల్ డెమోక్రటిక్ పార్టీ తొలుత నిరాకరించింది. ఐదునెలల సుదీర్ఘ సంప్రదింపులు, డెమోక్రటిక్ పార్టీలో టీకప్పులో తుఫాను వంటి తిరుగుబాటు, వ్యతిరేకత వ్యక్తం కావటం వంటి పరిణామాల పూర్వరంగంలో అంతిమంగా ఈనెల 4న ఒక ఒప్పందానికొచ్చారు. ఈ మేరకు 14వ తేదీన నాల్గోసారి జర్మన్ ఛాన్సలర్‌గా ఏంజెలా మెర్కెల్ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు నిర్ణయించారు.

ఇటలీలో నాలుగు పార్టీలతో కూడిన మితవాద కూటమికి 260 సీట్లతో పాటు 37.03 శాతం ఓట్లు, ఐదు పార్టీలతో కూడిన మధ్యేవాద వామపక్ష కూటమిగా పిలుస్తున్న అధికార కూటమికి 112 సీట్లు, 22.82శాతం ఓట్లు, ఫైవ్ స్టార్ పార్టీకి 221 సీట్లు, 32.66శాతం ఓట్లు వచ్చాయి. మరో పార్టీకి 14 సీట్లు, 3.38 శాతం ఓట్లు వచ్చాయి. ఇటలీ రాజ్యాంగం ప్రకారం 630 స్థానాలకు కొన్నింటికి దామాషా మరి కొన్నింటికి నియోజకవర్గాల ప్రాతి పదికన ఎన్నికలు జరుగు తాయి. ఉభయ సభలకు ఇదే పద్ధతి వర్తిస్తుంది. దేశం మొత్తాన్ని వంద నియోజక వర్గాలుగా విభజించారు. ఒక్కొక్కదాని నుంచి జనాభా సంఖ్యను బట్టి మూడు నుంచి తొమ్మిది మంది ఎన్నికౌతారు. ప్రతి నియోజకవర్గానికి అభ్యర్థుల జాబితా అందించాల్సి వుంటుంది. ఆ జాబితాలోని మొదటి వ్యక్తి పదిచోట్ల పోటీ చేయొచ్చు. మితవాద కూటమికి ఎక్కువ సీట్లు వచ్చిన కారణంగా తమకు ప్రధాని పదవి దక్కాలని దానిలోని లీగ్ పార్టీనేత పేర్కొన్నారు. మాజీ ప్రధాని బెర్లుస్కోని ఫోర్జా ఇటాలియాకు కేవలం 14శాతం మాత్రమే రాగా లీగ్ పార్టీకి 17.4శాతం, ఫాసిస్టు పార్టీ బ్రదర్స్‌కు 4.3 శాతం ఓట్లు వచ్చాయి. తమకు కూడా ప్రధాని పదవి కావాలని బెర్లుస్కోని ప్రకటించాడు. పన్ను ఎగవేతదారుగా వున్న కారణంగా బెర్లుస్కోని ఎలాంటి పదవీ చేపట్ట కూడదు. మరో కూటమి తోడ్పాటు లేకుండా మితవాద కూటమి అధికారం చేపట్టే అవకాశం లేదు. డెమోక్రటిక్ పార్టీ, ఫోర్జా ఇటాలియా కలసి ప్రభుత్వ ఏర్పాటు గురించి ఎన్నికలకు ముందు చర్చించారు. ఇప్పుడు ఈ రెండూ కలసినా మెజారిటీ లేదు. వున్న అవకాశం ఫైవ్ స్టార్ పార్టీ, డెమోక్రటిక్ పార్టీ జత కట్టటమే. ఇప్పటి వరకు ఫైవ్‌స్టార్ పార్టీ అధికారానికి దూరంగా వుండి అటు అధికార, ప్రతిపక్షం రెండింటినీ విమర్శిస్తూ ఓటర్లలో సానుభూతి పొంది. అధికారం కోసం జనం ఛీకొట్టిన డెమోక్రటిక్ పార్టీతో చేతులు కలిపేందుకు ఫైవ్ స్టార్ ముందుకు వస్తుందా అన్నది సమస్య. తమది వామపక్షం లేదా మితవాదం కాదు అని చెప్పుకున్న ఆ పార్టీ వలసలను అనుమతించే విషయంలో వ్యతిరేకించే మితవాద వైఖరి తీసుకుంది. ఉభయ సభలలోనూ అతి పెద్ద పార్టీగా అవతరించింది. ఎన్నికల సమయంలో ఆ పార్టీకి చెందిన 31ఏండ్ల డి మాయియో దేశంలోని పెద్ద వాణిజ్యవేత్తలు, పెట్టుబడిదారుల సమక్షంలో మాట్లాడుతూ తమ పార్టీని ఐరోపా యూనియన్ వ్యతిరేకమైనదిగా వర్ణించటాన్ని తప్పు పట్టారు.



రెండో ప్రపంచ యుద్ధంలో తీవ్రంగా దెబ్బతిన్న ఐరోపా ధనిక దేశాలు అమెరికా, జపాన్‌ల నుంచి వచ్చే పోటీ తట్టుకొని తిరిగి కోలుకోవాలంటే ఐరోపా యూనియన్ ఏర్పాటు ఒక మార్గమని భావించాయి. దాని ద్వారా తమ లాభాలు, మార్కెట్లను విస్తరించుకోవాలని చూసిన కార్పొరేట్ శక్తులు ప్రపంచ వాణిజ్య పోటీలో తమ వస్తువుల ధరలు తక్కువగా వుండి పోటీలో తట్టుకోవాలంటే కార్మికవర్గం మీద భారాలు మోపటం ఒక విధానంగా ఇంతకాలం అనుసరించాయి. దాని వలన కూడా అంతగా ప్రయోజనం లేకపోవటంతో యూనియన్ నుంచి బయటకు వచ్చి ఎవరికి వారు తమ పలుకుబడి వుపయోగించి వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకొని లబ్ధి పొందాలని చూస్తున్నాయి. దాని పర్యవసానమే బ్రెగ్జిట్. అంతకుముందే అనేక దేశాలలోని మితవాద శక్తులు ఐరోపా యూనియన్ వ్యతిరేక వైఖరి తీసు కున్నాయి. ఇటీవలి కాలంలో ఎవరు అధికారంలో వున్నా మరీ ముఖ్యంగా 2008 ఆర్థిక సంక్షోభం తరువాత ఐరోపాలో ఏ ఒక్క పార్టీ కూడా వరుసగా రెండోసారి అధికారానికి వచ్చిన వుదంతం లేదు. మితవాద, సోషల్ డెమోక్రటిక్ పార్టీలనే తేడా లేకుండా జనం ఓడిస్తున్నారు. నయావుదారవాదం కలిగించిన భ్రమలకు కార్మికవర్గం లోనుకావటాన్ని గమనించి వాగాడంబరంతో వున్న వామపక్ష శక్తులు, పచ్చిమితవాద శక్తులు ప్రజాకర్షక నినాదాలతో ఎన్నికల బరిలోకి దిగి అనూహ్య విజయాలు సాధిస్తున్నారు. సాంప్రదాయ పార్టీలకు చుక్కలు చూపుతున్నారు. ఇటలీలో జరిగింది అదే. అవుతోందని గ్రహించిన మితవాద శక్తులు ఐరోపా యూనియన్ నుంచి బయటకు రావాలనే వైఖరి లేదా దానిని తీవ్రంగా విమర్శించటం గాని చేస్తున్నారు, ఎన్నికలలో లబ్ధి పొందుతున్నారు. ఇటలీ ఎన్నికల ఫలితాలు ఇటువంటి శక్తులకు ఇతర దేశాలలో కూడా వూపునిస్తాయని వేరే చెప్పనవసరం లేదు. సాంప్రదాయ సోషల్ డెమోక్రటిక్ పార్టీలు ఇంకేమాత్రం జనాన్ని ఆకర్షించే స్థితిలో లేవని దాదాపు ప్రతి దేశంలో రుజువు చేసుకున్నాయి. జర్మనీ సోషల్ డెమోక్రటిక్ పార్టీలో వామపక్షవాదులుగా వున్న యువకులు మెర్కెల్ నాయకత్వంలోని క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీతో చేతులు కలపటంపై తిరుగుబాటు జరిపి కొత్త పార్టీ ఏర్పాటు చేస్తారా అన్నంతగా కొన్ని పరిణామాలు జరిగాయి. చివరకు సంకీర్ణంపై పార్టీలో ఓటింగ్ జరిపి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. గ్రీసులో ఆకర్షణీయ వాగ్దానాలతో రెండవసారి కూడా అధికారానికి వచ్చిన సిరిజా ఆచరణలో కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ తీవ్ర వ్యతిరేకత కొని తెచ్చుకొంటోంది. ఇపుడు ఒక హాస్యనటుడి నాయకత్వంలో ఏర్పడిన ఇటలీ ఫైవ్ స్టార్ వుద్యమ పార్టీ కూడా పూర్తిగా అలాంటిది కాకపోయినప్పటికీ పాలక పార్టీల వైఫల్యాలను సొమ్ము చేసుకున్న పార్టీ మాత్రమే. గత ఎన్నికలలో 25.56శాతం ఓట్లు 109 సీట్లు తెచ్చుకున్న ఈ పార్టీపై ఎలాంటి మచ్చ లేకపోవటంతో ఈ ఎన్నికలలో ఆ బలాన్ని 32.66శాతం ఓట్లు 221 సీట్లకు పెంచుకొని అధికారానికి రావాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ పార్టీ కనుక అధికారానికి వస్తే సాంప్రదాయక పార్టీలు వెనక్కు పోయి కొత్త పార్టీలతో ఐరోపా ధనిక దేశాలలో మరో నూతన అధ్యాయం ప్రారంభమైనట్టే అని చెప్పవచ్చు. ■

మోడీగారూ! మీరెటువైపు?

ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్లమెంటు- శాసనసభ సభ్యుల ఆదాయం, వారి సంపదకు సంబంధించి స్వచ్ఛత తీసుకొచ్చే ఉద్దేశం, అదే సమయంలో ఆదాయంతో సంపద పెరగటానికి, ఖర్చు పెట్టటానికి పొంతనలేమిని గుర్తించే ఉద్దేశంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం ఒక కీలక తీర్పునిచ్చింది. ఎన్నికల్లో అభ్యర్థి కావాలంటే తనది, తన భార్య- భర్త- కుటుంబంలో ఆధారపడే వాళ్ళ ఆదాయం మూలం తెలియజేయాలి. ప్రస్తుతం అభ్యర్థుల సొంత, భార్య లేక భర్త, ఆధారపడే వాళ్ల పాన్ నెంబరు సహా ఆదాయపన్ను రిటర్న్‌లు చూపించటం, ఆదాయం, బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, స్థలాలు, ఇండ్లు, ఆభూషణాల వివరాలు తెలియజేయాలి. న్యాయస్థానం అభిప్రాయం ప్రకారం ఆదాయ మూలం తెలియజేస్తే ప్రభుత్వం, పౌర సమాజానికి వారు అధికారంలో ఉన్నప్పుడు వారి ఆదాయం లేక సంపద అక్రమ మార్గాల్లో జరిగిందా లేదా అనే విషయం తెలుసుకోవటానికి వీలుంటుంది. అలాగే ఎన్నుకునేవారికి వారు ఓట్ల ద్వారా పార్లమెంటు లేక శాసనసభకు ఎవరినైతే ప్రతినిధిగా పంపిస్తారో వారి ఆర్థిక విషయాల గురించి తెలిసి ఉండటం సులువవుతుంది. ఆ తరువాత కూడా ఒక నిర్దిష్ట వ్యవధి తరువాత ఆదాయం. సంపద, ఆదాయ మూలాలకు సంబంధించి వివరాలు పార్లమెంటు లేక శాసనసభలో వాటిని పరిశీలించి వ్యత్యాసాలు గుర్తించి అవసరమైన చర్యలు తీసుకునే వీలుండేలా, ప్రవేశ పెట్టాలి.

సీపీఐ(ఎం) సహా కొన్ని రాజకీయ పక్షాలు ఎన్నో ఏండ్లబట్టి ఎన్నికల వ్యవస్థలో సమూల మార్పులు కోరుతూ వస్తున్నాయి. ఆ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం ఇలాంటి ఒక తీర్పు ఇవ్వటం, ఉన్న చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించటం ఆ కోరిక తర్కబద్ధతనే గుర్తించినట్టు అయింది. ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో స్వచ్ఛత బాగా కొరవడిందని సీపీఐ(ఎం) అభిప్రాయం. ధనబలం ప్రభావం భయంకరంగా ఉన్నది. ఆ కారణంగా ప్రజల తీర్పు యదార్థంగా ప్రతిఫలించటం లేదు. పాలక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ప్రధాన రాజకీయ పక్షాలు పార్టీ నడపటానికి, ఎన్నికలకి భారీగా డబ్బు ఖర్చు పెట్టి వాస్తవానికి పరోక్షంగా ధనబలంతోనే ఓట్లు కొనుగోలు చేస్తున్నాయి. ఈ పార్టీలు కార్పొరేట్ల ధనంతో అధికారం దఖలు పర్చుకుని వారి ప్రయోజనాల కోసమే ప్రభుత్వాన్ని అంకితం చేస్తాయి. దీంతోపాటే భారీ ఎత్తున డబ్బు వెచ్చించి ఎన్నికల సమరంలో గెలిచి ఈ పార్లమెంటు- శాసనసభ్యులు తన ఇల్లు చక్కబెట్టు కోవటంతోనే ఎక్కువ శ్రద్ధ పెడతారు. దేశానికి, ప్రజల ప్రయోజనానికి పని చేసే బదులు వీరు తన ఆదాయం, సంపదను పెంచుకోవటానికే ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. ఎన్నికల్లో ధనం వెచ్చించటం అనివార్య మైపోవటం కారణంగా ఆర్థికంగా బలహీనమైన సాధారణ ప్రజలు ఎన్నికల్లో అభ్యర్థిగా నిలిచే అవకాశం ఉండదు. ఎందుకంటే భారీగా డబ్బు పోగేసుకుని ఖర్చుపెట్టే సామర్థ్యం వారికి ఉండదు. కోటీశ్వరులైన సంపన్నులే ఇప్పుడు ఎక్కువెక్కువగా అభ్యర్థులుగా నిలిచి గెలుపొందుతున్నారు. అధికారిక గణాంకాల బట్టి 2014లో ఎన్నికైన వారిలో 442 మంది సభ్యులు కోటీశ్వరులు. హిమాచల్‌ప్రదేశ్‌లో 68మంది శాసనసభ్యుల్లో 52 మంది కోటీశ్వరులు, గుజరాత్‌లో 182 మంది సభ్యులకు గాను141 మంది కోటీశ్వరులు. కాకపోతే వారి అసలు సంపద ప్రకటించిన దానికంటే చాలా ఎక్కువే అనేది చెప్పనక్కర్లేదు.

ఇక్కడే కళ్ళెం వేయాలని అంటోంది న్యాయస్థానం. వివిధ వార్తా వివరాల నుండి ఒక ఆలోచన దృఢ పడిందేమంటే పార్లమెంటు- శాసనసభ్యులు సరే, క్రింది స్థాయిలో కూడా ప్రజా ప్రతినిధులై అక్రమ మార్గాల్లో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారుతున్నది. అందరూ కాకపోయినా ఎక్కువ భాగం జనాలది ఇదే దారి. ఒక వామ పక్షవాదులను మినహాయిస్తే అన్ని పాలకవర్గ పార్టీల ఎక్కువ భాగం ప్రజా ప్రతినిధులు అధికారంలో ఉన్నప్పుడు అస్వాభావికంగా సంపద పెంచు కున్నారు. లోపభూయిష్టమైన ఎన్నికల వ్యవస్థే ప్రజా ప్రతినిధులకు ఇలా ఇష్టం వచ్చినట్టు సంపద పెంచుకునే అవకాశాన్ని కలిగించింది. నిజానికి ప్రజా ప్రాతినిధ్య ఈమధ్య అన్నిటికంటే ఆకర్షక ఉపార్జన వృత్తిగా మారిపోయింది. పారిశ్రామికవేత్తలు- వ్యాపారులు ఇంకా ఎక్కువ గడించటానికి ఎక్కు వెక్కువగా పార్లమెంటు- శాసనసభ సభ్యు లౌతున్నారు. అందుకే న్యాయస్థానం సమంజసం గానే, సమర్థనీయంగా ఎన్నికైన పార్లమెంటు- శాసనసభ్యుల ఆదాయం, సంపద పెరుగుదల నిజాయితీగా, స్వచ్ఛతతో జరగాలని, వారి ఆదాయం, సంపద ఏ విధంగా పెరుగుతున్నాయో సామాన్యులకు కనబడాలని, అక్రమం ఏదైనా జరిగితే పదవులు రద్దు కావాలని కోరుకుంటున్నది.

దేశ ప్రధాని ఊకదంపుడు ఉపన్యాసాలతోనే సరిపెట్టి విలువల్ని గాలికి ఒదిలేస్తున్న, ప్రజధనం యథేచ్ఛగా లూటీ చేస్తున్నవారి కొమ్ము కాస్తూ వారిని విదేశాలకు తరలి పోయేలా పాలకులే సహకరిస్తున్న నేటి పరిస్థితిలో సర్వోన్నత న్యాయస్థానం సూచన విషయంలో మోడీ ఎటుంటారు?

- వేదుల రామకృష్ణ

మానవి
నవతెలంగాణ
manavi@navatelangana.com
హైదరాబాద్ బుధవారం 7-3-2018



ప్రేమ అంటూ ఒకటున్నందుకు నేను ధన్యురాలిని. కుటుంబ ప్రేమ (రక్తసంబంధీకుల మధ్య ఉండేది), ప్రణయప్రేమ (ఇద్దరు ప్రేమికుల మధ్య చెలరేగే మోహోద్వేగం), దివ్యప్రేమ (దేవుడికీ, స్నేహితులకీ మధ్య ఉండే స్నేహాత్మక ప్రేమ), ప్రకృతి ప్రేమ (పర్వతశ్రేణుల గాంభీర్యాన్నీ, సముద్రాల శాశ్వతత్వాన్నీ చూసినప్పుడు కలిగే ప్రేమ), మనసారా నవ్వుకోగలడంలోని సంతోషం. ప్రేమ మన వాతావరణంలో ఉంది కాబట్టే మనం మరింత దృఢంగానూ, మరింత దయతోనూ, మరింత ఉదారంగానూ జీవించగలుగుతున్నాం.

- మాయా ఏంజిలో





మహిళా .. ఓ చైతన్యం
మహిళా.. ఓ లాలిత్యం
మహిళా.. ఓపోరాట స్ఫూర్తి
మహిళా.. ఓ అంతులేని కీర్తి

అలాంటి మహిళ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఏడాదికి ఒకరోజు ఆర్భాటంగా నిర్వహించే అంతర్జాతీయ మహిళాదినోత్సవం.. ఇప్పుడు వారోత్సవాలుగా.. మాసోత్సవాలుగా జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఏడాది పొడవునా మహిళా దినోత్సవాలు జరగాలని ప్రతి మహిళా కోరుకుంటుంది. కలం పట్టినా.. కుంచె పట్టినా వారి మనోగతం ఒక్కటే.. మహిళ మనిషిగా గుర్తించబడాలి. మగవారితో సమానంగా కాదు వారి కన్నా ఎక్కువగా గౌరవించబడాలి. హింస లేని ప్రపంచంలో మహిళ స్వేచ్ఛగా తిరగాలి. మహిళా దినోత్సవం సందర్భంగా తమ అభిప్రాయాలను మానవితో పంచుకున్న రచయితలు, చిత్రకారులు

నీ శక్తిని తెలుసుకో!

కొత్తదేహపటం

నిజంగా. నిజమే
ఆమె నిప్పు కణికల చర్మాన్ని చుట్టుకుని
మండుతున్నట్లుంటుంది
వేగుతున్న శరీరం
మూగుతున్న ఆలోచనలు
చెలరేగుతున్న సంఘర్షణ ల నడుమ
దీపస్తంభంలా మిణుకు మిణుకుమన్నట్లుంటుంది
నిజమే
నిజంగా నిప్పు ల కుంపటి ఆమె
అంతేనా–
నివురు గప్పిన నిప్పులా
జ్వలిస్తున్న జ్వాలలానూ వుంటుంది
మంటల మధ్య మనలేక
తన చుట్టూ వేలాడే బంధాల నడుమ
ఉక్కిరిబిక్కిరవుతున్నట్లుంటుంది
గంభీరంగా గత వర్తమానాల మధ్యన
శిలువను మోస్తున్న శాంతమూర్తిలానూ వుంటుంది
శారీరక హింసల నడుమ
రక్తసిక్త నిఘంటువులా వుంటుంది
సహనవతి బిరుదుల మధ్య
దహించుకుపోయే బతుకులా వుంటుంది
ఈ ఆమె అందరికీ తెలుసు
కోర్కెల ద్వారమే
దాహం తీర్చే దేహమే ఆమె అని
మోహకేంద్రపు లోగిలి అని
వినీ వినీ, చూసి చూసీ అలసిపోయాం
అన్నింటా తిరస్కారాలే
అన్నింటా అహంకారాల అవమానాలే
అభిమానంగా అపురూపంగా హత్తుకునే
మనసుకు ఒత్తుకునే సందర్భాలు
బహుఅరుదు

నిజంగా నిజమే
ప్రాణవాయువు నిచ్చే ప్రకృతిలా
పచ్చ పచ్చగా ఆమె నవ్వడం మొదలుపెట్టింది
గాయాలొలికే శరీరాన్ని
ఆత్మగౌరవపు బావుటాగా ఎగరేసింది
మంటలలో మాడిన గతంపై
నవనీతపు లేపనాన్ని పూసింది
రక్తసిక్త బాధాగ్ని రేణువు కానే కాదు
నిశ్శబ్దంగా మసులుకునే మౌనచిత్రమూ కాదు
ఎల్లలు దాటి , ఎల్లెడలా
సముద్రాల కావల కడుగులేసి
కొత్తదేహపటాన్ని, వ్యక్తిత్వ సూచితో
సమానత్వపు నినాదాన్ని ధరించి
బతుకు ఉలితో తనను తాను
చెక్కుకుంటున్న శిల్పి
కొత్త ఊపిరితో
కొంగ్రొత్త స్వేచ్ఛతో
సగర్వంగా తలెత్తుకుని నిలబడిన శిఖరం
స్వేచ్ఛా విత్తనంతో మొలకెత్తి నిలిచిన మహావృక్షం
ప్రశ్నించే చూపుడు వేలు
ఇప్పుడు నోటిమొహాన్ని తొడుక్కుంది
మాట్లాడుతోంది–
అక్షరంతో మాట్లాడుతోంది
వినబడడం లేదా ?????
సరికొత్త ఆ శబ్దఘోష
ఆమె మనిషిప్పుడు
పరిపూర్ణ వ్యక్తిప్పుడు
వ్యక్తిత్వ స్థిరీక త రూపమిప్పుడు
సమాజంలో జీవించాల్సింది కూడా మనుషులే
ఇప్పుడామె శరీరమంతా కళ్ళూ, చెవులతో నిండి
శరీరపు భాషను వినగలుగుతోంది
ప్రకంపనాలను చూడగలుగుతోంది
అతడు చెప్పిన ఆడదానిగా కాక
మనిషిగా స్థిరపడింది ఆమె
ఇవ్వాల్టి 'మానవి' ఆమె

- శిలాలోలిత, కవి

పోరాటాలకు సిద్ధమవ్వాలి....



అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం ప్రకటించి 108 సంవత్సరాలు అయింది. పారిశ్రామిక విప్లవం తర్వాత యమకూపాల్లాంటి ఫ్యాక్టరీలలో రోజుకు 14 నుండి 18 గంటలు వెట్టిచాకిరి చేస్తున్న శ్రామిక మహిళలందరూ పనిగంటలు తగ్గించాలని, పురుషులతో పాటు సమానవేతనాలు ఇవ్వాలని , తమకూ ఓటుహక్కును కల్పించాలని అలాగే పనిచేసే సంస్థలలో సంఘాలు పెట్టుకొనే హక్కును కల్పించాలన్న డిమాండ్లతో దాదాపు 8 నెలలపాటు పోరాటం చేసి తమ హక్కులను సాధించుకున్నారు. ఫలితంగా జర్మనీ దేశానికి చెందినా ప్రఖ్యాత కార్మికోద్యమనేత క్లారా జట్కిన్ ఆధ్వర్యంలో 1910 లో అంతర్జాతీయ సోషలిస్టు మహిళల రెండవ సభ జరిగింది. డెన్మార్కు రాజధాని కోపెన్ హాగాన్ లో జరిగిన మహాసభ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినానికి భూమిక అయింది. ఆనాటినుండి ఈనాటి వరకు నిర్ణయాధికారంలో స్త్రీలకు సమభాగస్వామ్యం కల్పించాలని, అంతర్జాతీయ సదస్సులు, సమావేశాలు జరపాలని ఆయా దేశాల అనుమతిని ప్రతిసారి ఐఖ్యరాజ్యసితి తీసుకున్నప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. మనదేశం కూడా ప్రతిసారి కార్యాచరణ ప్రణాళికపై సంతకాలు చేస్తున్నప్పటికి ఆచరణలో మాత్రం మనల్ని ఇంకా వెనక్కే నెట్టివేస్తున్నది.. అందుకు ఉదాహరణ 20 సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టబడిన మహిళా బిల్లు ఇంతవరకు ఆమోద ముద్ర పొందలేక పోవటమే. ఏకాభిప్రాయం లేదన్న వంకను చూపించి బిల్లును ఇప్పటికినీ ఇంకా వాయిదావేస్తూనే వున్నారు. చట్టసభల్లో మహిళలకు స్థానం లేదు. స్త్రీలకు రాజకీయ నిర్ణయాధికారం ఇంతవరకు అమలుకాకపోగా స్త్రీల స్థితిగతులు అంతకంతకు దిగాజారిపోతున్నాయి. ఎక్కడా అభివ ద్ధి కనబడటం లేదు. భారత రాజ్యాంగంలో స్త్రీలకు సమానహక్కులు కల్పించ బడినప్పటికి ప్రతిచోట స్త్రీలు అనేక విధాలుగా అణచివేయ బడుతునే వున్నారు. అణగారిన, అట్టడుగు వర్గాలవారికి ఎక్కడ కూడా అవకాశాలు కల్పించబడటం లేదు. పిత స్వామ్య భావజాలం, హిందూ మతోన్మాదం, బ్రాహ్మణీయ , ఫాసిజ పోకడలతో ప్రభుత్వాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అప్రకటిత ఎమెర్జెన్సిని అటు కేంద్ర ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. అతి పెద్ద ప్రజాస్వామ్యంగా ప్రకటించుకున్న ఈ దేశంలో ప్రభుత్వ యంత్రాంగాలు మహిళలపై జరుగుతున్న అన్నిరకాల హింసలు, దాడులు వ్యవస్థీక త నేరాలుగా మారినా, వాటికే ఆమోదముద్రను వేస్తున్నాయే తప్ప వాటి నివారణకు మూలాలను సవరించలేక పోవటం సిగ్గుపడాల్సిన విషయం. మహిళా సాధికారత , నిర్ణయాధికారంలో సమభాగస్వామ్యం మహిళల హక్కుగా అనేక దశాబ్దాలుగా మహిళలు ఉద్యమిస్తున్నా పాలకులకు చీమ కుట్టినట్లుగా కూడా లేకపోవటం విచారకరం.

దేశవ్యాప్తంగా దళితుల, మైనారిటీలపై జరుగుతున్నా దాడులు, అత్యాచారపర్వాలు నానాటికి పెరిగిపోవటం సిగ్గుపడాల్సిన విషయం. స్త్రీల కట్టు, బొట్టు, తిండి పైన కూడా ఆంక్షలు విధించటం చూస్తుంటే కాలం వెనక్కుపోతుందా అని అన్పిస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రాజ్యహింస, నిర్బంధ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న ఉద్యమాలను, జాతుల పోరాటాలను అణచివేయటం, దళిత. ఆదివాసి. సామాజిక పోరాటాలలో పాల్గొంటున్న మహిళలపై అత్యాచారాలకు ఉసిగోల్పటం చూస్తుంటే అసలు మనం ఎక్కడ జీవిస్తున్నాం అని ప్రశ్నించుకోవాల్సి వస్తుంది. స్త్రీలపై జరుగుతున్న అన్ని రకాల అణచివేతల, హింసలకు, దోపిడీలకు వ్యతిరేకంగా మహిళలందరూ గళమెత్తి నినదించాల్సివుంది. పిత్రుస్వామ్య, పురుషాధిక్య భావజాలాలకు, వాటిని అనుసరిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా స్త్రీలు ఉద్యమించవలసిన అవసరం ఎంతైనావుంది. తరతరాలుగా కొనసాగుతున్న బ్రాహ్మణీయ,భూస్వామ్య, పెట్టుబదీదారి, హిందుత్వ,సామ్రాజ్యవాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటానికి ప్రతి మహిళా సిద్ధంగా వుండాలి.

-బండారు విజయ, రచయిత

పకడ్బందీ వెలివేత...



మహిళా దినోత్సవం ప్రతి ఏటా జరుపుతున్నాం. అయినా అట్టడుగు వర్గాలు, కులాలకు సంబంధించిన మహిళలు ఇంకా క్రైసిస్‌లో ఉన్నారు. సమాజంలో పూర్తిగా భిన్నమైన పరిస్థితి ఉంది. కొద్దిమందికి అన్ని ఇనిస్టిట్యూషన్స్ అందుబాటులో ఉంటాయి. ఇంకొక సెక్షన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా... ఒక మార్జిన్‌కు మిగిలిపోయే పరిస్థితి. గ్రేడెడ్ హైరార్కీ కొట్టొచ్చినట్టు కనబడుతుంది. అంటరాని తనం పాతమాట. ఆధునిక వెలివేత ఇది. ఈ మహిళలు చదువుకుంటున్నారు. ఆలోచన సామర్థ్యం వచ్చింది. కానీ సొసైటీలో, సంస్థల్లో, కుటుంబాలో చిన్నచిన్న అవకాశాల కోసం కూడా పెద్ద పెద్ద పోరాటాలు చేయాల్సిన పరిస్థితి. ఫస్ట్ అండ్ సెకండ్ జనరేషన్‌కు కూడా ఇదో పరిస్థితి. ఆహార్యంలో పోటీ పడుతున్నారు. జ్ఞానంలో పోటీ పడుతున్నారు. కానీ లక్ష్యాలు చేరుకోవడానికి, సంస్థల్లో ఒకరిగా మారడంలో వెలివేతకు గురవుతున్నారు. కనబడని అగ్రహారాలు, వెలివాడలు ఇంకా ఉన్నాయి. దానిని గుర్తుపట్టే స్థాయికి మహిళలు ఈ రోజు రావాలి. పితృస్వామ్యంతోపాటు బ్రాహ్మణీయ భావజాలం దాడి కూడా ఉంది. అందుకే ఎంత కష్టపడ్డా మళ్లీ... చిన్నచిన్న ఉద్యోగాలకు మాత్రమే పరిమితమవుతున్నారు. ఐఏఎస్‌లు, ప్రొఫెసర్స్ అయిన ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఎంతమంది? చిన్నచిన్న ఉద్యోగాలకే మిగిలిపోతున్నారు. అది వాళ్ల వ్యక్తిగత సమస్య కాదు. సమాజ సమస్య. వ్యవస్థ సమస్య. విధానాల సమస్య. విధానాల్లోనే వెలివేత పకడ్బందీగా ఉన్నది. అందుకే ఇంత గ్రేడెడ్ హైరార్కీ. దాన్ని సమీక్షించుకునే రీతిలో మహిళా దినోత్సవం జరగాలి. కొందరు స్త్రీలు అలా ఆలోచిస్తున్నారు. వాళ్లకు అనుకూలంగా సమాజాన్ని తీర్చిదిద్దుకోవడానికి, పోరాటాలు చేస్తున్నారు. - గోగు శ్యామల, రచయిత

మిగిలిన 365 రోజుల సంగతేంటి?



ప్రతి ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. ఈ ఏడాది కూడా జరుగుతున్నాయి. అయితే ఇది ఒక అకేషన్‌గా మారి పోయింది. న్యూయర్, పుట్టిన రోజులలాగే ఇది కూడా సెలబ్రేషన్ అంతే. ఈ ఒక్క రోజు మాత్రం మహిళలను అంతపైకెత్తి ఒక్క ఊపు ఊ పేస్తున్నారు. చూసేవాళ్ళంద రకీ స్త్రీలకు అద్భుతమైన స్థానాన్ని కేటాయిస్తున్నట్టు కనిపిస్తుంది. కానీ మిగిలిన 364 రోజులు మహిళల పరిస్థితి ఏమిటో ఒక్కరు కూడా మాట్లాడరు. స్త్రీకి ఉన్న హక్కుల గురించి మర్చిపోతున్నారు. ఈ రోజును సెలబ్రేషన్‌గా కాదు ఆశయంగా తీసుకోవాలి. మాక్కూడా మహిళా దినోత్సవం వస్తుందంటే ప్రత్యేకంగా ఆర్ట్ ఎగ్జిబిషన్స్ నిర్వహిస్తారు. మిగిలిన రోజుల్లో మగవారికి ఉన్నంత గుర్తింపు మహిళా ఆర్టిస్టులకు ఉండదు.అలాగే ఉమెన్స్ డే అంటే బాగా గుర్తింపు పొందిన వారు ఒక దగ్గరకు చేరి 'హ్యాపీ ఉమెన్స్ డే' అంటూ శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కానీ ఓ సాధారణ గృహిణికి ఇలాంటి అవకాశమే దొరకదు. మహిళల రక్షణ, గుర్తింపు, హక్కులు అనేవి ఈ ఒక్క రోజుకే పరిమితమైతే సరిపోదు. ఏడాదిలో మిగిలిన రోజుల్లో కూడా స్త్రీకి గుర్తింపు ఉండాలి. గతంతో పోలిస్తే పరిస్థితిలో కొంత మార్పు రావొచ్చు. మహిళలు బయటకు వస్తున్నారు. ప్రశ్నిస్తున్నారు. ధైర్యంగా మాట్లాడుతున్నారు. కానీ వివక్ష మాత్రం కొనసాగుతూనే ఉంది. ఏడాది పొడుగునా మహిళా హక్కులను గుర్తిస్తేనే సమానత్వం వచ్చేది.

- స్రవంతి జూలూరి, ఆర్టిస్టు

మనిషిగా గుర్తించినప్పుడే...



మహిళను ఓ దేవతగా పూజించాలి అని గొప్పగా చెబుతుంటారు. వివక్షకు, కులతత్వానికి వ్యతిరేకంగా పోరాడిన అంబేద్కర్, గురునానక్, జీసస్ లాంటి వ్యక్తులను ఎలాగైతే దేవుళ్ళు మార్చేసి రాయిగా కూర్చోబెట్టారో... అలాగే స్త్రీని కూడా ఓ రాయిని చేసి పూజించాలి అంటున్నారు. ఆమెను ఓ మనసంటూ లేని రాయిగా మార్చి "స్త్రీలను గౌరవించాలి' అంటూ కొటేషన్స్ పెడుతుంటారు. పైగా అన్ని దేశాల్లో కంటే భారదేశంలో మహిళలకు చాలా గౌరవం అంటారు. కానీ మన దగ్గర ప్రతి నిమిషానికి ఓ మహిళా వేధింపలకు, అత్యాచారాలకు గురవుతున్నది. అది కూడా ఇంట్లో వారి నుంచి, సొంత బంధువల నుంచే. సొంతవాళ్ళు అనుకున్న వారే స్త్రీలపై దాడులకు పాల్పడుతున్నాడు. పసి పిల్లల నుంచి ముసలి వాళ్ళ వరకు, పేద మహిళ నుంచి గొప్ప సెలబ్రెటీ వరకు ఈ వేధింపులకు ఎవ్వరూ అతీతం కాదు. స్త్రీని దేవతగా కాదు తోటి మనిషిగా గౌరవిస్తే చాలు. తనూ ఒక మనిషి, తనకంటూ ఓ మనసు ఉంటుంది, తన భావాలను, ఆలోచనలను గౌరవించాలి అనుకుంటే చాలు. గుడి కట్టి పూజించాల్సిన అవసరం లేదు. ఇది ముందు కుటుంబం నుంచి ప్రారంభమై సమాజంలో కూడా జరగాలి. అప్పుడే మహిళా దినోత్సవానికి నిజమైన అర్థం.

- అర్చన శౌంరి, ఆర్టిస్టు

ముఖం నల్లబడితే!

ఎండ తీవ్రత ఎక్కువైతే చర్మం కమిలిపోవడం, శరీరం డిహైడ్రేట్ కావడం జరుగుతుంది. ఈ ప్రభావం వల్ల చర్మం నల్లగా మారుతుంది. ముఖం నల్లబడటంతో పాటు నిర్జీవంగా తయారవుతుంది. దుమ్ము, ధూళి, ఎండ, కాలుషితమైన వాతావరణం కారణంగా చర్మంపై మురికి, జిడ్డు అధికమైన చర్మం కళ తగ్గుతుంది. అలా కాకుండా ముఖాన్ని కోమలంగా, కాంతివంతంగా తయారు చేసుకోవాలంటే కింది చిట్కాలను పాటిస్తే సరిపోతుంది.

- పచ్చిపాలల్లో కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపి ముఖానికి నిండుగా రాసుకోవాలి. ఒక పది నిమిషాల తర్వాత శుభ్రమైన చేతులతో సున్నితంగా రుద్దాలి. ఆ తర్వాత చల్లటి నీటితో కడిగితే ముఖం ఫెయిర్‌గా తయారవుతుంది.
- ఎండకాలంలో కొంతమంది ముఖంపై జిడ్డు ఎక్కువగా పేరుకుంటుంది. అలాంటి వారు ఒక చెంచా టమాటా గుజ్జులో ఒక చెంచా నిమ్మరసం కలిపితే చక్కటి మాయిశ్చరైజర్ తయారవుతుంది. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 20 నిమిషాలు ఉంచాలి. ఆ తర్వాత చల్లటి నీటితో కడిగేయాలి. నిమ్మరసం, టమాటాలో ఉండే బ్లీచింగ్ ఏజెంట్స్ నల్లగా మారిన చర్మాన్ని తెల్లగా, కాంతివంతంగా మార్చుతాయి. ఇలా పలుమార్లు చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.
- ఎండలో ఎక్కువ సమయం గడిపే వారు రాత్రి పడుకునే ముందు కలబంద గుజ్జులో కొద్దిగా గులాబీ నీటిని కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి పడుకోవాలి. మర్నాడు పొద్దున్నే చల్లటి నీటితో కడిగితే సరిపోతుంది. ఇది చర్మంపై మృత కణాలను తొలగించడంతో పాటు మెరిసే చర్మాన్ని అందిస్తుంది.
- పాలల్లో కొద్దిగా శనగ పిండి, చిటికెడు పసుపు కలిపి పేస్టులా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించాలి. 15–20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడగాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే చర్మంపై ఉన్న మురికి తొలగిపోతుంది. దాంతో పాటు చర్మం మృదువుగా, కాంతివంతంగా తయారవుతుంది.



అన్నింటా అధికమే..!



మహిళలకు సమానహక్కులు కావాలంటారు. ఎవరితో సమానం? మహిళల్లోని లాలిత్యం, చైతన్యం, పోరాటస్ఫూర్తి, ధైర్యం వంటి ఎన్నో లక్షణాలు మరే ప్రాణిలోనూ కనిపించవు. "మెన్ ఈజ్ నాట్ కంప్లీట్ వితవౌత్ ఉమెన్". మహిళ లేకపోతే మగవారి జీవితమే లేదు. తల్లిగా, సోదరిగా, భార్యగా, బిడ్డగా ప్రతి దశలోనూ మగవారి జీవితానికి పరిపూర్ణత ఇచ్చేది మహిళే. ఆడవారు లేకపోతే ఆ కుటుంబం పరిస్థితి ఎంతో అధ్వాన్నంగా ఉంటుంది. మగవారు లేకపోయినా.. ఎన్నో కుటుంబాలు ఉన్నతంగా ఉంటున్నాయి. చరిత్రలోనూ ఝాన్సీ, అహల్యా, రుద్రమ దేవి లాంటి వారెందరో వీరోచితంగా పోరాటాలు చేయడమే కాదు ధీరోచితంగా పరిపాలన సాగించారు. భర్తలను పోగొట్టుకున్న ఎంతో మహిళలు.. తల్లిదండ్రి తానై పిల్లలను ఉన్నతస్థాయికి తీసుకువచ్చిన ఉదాహర ణలు ఎన్నో ఉన్నాయి. అయితే మహిళలను చిన్నచూపు చూస్తూ.. వారిని బానిసలుగా చేసుకోవాలన్న ప్రయత్నంతో వారిని అబలలుగా వర్ణిస్తూ.. వారిలోని శక్తి సామర్థ్యాలను ఇంటికే పరిమితం చేశారు. ఎప్పుడైతే తాము బలవంతులం అన్న ఫీలింగ్ వారికి వస్తుందో వారు ఏదైనా సాధించగలుతారు. నిరాశ, నిస్పృహల నుంచి బయటకు వస్తే వారు ఎన్నో అద్భుతమైన ఆవిష్కరణలు చేస్తారు.

మహిళలు పురుషులతో సమానం కాదు.. వారి కన్నా అన్నింటిలోనూ ఎక్కువే. "ఎవ్రీ ఉమెన్ మోర్ దెన్ మెన్". ప్రస్తుత సమాజంలో మహిళలపై అణిచివేత బాగా పెరిగిపోయింది. ప్రతిరోజూ పేపర్‌లో మహిళలపై దాడులు, హత్యల వార్తలే. మహిళల ఇంపార్టెన్స్‌ను గుర్తించి వారిని గౌరవించాలి. ప్రతిఏటా నిర్వహించే అంతర్జాతీయ మహిళ దినోత్సవాలు మహిళల గొప్పదనాన్ని చర్చించే వేదికలు కావాలి. సమాజంలో మహిళలకు రక్షణ, గౌరవం ఉన్నప్పుడే మహిళదినోత్సవాలకు సార్థకత. అప్పటివరకు ప్రతి ఏటా.. ప్రపంచమంతా మహిళాదినోత్సవాలు జరగాల్సిందే..!

- అంజినీ రెడ్డి, ఆర్టిస్టు

ప్రోత్సాహం అందించాలి



ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారు. ఆడదంటే అబల అనే రోజులు పోయాయి. మహిళల్లో చైతన్యం పెరగడమే కాకుండా సమాజంలో మార్పు తీసుకురావడంలో కూడా కీలకపాత్ర పోషిస్తున్నారు. నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. స్త్రీలను చూసే దుక్కోణం మారితే, ప్రోత్సహిస్తే ఇంటితోపాటు రాష్ట్రానికి, దేశానికి కూడా మంచి ఫలితాలు వస్తాయి. అందుకు ఉదాహరణ భారత మహిళా క్రికెట్ కెప్టెన్ మిథాలీరాజ్, బాక్సింగ్ దిగ్గజం మేరీకోమ్, రియో ఒలింపిక్స్‌లో మన సత్తా చాటిన పీవీసింధు, సాక్షి మాలిక్... అన్ని రంగాల్లో ఇంకెందరో మహిళలు. ఒకప్పటితో పోల్చితే ప్రస్తుతం అవకాశాలు, వసతులు, రిజర్వేషన్లు, ప్రసూతి సెలవులు... ఇలా ప్రోత్సాహకాలు పెరిగాయి. అవకాశాలతోపాటు సమస్యలు కూడా పెరిగాయి. ప్రేమించలేదని దాడులు, పెండ్లి తరువాత హత్యలు, పని ప్రదేశాల్లో వేధింపులు, అత్యాచారాలు... ఇలా పెరుగుతూనే ఉన్నాయి. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతిలో ఆడమగ తేడాలు ఇంకా అలాగే ఉన్నాయి. మార్పు ఇంటినుంచే మొదలు కావాలి. ఇంట్లో తల్లిదండ్రులు, పెండ్లి తరువాత అత్తింటివారు ప్రోత్సాహం అందించాలి. అన్నింటికంటే ముందు ఏదైనా సాధించాలనే పట్టుదల మహిళల్లో ఉండాలి. ఆడవాళ్లం మేమేం చేయగలం అనే ఆలోచన మానేయాలి. అప్పుడే గొప్ప ఫలితాలు సాధించే అవకాశం ఉంది.

- సుక్క కరుణ, ఆర్టిస్టు

యాప్ రేటింగ్.. ఇదో నయా చీటింగ్

డౌన్ లోడ్స్, ప్రాచుర్యం కోసం అసత్య రివ్యూలకు తెగబడుతోన్న యాప్ సంస్థలు

- ఫైవ్ స్టార్ రేటింగ్, క్వాలిటీ యాప్ అంటూ అబద్ధపు కామెంట్లు
- ఒక్కో రివ్యూకు రూ.192 ఖర్చు.. ప్రత్యేక ఏజెన్సీల నియామకం
- పాలసీ ఉల్లంఘన.. ప్లేస్టోర్‌లో స్థానం కోల్పోయిన ప్రముఖ యాప్స్
- మరింత నిఘా పెంచుతామన్న గూగుల్, యాపిల్ సంస్థలు

జై

స్మార్ట్ ఫోన్లపై నేటి యువతరానికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయా ఫోన్లలో ఉన్న యాప్ ల పట్ల పెరుగుతోన్న ఆదరణ కూడా దీనికి ఒక కారణం. ఏ అంశంపైనైనా సరే ఎప్పటికప్పుడు సమగ్రమైన సమాచారం/సేవలను అందించే విధంగా రోజురోజుకూ వందలాది కొత్త యాప్ లు పుట్టుకొస్తూ.. యూజర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ.. వారి ఆదరాభిమానాల్ని చూరగొంటుండటం విశేషం. ఆండ్రాయిడ్, ఐఓఎస్, విండోస్, సింబయాస్ ఇలా.. ప్లాట్‌ఫాం ఏదైనా నేడు ప్రపంచ వ్యాప్తంగా కొన్ని వందల కోట్ల మంది యూజర్లు వివిధ యాప్ అప్లికేషన్ల సేవలను వినియోగించుకుంటూ ఆయా కంపెనీలకు లాభాల పంట పండిస్తున్నారు. ఈ సరళిని గమనించిన కొన్ని కంపెనీలు తమ యాప్ లు మరింతగా ప్రాచుర్యం/డౌన్ లోడ్స్ పొందడానికి కొన్ని అడ్డదార్లను తొక్కుతున్నట్టు తాజా విశ్లేషణలో తేలడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

రివ్యూ అండ్ రేటింగులే ముఖ్యం:

ఏదైనా ప్రొడక్ట్ ను కొనుగోలు చేసే ముందు.. ఆ ఉత్పత్తిని ఇదివరకే వాడిన వినియోగదారుల అభిప్రాయాన్ని తెలుసుకొని మరీ కొనుగోలు ప్రక్రియను కానిచ్చేస్తాం. గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ లో ఉన్న లక్షలాది యాప్ లలో.. యూజర్స్ తమకు కావలసిన సేవలకు సరైన యాప్ ఏదో తెలుసుకోవడానికి.. సదరు యాప్ ని వాడిన/ వాడుతున్న యూజర్స్ ఇచ్చిన రేటింగ్, రివ్యూస్ పై ఆధార పడుతున్నారన్నది విదితమే! ప్లే స్టోర్/యాప్ స్టోర్ లోని రేటింగ్ అండ్ రివ్యూ కామెంట్లను అనుసరించి ప్రతీ పదిలో దాదాపు తొమ్మిది మంది వివిధ యాప్ లను డౌన్ లోడ్ చేసుకుంటున్నట్టు అంచనా! ఇది గమనించిన కొన్ని కంపెనీలు ఫేక్(అసత్య) రివ్యూ(క్వాలిటీ, గుడ్ యాప్ అంటూ కామెంట్స్) మరియు రేటింగ్స్(ఫైవ్ స్టార్) ను తమ యాప్ లకు ఇచ్చుకుంటూ యూజర్స్ ను పెడదోవపట్టిస్తున్నట్టు తాజాగా తేలింది.

ఇందుకు గానూ.. ఒక్కో రివ్యూ అండ్ రేటింగ్ కు రెండు డాలర్ల (సుమారు రూ. 128) నుండి మూడు డాలర్ల (రూ. 192) వరకు.. అదే గంపగుత్తగా ఐతే, ఒక్కో రివ్యూ అండ్ రేటింగ్ కు 50సెంట్స్ (అర డాలర్ - సుమారు రూ.32) వరకు వివిధ ఏజెన్సీలకు ఆయా యాప్ నిర్వాహకులు చెల్లిస్తున్నట్టు బయటపడింది.



ఎందుకిలా?

యాప్ స్టోర్ లో గానీ, ప్లే స్టోర్ లో గానీ మీరు ఏ రంగానికి సంబంధించిన యాప్ సేవలు ఆశిస్తున్నారో ఆ కీవర్డ్ నమోదు చెయ్యగానే.. యాప్ రేటింగ్, రివ్యూ, అప్డేట్స్, డౌన్ లోడ్స్, ర్యాంక్, వెర్షన్ వగైరా వాటిని ఆధారం చేసుకొని టాప్ లిస్టులో వివిధ యాప్ పేర్లను సదరు స్టోర్స్ సెర్చ్ రిజల్ట్స్ లో సజెస్ట్ చేస్తాయి. వీటిలో రేటింగ్ సంఖ్య(క్వాంటిటీ), రేటింగ్ నాణ్యత (క్వాలిటీ) ప్రధాన భూమికను పోషిస్తోంది. అంటే, ఎక్కువ రివ్యూలు, రేటింగ్స్ వచ్చిన యాప్ మొదటి లిస్టులో కనిపిస్తుందన్న మాట. ప్లే/యాప్ స్టోర్ లో సుమారు 70 శాతానికి పైగా యూజర్స్.. మొదటి రివ్యూ, టోటల్ రేటింగ్ ను చూసి వివిధ యాప్స్ ను డౌన్ లోడ్ చేసుకుంటున్నట్టు టెక్ అధ్యయనాల సారాంశం. ఇది గమనించిన వివిధ కంపెనీలు ప్లే/యాప్ స్టోర్ సెర్చ్ రిజల్ట్స్ లో తమ యాప్స్ మొదటి వరుసలో ఉండటానికి ఫేక్ మాయాజాలాన్ని వాడుతున్నాయి.

కాగా, పాలసీలను ఉల్లంఘించిన కొన్ని యాప్స్ ను ప్లే స్టోర్ నుంచి తాజాగా గూగుల్ సంస్థ తొలగించేయడం తెలిసిందే! వీటిలో సరహా మెస్సేజింగ్ యాప్, అమెజాన్ అండర్‌గ్రౌండ్, గ్రూవ్స్ షార్క్, పీఎస్ఎక్స్ 4డ్రాయిడ్, రష్ పోకర్, ట్యూబ్ మేట్ తదితర యాప్స్ ఉన్నాయి. ఇదే విధంగా.. బల్క్ రివ్యూలు, తక్కువ సమయం గ్యాప్ లో ఎక్కువ రేటింగ్ ఇచ్చే డివైజ్ సర్వర్లపై ఓ కన్నేసి ఉంచుతూ..

సదరు చర్యలకు పాల్పడే యాప్స్ పై దశలవారీగా వేటు వేస్తామని గూగుల్, యాపిల్ సంస్థలు చెబుతున్నాయి.

ఏది ఏమైనా.. నాణ్యమైన యాప్ ను ఎన్నుకోవడానికి కూడా కష్టపడాల్సి వస్తుండటం పట్ల టెక్ యూజర్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

మొబైల్ యాప్స్ - ఆసక్తికర అంశాలు

- గూగుల్ ప్లే స్టోర్ లో 35లక్షల వివిధ యాప్స్ ఉండగా, యాపిల్ యాప్ స్టోర్ లో వీటి సంఖ్య దాదాపు 20లక్షలు.
- భారతీయులు ఎక్కువగా యాప్స్ వాడకానికి శాంసంగ్ స్మార్ట్ ఫోన్ వినియోగిస్తుంటే, అమెరికన్లు యాపిల్ ఫోన్ వాడుతున్నారు.
- 2020 నాటికి భారత దేశంలో మెసేజింగ్ యాప్స్ వాడకందార్ల సంఖ్య 23 కోట్లకు చేరుకోవచ్చని ఈ-మార్కెటర్ సంస్థ అంచనా!

9న చలో నిజామాబాద్

- కండక్టర్ సంజీవ్‌ను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కండక్టర్ సంజీవ్‌ను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న చలో నిజామాబాద్ ఆందోళనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి రవీందర్‌రెడ్డి తెలిపారు. సోషల్ మీడియాలో ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారనే కారణంతో కండక్టర్ సంజీవ్‌ను విధులకు దూరంగా ఉంచారని చెప్పారు. యాజమాన్యం అతనికిచ్చిన షోకాజ్ నోటీసును వెంటనే ఉపసంహరించుకోవాలని, తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, ఆర్టీసీ రెగ్యులేషన్స్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. చలో నిజామాబాద్ ఆందోళనలో సంఘాలకు అతీతంగా ఆర్టీసీ కార్మికులంతా పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

దరఖాస్తుదారులందరికీ వర్తింపజేయండి

- పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయండి : మంత్రి జోగు రామన్నకు బీసీ సంఘాల వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మ జ్యోతిరావు పూలే విదేశీ విద్యకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ పథకంలో స్యాచురేషన్‌ను వర్తింప చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్నను కలిసి వినతి పత్రం అంద జేశాయి. అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఓవర్సీస్ విద్య బీసీలకు వరం లాంటిదని, కానీ ఈ పథకాన్ని 30 శాతం మంది బీసీలకు మాత్రమే పరి మితం చేయడం సరి కాదన్నారు. 2017-18 సంవత్స రానికి సంబం ధించి దరఖాస్తు గడువును పొడగించాలని కోరారు. గత సంవత్సరం విదేశీ విద్య గురించి ప్రచారం చేయకపోవడం వల్ల వంద లాది మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోలేకపోయారని తెలిపారు. దీని వల్ల అర్హులైన అభ్యర్థులకు రూ.20లక్షల స్కాలర్‌షిప్ అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు.

అందరికీ వర్తింపచేస్తాం : మంత్రి జోగు రామన్న

బీసీలో అర్హులైన అభ్యర్థులందరికీ విదేశీ విద్య పథకాన్ని వర్తింప చేస్తామని మంత్రి జోగురామన్న తెలిపారు. స్యాచురేషన్ పద్ధతిని అవలంభించడం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు.

అభ్యుదయ చిత్రాల పాత్ర పెరగాలి

- షార్ట్‌ఫిల్మ్ కాంపిటీషన్ నిర్వహణ కమిటీ కన్వీనర్ భిక్షమయ్య
- పరిశ్రమలో స్వేచ్ఛగా సినిమాలు తీసే పరిస్థితి లేదు : సినీ దర్శకులు బాబ్జీ



నవతెలంగాణ - సిటీబ్యూరో

సమాజ నిర్మాణంలో బహుజన, వామపక్ష అభ్యుదయ చిత్రాల పాత్ర పెరగాలనే ఉద్దేశంతో షార్ట్ ఫిల్మ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నట్టు నియోకర్సర్ డైరెక్టర్, షార్ట్‌ఫిల్మ్ కాంపిటీషన్ నిర్వహణ కమిటీ కన్వీనర్ బి.భిక్షమయ్య అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం టీపీఎస్‌కే హాల్‌లో షార్ట్‌ఫిల్మ్ కాంపిటీషన్ అడ్వైజరీ, నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం థియేటర్లు, టీవీ, ఇతర ఛానళ్లలో ప్రసారమయ్యే చిత్రాలు, ఆయా కథనాలతో సమాజంలో మంచి కంటే చెడే ఎక్కువ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ సంస్కృతిని పెంపొందించేందుకు షార్ట్‌ఫిల్మ్‌లు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ పోటీలను వచ్చే నెల 13 నుంచి 22వ తేదీ వరకు తెలంగాణ కళా భారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఎంట్రీలు ఈనెల చివరి వరకు పంపించాలని కోరారు. ఎంట్రీ ఫీజు రూ.200గా నిర్ణయించినట్టు తెలిపారు. ఎంట్రీలు బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నియోకర్సర్ ఫ్రంట్ ఆఫీసుకు చేరే విధంగా పంపించాలన్నారు. ఎంట్రీలు పంపించే వారు షార్ట్‌ఫిల్మ్‌ను అభ్యుదయ భావజాలం, మూఢనమ్మకాలు, కుల, మత, ప్రాంత భేదాలు పెంచే విధంగా ఉండకూడదన్నారు. ఫిల్మ్ కొత్తవి లేదా, 2017 నుంచి తీసినవి ఉండాలని సూచించారు. మహిళలను గౌరవించేలా, వృద్ధులు, పిల్లల భద్రత, హక్కులకు సంబంధించిన విషయాలపై చిత్రాలుండాలని అన్నారు. ఇందులో ఎంపికైన ఉత్తమ షార్ట్ ఫిల్మ్‌కు మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతి కింద రూ.30 వేలు, రూ.20 వేలు, రూ. 10 వేలు అందజేస్తామని చెప్పారు. కన్సోలేషన్ కింద నలుగురిలో ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఇస్తామని ప్రకటించారు. ఉత్తమ దర్శకుడు, రచయిత, నటుడు, నటీమణి, కెమెరామెన్‌కు సైతం ప్రోత్సాహక బహుమతులు ఉంటాయన్నారు.

సినీ దర్శకులు బాబ్జీ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమలో ఆంక్షలు, అడ్డంకులతో స్వేచ్ఛగా చిత్రాలు తీసే పరిస్థితి లేదన్నారు. సినీ దర్శకులు ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ.. చిన్న చిత్రాల్లో ఎంతో సందేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సినీ దర్శకులు, అడ్వైజరీ కమిటీ సభ్యులు కట్టా రంగారావు, నిర్వహణ కమిటీ సభ్యులు, రచయిత పీఎన్.మూర్తి, హైదరాబాద్ ఫెస్ట్ కమిటీ సభ్యులు కె.అజయ్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షార్ట్‌ఫిల్మ్ కాంపిటీషన్స్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.

ఉద్యమంలో నక్సలైట్ల ఎజెండా...

అధికారంలోకి వచ్చాక మోడీ ఎజెండా

- కేసీఆర్ విధానాలపై విమలక్క విమర్శ
- కార్మిక హక్కులు హరిస్తున్న ప్రభుత్వాలు : విఠల్‌రాజ్ వర్ధంతిసభలో వరవరరావు



మాట్లాడుతున్న వరవరరావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో నక్సలైట్ల ఎజెండా అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మోడీ ఎజెండా అమలు చేస్తున్నారని సీఎం కేసీఆర్‌పై తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ (టీయూఎఫ్) అధ్యక్షురాలు విమలక్క విమర్శించారు. కేసీఆర్ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. విప్లవ కార్మికోద్యమ నాయకుడు విఠల్‌రాజ్ ప్రథమ వర్ధంతి సభ మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్‌టీయూ) రాష్ట్ర కన్వీనర్ సిహెచ్ అబ్బన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విమలక్క మాట్లాడుతూ ప్రజా పోరాటాలున్నంత కాలం విఠలన్న బతికే ఉంటాడని అన్నారు. దోపిడీ లేని సమాజ నిర్మాణమే ఆయన ఆశయ సాధనకు నివాళి అని చెప్పారు. నక్సలైట్ల ఎజెండా అమలు చేస్తానని, ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణ ఉంటుందని ఉద్యమ సమయంలో కేసీఆర్ ఎన్నో మాటలు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక అవన్నీ మరిచి ప్రజా ఉద్యమాలను అణచివేస్తున్నారని, ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని, మోడీ అనుకూల విధానాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ వ్యవహారశైలి పూర్తిగా మారిపోయిందన్నారు. ప్రజాస్వామిక హక్కులను కాలరాయడం, ఎన్‌కౌంటర్లు చేయడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఈనెల 10న జరిగే మిలియన్ మార్చ్‌కు అందరూ సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ మలిదశ ఉద్యమం తరహాలో మరోపోరు చేయాలని కోరారు. విప్లవ రచయితల సంఘం నేత వరవరరావు మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డ, విద్యావైద్యం, మాట్లాడేస్వేచ్ఛ, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, తినే స్వేచ్ఛ ఉండాలని కోరారు. పెట్టుబడిదారులు కార్మికుల పట్ల వాడుకో, వదిలేయ్ అన్న పద్ధతిని పాటిస్తున్నాయని విమర్శించారు. పాలకులూ కార్మికులకు అండగా నిలవకుండా, పెట్టుబడిదారుల పక్షాన నిలుస్తున్నారని చెప్పారు. పెట్టుబడిదారుల కోసం ప్రభుత్వాలు కార్మికుల హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల హక్కులు ఐక్యంగా కాపాడుకోవాలని చెప్పారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) ప్రధాన కార్యదర్శి బి ప్రదీప్ మాట్లాడుతూ పరిశ్రమల యజమానులకు స్వేచ్ఛ కలిగించడం కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సరళీకరిస్తోందన్నారు. పర్మినెంట్ కార్మికుల తగ్గడం, కాంట్రాక్టు, క్యాజువల్, డైలీవేజ్ కార్మికుల సంఖ్య పెరుగుతోందని చెప్పారు. కార్మికులకు చట్టాలు వర్తించకుండా, హక్కుల్లేకుండా చేసే కుట్ర జరుగుతోందని అన్నారు. దోపిడీని అంతం చేయడం కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శోషిత జనసభ కన్వీనర్ భీంభరత్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు మోహన్ బైరాగి, తెలంగాణ శ్రామికశక్తి బీడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనసూయ, పీవోడబ్ల్యూ (స్త్రీవిముక్తి) నాయకురాలు పద్మ, ఏఐఎఫ్‌టీయూ నాయకులు శివబాబు, రైతుకూలీ పోరాట సమితి అధ్యక్షులు కొమురయ్య, పీడీఎస్‌యూ (విజృంభణ) ప్రధాన కార్యదర్శి సంతోష్, ప్రొఫెసర్ కట్టా భగవంత్‌రెడ్డి, ఆర్‌పీఐ నేత సురేష్ తదితరులు ప్రసంగించారు.

అక్క భర్తే హంతకుడు

- లైంగికదాడిని ప్రతిఘటించడంతోనే ఘాతుకం: సిద్దిపేట అడిషనల్ డీసీపీ

నవతెలంగాణ- సిద్దిపేట / సిద్దిపేట అర్బన్

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం రుద్రారం గ్రామంలో గత శుక్రవారం హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని సుహాసిని(17) కేసులో అక్క భర్తే నిందితుడని పోలీసులు వెల్లడించారు. మరదలిపై లైంగిక దాడికి యత్నించడంతో ప్రతిఘటించగా, చంపి కాల్చేసినట్టు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్దిపేట అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి, ఏసీపీ రామేశ్వర్ వివరాలు వెల్లడించారు. రుద్రారం గ్రామానికి చెందిన చెట్లకాడి సంజీవ్‌కు ఇద్దరు కుమార్తెలు. పెద్దమ్మాయి మౌనిక, చిన్న కుమార్తె సుహాసిని. మౌనికకు ఏడాది కిందట మెదక్ జిల్లా నిజాంపేటకు చెందిన గరిగుల అశోక్‌తో వివాహం అయింది. అయితే, పెండ్లి చూపులప్పుడు తనకు సుహాసిని నచ్చిందని, ఆమెతోనే పెండ్లి చేయాలని అశోక్ కోరాడు. పెద్దలు నచ్చజెప్పి మౌనికతోనే పెండ్లి చేశారు. అప్పటి నుంచి అశోక్ సుహాసినిని పలుమార్లు లైంగికంగా వేధించాడు. ఈ క్రమంలోనే ఈనెల రెండో తేదీన బావి దగ్గర ఒంటరిగా ఉన్న సుహా సినిపై లైంగికదాడికి యత్నించాడు. ఆమె ప్రతిఘటించడంతో గొంతు నులిమి చంపేశాడు. మృతదేహాన్ని గుర్తుపట్టకుండా కిరోసిన్ పోసి తగుల బెట్టాడు. తర్వాత ఏమీ తెలియనట్టు నటించాడు. సుహాసిని అక్క మౌనిక ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేశారు. అశోక్‌ను విచారించగా, తానే హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు. అతనిపై ఐపీసీ సెక్షన్ 302, 201, 354, ఫోక్సో కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

'నిమిషం నిబంధన ఎత్తివేయండి'

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పదోతరగతి, ఇంటర్‌మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు నిమిషం నిబంధనను ఎత్తివేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాధవరావు, ప్రధాన కార్యదర్శి మోహన్, తెలుగు రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు జీవన్ కుమార్ మంగళవారం ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పరీక్షలు రాయడానికి విద్యార్థులు సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణం చేసి పరీక్షా కేంద్రాలకు వస్తుంటారని కానీ ఒక్క నిమిషం కూడా వేచి చూడకుండా పరీక్షా కేంద్రాల వద్ద గేట్లు మూసివేయడం, పరీక్ష కేంద్రంలోకి అనుమతించక పోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టంగా పోవాల్సి వస్తుందన్నారు.

తెలంగాణ ప్రభుత్వము రెవెన్యూ (భూసేకరణ) శాఖ
కలెక్టరు, రంగారెడ్డి జిల్లా

నెం.e2/7315/2015 తేది:26-02-2018
గెజిట్ ఆర్.ఆర్.నెం.30 ఫారం-సి తేది:26-02-2018

(సెక్షన్ 11 క్రింద 10వ నిబంధనను అనుసరించి)

ప్రాథమిక ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా వారు టూరిజం డిపార్ట్‌మెంట్ కొరకు (రామోజీ ఫిల్మ్ సిటీ అభివృద్ధి మరియు విస్తరణ) రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, నాగన్‌పల్లి గ్రామములో సర్వే నెం.189లో 16440 చదరపు గజాలు మరియు సర్వే నెం.203లో 18180 చదరపు గజాలు మొత్తం 34620 చదరపు గజాలు భూమి అవసరమైనదని భావించుచున్నారు.

కావున ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం రంగారెడ్డిజిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, నాగన్‌పల్లి గ్రామములో సుమారు 34620 చదరపు గజాలు భూమిని భూసేకరణ నిమిత్తం నోటీసు వేయడం జరిగింది. నోటీసు వేయబడిన భూమి వివరాలు క్రింద ప్రకటించడమైనది.

క్రమసంఖ్య	సర్వే నెం.	భూమి స్వభావం		విస్తీర్ణం	ఆసక్తి గల వ్యక్తుల పేర్లు, చిరునామా	సరిహద్దులు సర్వే నెంబర్ ప్రకారం				చెట్లు		నిర్మాణాలు		రిమార్కులు
		డ్రైలాండ్	తరి			ఉ	ద	తూ	ప					
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15
నాగన్‌పల్లి గ్రామము														
1	189 ప్లాట్ నెం.1	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
2	189 ప్లాట్ నెం.2	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
3	189 ప్లాట్ నెం.3	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
4	189 ప్లాట్ నెం.4	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
5	189 ప్లాట్ నెం.5	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
6	189 ప్లాట్ నెం.6	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
7	189 ప్లాట్ నెం.7	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
8	189 ప్లాట్ నెం.8	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
9	189 ప్లాట్ నెం.9	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
10	189 ప్లాట్ నెం.10	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
11	189 ప్లాట్ నెం.11	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
12	189 ప్లాట్ నెం.12	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
13	189 ప్లాట్ నెం.13	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
14	189 ప్లాట్ నెం.14	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
15	189 ప్లాట్ నెం.15	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
16	189 ప్లాట్ నెం.16	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
17	189 ప్లాట్ నెం.17	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
18	189 ప్లాట్ నెం.18	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
19	189 ప్లాట్ నెం.19	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
20	189 ప్లాట్ నెం.20	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
21	189 ప్లాట్ నెం.21	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
22	189 ప్లాట్ నెం.22	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
23	189 ప్లాట్ నెం.23	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
24	189 ప్లాట్ నెం.24	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
25	189 ప్లాట్ నెం.25	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
26	189 ప్లాట్ నెం.26	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
27	189 ప్లాట్ నెం.27	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
28	189 ప్లాట్ నెం.28	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
29	189 ప్లాట్ నెం.29	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
30	189 ప్లాట్ నెం.30	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
31	189 ప్లాట్ నెం.31	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
32	189 ప్లాట్ నెం.32	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
33	189 ప్లాట్ నెం.33	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
34	189 ప్లాట్ నెం.34	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
35	189 ప్లాట్ నెం.35	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
36	189 ప్లాట్ నెం.36	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
37	189 ప్లాట్ నెం.37	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
38	189 ప్లాట్ నెం.38	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
39	189 ప్లాట్ నెం.39	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
40	189 ప్లాట్ నెం.40	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
41	189 ప్లాట్ నెం.41	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
42	189 ప్లాట్ నెం.42	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
43	189 ప్లాట్ నెం.43	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
44	189 ప్లాట్ నెం.44	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
45	189 ప్లాట్ నెం.45	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
46	189 ప్లాట్ నెం.46	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
47	189 ప్లాట్ నెం.47	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
48	189 ప్లాట్ నెం.48	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
49	189 ప్లాట్ నెం.49	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
50	189 ప్లాట్ నెం.50	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
51	189 ప్లాట్ నెం.51	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
52	189 ప్లాట్ నెం.52	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
53	189 ప్లాట్ నెం.53	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
54	189 ప్లాట్ నెం.54	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
55	189 ప్లాట్ నెం.55	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
56	189 ప్లాట్ నెం.56	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
57	189 ప్లాట్ నెం.57	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
58	189 ప్లాట్ నెం.58	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
59	189 ప్లాట్ నెం.59	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
60	189 ప్లాట్ నెం.60	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
61	189 ప్లాట్ నెం.61	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
62	189 ప్లాట్ నెం.62	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
63	189 ప్లాట్ నెం.63	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
64	189 ప్లాట్ నెం.64	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
65	189 ప్లాట్ నెం.65	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
66	189 ప్లాట్ నెం.66	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
67	189 ప్లాట్ నెం.67	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
68	189 ప్లాట్ నెం.68	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
69	189 ప్లాట్ నెం.69	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
70	189 ప్లాట్ నెం.70	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
71	189 ప్లాట్ నెం.71	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
72	189 ప్లాట్ నెం.72	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
73	189 ప్లాట్ నెం.73	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
74	189 ప్లాట్ నెం.74	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
75	189 ప్లాట్ నెం.75	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
76	189 ప్లాట్ నెం.76	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
77	189 ప్లాట్ నెం.77	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
78	189 ప్లాట్ నెం.78	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
79	189 ప్లాట్ నెం.79	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
80	189 ప్లాట్ నెం.80	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
81	189 ప్లాట్ నెం.81	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
82	189 ప్లాట్ నెం.82	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
83	189 ప్లాట్ నెం.83	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
84	189 ప్లాట్ నెం.84	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
85	189 ప్లాట్ నెం.85	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
86	189 ప్లాట్ నెం.86	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
87	189 ప్లాట్ నెం.87	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
88	189 ప్లాట్ నెం.88	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
89	189 ప్లాట్ నెం.89	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
90	189 ప్లాట్ నెం.90	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
91	189 ప్లాట్ నెం.91	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
92	189 ప్లాట్ నెం.92	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
93	189 ప్లాట్ నెం.93	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
94	189 ప్లాట్ నెం.94	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
95	189 ప్లాట్ నెం.95	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
96	189 ప్లాట్ నెం.96	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
97	189 ప్లాట్ నెం.97	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
98	189 ప్లాట్ నెం.98	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
99	189 ప్లాట్ నెం.99	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
100	189 ప్లాట్ నెం.100	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
101	189 ప్లాట్ నెం.101	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
102	189 ప్లాట్ నెం.102	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
103	189 ప్లాట్ నెం.103	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
104	189 ప్లాట్ నెం.104	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
105	189 ప్లాట్ నెం.105	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
106	189 ప్లాట్ నెం.106	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
107	189 ప్లాట్ నెం.107	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
108	189 ప్లాట్ నెం.108	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
109	189 ప్లాట్ నెం.109	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
110	189 ప్లాట్ నెం.110	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
111	189 ప్లాట్ నెం.111	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
112	189 ప్లాట్ నెం.112	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
113	189 ప్లాట్ నెం.113	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
114	189 ప్లాట్ నెం.114	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
115	189 ప్లాట్ నెం.115	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
116	189 ప్లాట్ నెం.116	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
117	189 ప్లాట్ నెం.117	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
118	189 ప్లాట్ నెం.118	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
119	189 ప్లాట్ నెం.119	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
120	189 ప్లాట్ నెం.120	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
121	189 ప్లాట్ నెం.121	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
122	189 ప్లాట్ నెం.122	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
123	189 ప్లాట్ నెం.123	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
124	189 ప్లాట్ నెం.124	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
125	189 ప్లాట్ నెం.125	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
126	189 ప్లాట్ నెం.126	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
127	189 ప్లాట్ నెం.127	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
128	189 ప్లాట్ నెం.128	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
129	189 ప్లాట్ నెం.129	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
130	189 ప్లాట్ నెం.130	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
131	189 ప్లాట్ నెం.131	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
132	189 ప్లాట్ నెం.132	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
133	189 ప్లాట్ నెం.133	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
134	189 ప్లాట్ నెం.134	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
135	189 ప్లాట్ నెం.135	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
136	189 ప్లాట్ నెం.136	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
137	189 ప్లాట్ నెం.137	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
138	189 ప్లాట్ నెం.138	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
139	189 ప్లాట్ నెం.139	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
140	189 ప్లాట్ నెం.140	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
141	189 ప్లాట్ నెం.141	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
142	189 ప్లాట్ నెం.142	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
143	189 ప్లాట్ నెం.143	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
144	189 ప్లాట్ నెం.144	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
145	189 ప్లాట్ నెం.145	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
146	189 ప్లాట్ నెం.146	లావణి పట్టా	మెట్ట	60	[illegible]	189	189	189	189	-	-	-	-	-
రాష్ట్రంలో ఇప్పటివరకు ఏడు దశలుగా ప్రభుత్వ భూములను పంపిణీ చేశారని చెప్పారు. 1956 నుంచి 2014 వరకు 22,55,617 ఎకరాలను 13,88,530 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారని గుర్తు చేశారు. అందులో 2,41,749 ఎకరాలను అసైన్డ్ భూములను సంబంధిత లబ్ధిదారులు అమ్ముకున్నారని వివరించారు.ఇది చట్ట ప్రకారం చెల్లదని చెప్పారు. అలాంటి భూములు వారసత్వంగానే సంబంధిత లబ్ధిదారుల కుటుంబాలకే చెందాలని అభిప్రాయపడ్డారు. కుటుంబ అవసరాల రీత్యా అమ్ముకోవడం జరిగిందన్నారు. ఆ తరహా భూములను 84,706 మంది కొనుగోలు చేశారని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం వారికి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పారు. అసైన్డ్ భూములు కొనుగోలు చేసిన వారు అర్హులా ? అన్నది విచారించకుండా పట్టాలివ్వబోతున్నారని వివరించారు.

ప్రస్తుత నిబంధనలతోనే అధ్యాపక పోస్టుల భర్తీ!

- ప్రభుత్వానికి ఉన్నత విద్యామండలి లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని విశ్వవిద్యాల యాల్లో ప్రకటించిన 1,061 అధ్యాపక పోస్టులను ప్రస్తుతం అమల్లో ఉన్న యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనల ప్రకారమే భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి (టీఎస్‌సీహెచ్ఈ) స్పష్టం చేసింది. ఈ నిబంధనల ప్రకారమే అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్టు తెలిసింది. ప్రస్తుతం యూజీసీ నిబంధనల ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు దరఖాస్తు చేయాలంటే యూజీసీ నెట్, స్లెట్, సెట్, పీహెచ్‌డీ తప్పనిసరిగా ఉండడంతోపాటు 2011కు ముందు పీహెచ్‌డీ ప్రవేశం పొందిన వారూ అర్హులే. ఈ నిబంధనలకు అనుగుణంగానే అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయొచ్చని ప్రభుత్వానికి సూచించినట్టు సమాచారం. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు దరఖాస్తు చేయాలంటే పీహెచ్‌డీ పూర్తి చేసిన వారే అర్హులు అన్న నిబంధన 2020-21 విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి తేవాలని యూజీసీ భావిస్తున్న విషయం తెలిసిందే.

నేడు వీసీలతో కడియం భేటీ

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపకులపతులు (వీసీ)తో ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి బుధవారం భేటీ కానున్నారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా) కార్యాలయంలో ఈ సమావేశం జరగనున్నది. రాష్ట్రంలోని 11 విశ్వవిద్యాలయాల వీసీలు, రిజిస్ట్రార్లు, విద్యాశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ తుమ్మల పాపిరెడ్డి, వైస్ చైర్మెన్లు ఆర్ లింబాద్రి, వి వెంకటరమణ, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు తదితరులు హాజరవుతున్నారు. ఈ సమావేశంలో అధ్యాపక పోస్టు భర్తీ ప్రక్రియ, చేపడుతున్న చర్యలు, నిధుల విడుదల, అభివృద్ధి కార్యక్రమాలు, పరీక్షలు, మౌలిక వసతులు, డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రవేశాల ప్రక్రియ, ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలు, పీజీ ఆన్‌లైన్ సెట్ వంటి అంశాలపై చర్చ జరగనుంది. గతంలో గవర్నర్ నరసింహన్ సూచనల అమలుపైనా కడియం శ్రీహరి సమీక్ష జరిపే అవకాశముంది.

గీతంను సందర్శించిన పారిస్ డీన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫ్రాన్స్‌లోని రూయి అలెగ్జాండ్రె పరోడిలో ఉన్న ద అమెరికన్ బిజినెస్ స్కూల్ ఆఫ్ పారిస్ డీన్ ప్రొఫెసర్ ఫడే ఫడెల్ మంగళవారం హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. బిజినెస్, మేనేజ్‌మెంట్ కోర్సులను గీతం స్కూల్‌తో కలిసి నిర్వహించేందుకు గల సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఆయన వచ్చారు. నాలుగు వారాల నుంచి రెండేండ్ల వ్యవధి గల టెక్నికల్ మేనేజ్‌మెంట్, మేనేజ్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇంటర్నేషనల్ బిజినెస్ వంటి కోర్సులను పారిస్ అమెరికన్ బీ-స్కూల్ నిర్వహిస్తున్నది. ఈ రెండు బీ-స్కూళ్ల మధ్య అవగాహన కుదిరితే గీతం బీ-స్కూల్ విద్యార్థులు నెల లేదా రెండు నెలల వేసవి శిక్షణా కోర్సులను అమెరికన్ బీ-స్కూల్ చేసేందుకు వెసులుబాటు కలుగుతుంది. అక్కడే విద్యను కొనసాగించాలనుకునే విద్యార్థులు ఏడాది లేదా రెండేండ్ల నిడివి గల కోర్సులు, ప్రాజెక్టు వర్కులనూ పూర్తి చేసుకునే అవకాశముంటుందని గీతం అదనపు ఉపకులపతి ఎన్ శివప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ బిజినెస్ స్కూల్ డీన్ అండ్ డైరెక్టర్ వై లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోసమే ప్రత్యామ్నాయ పార్టీ

- మార్చి 10న ట్యాంక్‌బండ్‌పై ఊరేగింపు : టీజేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరామ్

నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్రంలో మార్పుకోసమే ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీని నెల వ్యవధిలో నిర్మించబోతున్నట్టు టీజేఏసీ చైర్మెన్, ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట పట్టణంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగేండ్ల పాలనలో ఉద్యమ ఆకాంక్షను టీఆర్ఎస్ నాయకులు మరిచారని విమర్శించారు. కాంట్రాక్టర్లకు పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడుతాయని, నీళ్లు, నిధులు, నియామకాలు దక్కుతాయని భావించిన వారికి నిరాశే మిగిలిందన్నారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తితో తెలంగాణ ఆకాంక్ష సాధన కోసం మార్చి 10న ట్యాంక్‌బండ్‌పై ఆటాపాటా తదుపరి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని వివరించారు. రోజురోజుకీ నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాల్చుతోందన్నారు. అత్యధిక నిరుద్యోగులున్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడో స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

టెన్త్ పరీక్షల్లో నిమిషం నిబంధన వద్దు

- కడియం శ్రీహరికి పీఆర్‌టీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షల్లో నిమిషం నిబంధన పెట్టవద్దని పీఆర్‌టీయూటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. డిప్యూటీసీఎం కడియం శ్రీహరిని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి సరోత్తంరెడ్డి, జి చెన్నకేశవరెడ్డి మంగళవారం కలిసి వినతిపత్రం అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యం సరిగా లేదనీ, పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందనీ, ఈ నేపథ్యంలో గతంలో ఉన్నట్టుగానే 30నిమిషాల వరకూ అనుమతించాలనే నిబంధన కొనసాగించాలని కోరారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే సిబ్బందికి రెమ్యూనరేషన్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఎస్‌సీ స్పాట్ కేంద్రాలను కొత్త జిల్లాల్లోనూ ఏర్పాటు చేయాలనీ, స్కూల్ అసిస్టెంట్లకు పరీక్షల

నిమిషం నిబంధన వద్దు:టీపీటీఎఫ్

పదో తరగతి పరీక్షల్లో నిమిషం నిబంధన ఆలోచన మానుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ నిబంధనతో విద్యార్థులు నష్టపోయే అవకాశముందని చెప్పారు. ఈ మేరకు ఆ సంఘం ప్రతినిధులు మంగళవారం పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జి కిషన్ కలిశారు. అయితే నిమిషం నిబంధన పెట్టడం లేదని కమిషనర్ చెప్పినట్టు శ్రీనివాస్ తెలిపారు.

బీజేపీవి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు : కర్నె



హైదరాబాద్: బీజేపీపై టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నెప్రభాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీజేపీ నేతలు బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ కాదు.. భారతీయ ఝటా పార్టీ అని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతల మాటలు హామీలకు ఎగనామం పెట్టేలా ఉన్నాయని కర్నె ప్రభాకర్ అన్నారు. చిత్తశుద్ధి ఉంటే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాలు ఒక్క రూపాయి కడ్తే.. కేంద్రం 42పైసలే ఇస్తున్నదన్నారు. అచ్చే దిన్ పోయి.. సచ్చే దిన్ వచ్చిందన్నారు.

నవచిత్రం

ఎప్పటికీ ఆ మాట తప్పలేదు



మహేష్

మహేష్‌బాబు, కొరటాల శివ కాంబినేషన్‌లో శ్రీమతి డి.పార్వతి సమర్పణలో డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దానయ్య డి.వి.వి. నిర్మిస్తున్న చిత్రం 'భరత్ అనే నేను'. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే, 'విజన్ ఆఫ్ భరత్' పేరుతో మార్చి 6న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ చిత్రంలో ముఖ్యమంత్రిగా మహేష్ కనిపిస్తారు. టీజర్‌లోని విశేషాల్లోకి వెళ్తే.. మహేష్ వాయిస్ ఓవర్‌తో ఈ టీజర్ మొదలవుతుంది. "చిన్నప్పుడు మా అమ్మ నాకో మాట చెప్పింది. 'ఒకసారి ప్రామిస్ చేసి, ఆ మాట తప్పితే యు ఆర్ నాట్ కాల్డ్ ఎ మ్యాన్' అని. ఎప్పటికీ ఆ మాట తప్పలేదు, మర్చిపోలేదు. నా జీవితంలోనే అతి పెద్ద ప్రామిస్ చెయ్యాల్సిన రోజు ఒకటొచ్చింది. పెద్దదే కాదు, కష్టమైంది కూడా. కానీ, ఎంత కష్టమైనా ఆ మాట కూడా తప్పలేదు. బికాజ్ ఐ యామ్ ఎ మ్యాన్. వియ్ ఆర్ లివింగ్ ఇన్ ఎ సొసైటీ. ప్రతి ఒక్కళ్ళకీ భయం, బాధ్యత ఉండాలి... ప్రామిస్" అంటూ మహేష్ ఎమోషనల్‌గా చెప్పే డైలాగ్‌తో టీజర్ ముగుస్తుంది. ఈ టీజర్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఉన్న అంచనాలు భారీగా పెరిగాయి. సూపర్‌స్టార్ మహేష్, కొరటాల శివ కాంబినేషన్‌లో వచ్చిన 'శ్రీమంతుడు' తరహాలోనే ఈ సినిమాలో కూడా మంచి సందేశం ఉండబోతోందని టీజర్ చెప్పకనే చెప్పేసింది.



ఎన్.వి.ప్రసాద్, నిరవ్‌షా, విజయ్, సాయిపల్లవి, వెరోనికా, శానం నాగ అశోక్‌కుమార్, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, కిరణ్

తల్లీబిడ్డల అనుబంధం, తపనే కణం

నాగశౌర్య, సాయిపల్లవి జంటగా ఎన్.వి.ఆర్. సినిమా సమర్పణలో లైకా ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కణం'. శ్యాం సి.ఎస్. సంగీత సారధ్యం వహించారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక సోమవారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ 'కణం' ఆడియో సీడిలను రిలీజ్ చేసి తొలి సీడిని సాయిపల్లవికి అందించారు.

ఈ సందర్భంగా ఎన్.వి.ప్రసాద్ మాట్లాడుతూ,"కణం' సినిమాను తెలుగులో మా ఎన్.వి.ఆర్. సినిమా బ్యానర్‌పై విడుదల చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. నాగశౌర్య, సాయిపల్లవి ఇద్దరూ హ్యాట్రిక్ సక్సెస్‌లను ఈ సినిమాతో సాధించాలని కోరుకుంటున్నాను. 'విక్రమ్ వేద' సినిమాకు సంగీతం అందించిన శ్యామ్ సి.ఎస్ ఈ సినిమాకు అద్భుతమైన సంగీతాన్ని అందించాడు. ఈ సినిమాతో అతనికి గొప్ప సంగీత దర్శకుడిగా పేరు వస్తుంది. రజనీకాంత్ '2.0'కి కెమెరా వర్క్ అందించిన నిరవ్‌షాగారు ప్రతి విజువల్‌ను గొప్పగా పిక్చరైజ్ చేశారు. సినిమాలో వెరోనికా అనే చిన్న పాప అద్భుతమైన పాత్రలో నటించింది. డైరెక్టర్ విజయ్ ఓ మంచి ఉద్దేశంతో ఈ సినిమాను తీశారు. ఆ ఉద్దేశం నేరవేరాలని కోరుకుంటున్నాను. సినిమాను ఇంత గ్రాండియర్‌గా, యాక్షన్ పార్ట్ ఉన్నప్పటికీ పక్కా ప్రణాళికతో 37 రోజుల్లో పూర్తి చేయడమంటే చిన్న విషయం కాదు. సినిమాలో నటించిన నటీనటులు, పని చేసిన సాంకేతిక నిపుణులందరూ కలిసి గొప్ప సినిమాను తెరకెక్కించారు. ఇంత మంచి సినిమాను తెలుగులో విడుదల చేసే అవకాశం ఇచ్చిన లైకా సంస్థ ప్రతినిధులు సుభాష్ కరణ్, కరుణా కరణ్, రాజ మహాలింగంలకు థాంక్స్' అని అన్నారు. "తల్లికి, బిడ్డకు మధ్య ఉన్న అనుబంధం, తపనే ఈ సినిమా కథ. సినిమాకు ఎమోషనల్‌గా కనెక్ట్ అయి చేశాను. సినిమాలో నటించడం వల్ల వెరోనికాతో మంచి అనుబంధం ఏర్పడింది. సినిమాను చూసిన ప్రేక్షకులు ఆనందంగా, మంచి ఫీలింగ్‌తో ఇంటికి వెళ్లాలనే ఆలోచనతో దర్శకుడు విజయ్ సినిమాను చక్కగా తెరకెక్కించారు. నాగశౌర్య బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చారు. 'ఫిదా', 'ఎంసిఎ' సినిమాలను ప్రేక్షకులు ఎలాగైతే ఆదరించారో ఈ సినిమాను కూడా అలాగే ఆదరిస్తారనే నమ్మకముంది. ఇలాంటి కథను నమ్మి సినిమాను నిర్మించిన లైకా ప్రొడక్షన్స్‌కు కృతజ్ఞతలు' అని సాయిపల్లవి చెప్పారు.

చిత్ర దర్శకుడు విజయ్ మాట్లాడుతూ, "మంచి సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. 'కరు' సినిమానే తెలుగులో కణంగా విడుదల చేస్తున్నాం. తెలుగు, తమిళంలో సినిమాను తెరకెక్కించాం. ఎన్.వి.ప్రసాద్‌గారు ఎంతో ప్యాషనేట్‌గా సినిమాను విడుదల చేయడానికి ముందుకొచ్చారు. సాయిపల్లవి, వెరోనికా, నాగశౌర్యలు అద్భుతంగా నటించారు' అని చెప్పారు. ఈ వేడుకలో జెమిని కిరణ్, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, శానం నాగ అశోక్‌కుమార్, కెమెరా మెన్ నిరవ్‌షా తదితరులు పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

ఆ సినిమాతో పోల్చవద్దు..



మల్కాపురం శివకుమార్

'అర్జున్‌రెడ్డి' తర్వాత విజయ్ దేవరకొండ తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. అతి తక్కువ టైమ్‌లోనే యూత్ ఐకాన్‌గా మారిపోయాడు. ఆయన నటించిన తాజా చిత్రంలోని పాత్ర చిత్రణ కూడా చాలా వైవిధ్యంగా ఉంటుంది. ఈ సినిమాను 'అర్జున్‌రెడ్డి'తో పోల్చవద్దు' అని నిర్మాత మల్కాపురం శివకుమార్ తెలిపారు. విజయ్‌దేవర కొండ కథానాయకుడిగా శ్రీధర్ మర్రి స్వీయ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఏ మంత్రం వేసావె'. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మల్కాపురం శివకుమార్ సమర్పిస్తున్న ఈచిత్రం ఈనెల 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మల్కాపురం శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ,' ఈతరం మనోభావాల్ని ప్రతిబింబించే రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఇది. థ్రిల్లర్ అంశాల సమాహారంగా ఆద్యంతం ఆసక్తికరంగా ఉంటుంది. ప్రతి యువకుడికి ఏదో ఒక బలహీనత ఉంటుంది. ఈ సినిమాలో కథానాయకుడికి కంప్యూటర్ గేమ్స్ అంటే చాలా ఇష్టం. అవే సర్వస్వంగా స్పెండ్ చేస్తుంటాడు. ఇటువంటి తరుణంలో ఓ అమ్మాయి పరిచయం అతని జీవిత గమనాన్ని ఎలా మార్చేసింది?, అతడు ఎలాంటి ప్రయోజకుడయ్యాడు అనేదే ఈచిత్ర ఇతివృత్తం. 'పెళ్ళి చూపులు', 'అర్జున్‌రెడ్డి' చిత్రాలతో విజయ్‌దేవర కొండ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ చిత్రంలోని అతని పాత్ర చిత్రణ నవ్యపంథాలో ఉంటుంది. చిత్ర ట్రైలర్స్, పాటలకు అద్భుతమైన స్పందన లభించింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 1000 థియేటర్లలో ఈ చిత్రాన్ని భారీస్థాయిలో విడుదల చేయబోతున్నాం. 'అర్జున్‌రెడ్డి' వంటి సంచలన విజయం సాధించిన చిత్రం తర్వాత విడుదలవుతున్న చిత్రం కాబట్టి భారీ అంచనాలు ఉండటం సహజం. అయితే ఈ సినిమాను ఆ సినిమాతో పోల్చవద్దు. ప్రస్తుతం మా బ్యానర్‌లో 'ద్రోణ' దర్శకుడు కుమార్‌తో ఓ సినిమా, రవిచంద్ర దర్శకత్వంలో మరో సినిమా, కన్నడ దర్శకుడు రఘురాజ్ దర్శకత్వంలో ఓ కథానాయిక ప్రాధాన్యం ఉన్న చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నిర్మిస్తున్నాను. కెరీర్ పరంగా నాకెంతో సంతృప్తినిచ్చిన 'సూర్య వర్సెస్ సూర్య' చిత్రాన్ని బాలీవుడ్‌లో ఓ అగ్రహీరోతో నిర్మించబోతున్నాను. ప్రతిభావంతులైన ఔత్సాహికుల్ని ప్రోత్సహిస్తూ సృజనాత్మక కథాంశాల్ని ప్రేక్షకులకు అందించాలన్నదే నిర్మాతగా నా లక్ష్యం' అని చెప్పారు.



శర్వానంద్

పడి పడి లేచే శర్వా మనసు..

శర్వానంద్, సాయిపల్లవి జంటగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పడి పడి లేచే మనసు'. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరా సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి, ప్రసాద్ చుక్కపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శర్వానంద్ బర్త్‌డేని పురస్కరించుకుని ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, 'ఇదొక డిఫరెంట్, క్రియేటివ్ లవ్‌స్టోరీ. మా కథానాయకుడు శర్వానంద్ బర్త్‌డే సందర్భంగా మా సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయటం చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతం కోల్‌కతాలో శర్వానంద్, సాయిపల్లవి, మురళీశర్మ కాంబినేషన్‌లో కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాం. వెంకట్ మాస్టర్ నేతృత్వంలో కొన్ని యాక్షన్ సీన్స్‌ను కూడా ఈ షెడ్యూల్‌లో షూట్ చేస్తాం. విశాల్ చంద్రశేఖర్ సంగీతం, జయకృష్ణ ఫొటోగ్రఫీ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయి. టైటిల్‌కి, ఫస్ట్‌లుక్‌కి మంచి రెస్పాన్స్ రావడం మరింత సంతోషంగా ఉంది' అని చెప్పారు. ప్రియారామన్, వెన్నెలకిషోర్, కళ్యాణి నటరాజన్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : చంద్రశేఖర్ రావిపాటి.



తమన్నా

అది నిజం కాదు..



నిఖిల్

నిఖిల్ నటించిన తాజా చిత్రం 'కిరాక్ పార్టీ'. శరన్ కొప్పిశెట్టి దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం ఈనెల 16న విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం నిఖిల్ మీడియాతో మాట్లాడుతూ,'ఇది నా 15వ సినిమా. సినిమా విడుదలవుతున్న ప్రతీసారి నాలో కొంత కంగారు మొదలవుతుంది. ప్రతి సినిమా విడుదలను తొలిసినిమా విడుదలగా భావిస్తాను. 'హ్యాపీడేస్' తర్వాత నేను చేసిన ఫుల్‌లెంగ్త్ కాలేజ్ బ్యాక్‌డ్రాప్ ఉన్న చిత్రమిది. విద్యార్థి నాయకుడిగా ఓ సాధారణ స్టూడెంట్ ఎలా ఎదిగాడు అనే దానితోపాటు కాలేజీలో అమ్మాయిలపై చేసే కామెంట్స్ భవిష్యత్‌లో వారిపై ఎటువంటి చెడు ప్రభావాన్ని చూపుతాయనే విషయాన్ని ఈ కథలో చెబుతున్నాం. గత చిత్రాల్లో నేను నటించిన పాత్రలతో పోల్చితే ఈచిత్రంలో పోషించిన పాత్ర నా కెరీర్‌లోనే ది బెస్ట్‌గా నిలుస్తుంది. అంతేకాదు కెరీర్ పరంగా నాకెంతో హెల్ప్ చేసే ప్రాజెక్ట్ ఇది. షూటింగ్ టైమ్‌లో దర్శకుడికి, నిర్మాతకి మధ్య గొడవలొచ్చాయని, దీంతో నిర్మాతే దర్శకత్వం కూడా వహించాడనే పుకార్లు వచ్చాయి. అవి నిజం కాదు. ఈ చిత్రానికి నా స్నేహితులైన చందూ మొండేటి, సుధీర్‌వర్మలు కథ, సంభాషణలు అందించడం చాలా ఆనందంగా ఉంది. వీరిద్దరూ నాతోపాటు దర్శకుడు శరన్‌కి కూడా మంచి మిత్రులు. వారు అందించిన సపోర్ట్‌తో సినిమా అవుట్‌పుట్ చాలా బాగా వచ్చింది' అని చెప్పారు.

ఏ కథానాయిక సంతోషంగా లేదు..

'హీరోయిన్ కదా.. వచ్చే డబ్బు, పేరుతో చాలా హ్యాపీగా ఉంటుందని అందరూ అనుకుంటుంటారు. కాని ఏ కథానాయిక సంతోషంగా ఉండలేదు. తీవ్రమైన ఒత్తిడి, బిజీ షెడ్యూల్స్‌తో జీవితంలో ఎక్కువ భాగం షూటింగ్స్‌లోనే గడుపుతాం. ఇటువంటి సమయంలో మేం పడే బాధ వర్ణనాతీతం' అని ఆవేదన వ్యక్తం చేస్తోంది తమన్నా. ఇటీవల ఓ తమిళ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కథానాయికల కష్టాల గురించి తమన్నా ఏకరువు పెట్టింది. 'గత పదిహేనేండ్లుగా నేను విరామం లేకుండా పని చేస్తున్నాను. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే నాకు నచ్చింది నేను తినలేకపోతున్నాను. నేను అనుకున్నట్టు నేను ఉండలేను. ఎందుకంటే హీరోయిన్ అనగానే నాజుగ్గా, అందంగా కనిపించాలి. దీని కోసం ఇష్టమైన తిండిని మానుకోవాలి. కష్టమైనా సరే వర్కౌట్స్ చేయాలి. దీంతోపాటు అందరిలా సరదాగా బయట తిరగలేం. ఇలా ఒకటి కాదు..చెప్పుకుంటూ పోతే చాలా కారణాలు మమ్మల్ని సంతోషానికి దూరం చేస్తున్నాయి. హీరోయిన్ అనగానే ఎంత గర్వపడతామో.. అదే స్థాయిలో బాధ కూడా పడతాం' అని తమన్నా చెప్పింది. తమన్నా ప్రస్తుతం కళ్యాణ్‌రామ్ సరసన 'నా నువ్వే', సందీప్ కిషన్‌కి జోడీగా ఓ చిత్రంతోపాటు 'క్వీన్' తెలుగు రీమేక్‌లోనూ నటిస్తోంది.



మేజర్ రవి, మోహన్‌లాల్, ఎ.ఎన్.బాలాజీ

యుద్ధభూమి మరో మన్యంపులి

మోహన్‌లాల్, అల్లు శిరీష్ ప్రధాన పాత్రధారులుగా మేజర్ రవి దర్శకత్వంలో మలయాళంలో రూపొంది ఘన విజయం సాధించిన '1971 బియాండ్ బోర్డర్స్' చిత్రాన్ని 'యుద్ధభూమి' పేరుతో జాష్ రాజ్ ప్రొడక్షన్స్, శ్రీలక్ష్మి జ్యోతి క్రియేషన్స్ పతాకాలపై ఎ.ఎన్.బాలాజీ తెలుగులో విడుదల చేస్తున్నారు. కేరళలో ఈ చిత్ర ట్రైలర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ, 'మేజర్ రవి ఆర్మీలో పనిచేయడంతో పది సినిమాలు ఆర్మీ నేపథ్యంతోనే తీశారు. అందులో ఐదు నాతోనే రూపొందించడం విశేషం. ఈ సినిమా కూడా ఆర్మీ బ్యాక్‌డ్రాప్‌లోనే ఉంటుంది. నాకు నటుడిగా చాలా సంతృప్తినిచ్చిన చిత్రమిది. సహజత్వానికి దగ్గరగా ఉండేలా ఒరిజినల్ బార్డర్‌లో చిత్రీకరించాం. అల్లు శిరీష్ చాలా బాగా నటించారు. ఆయనతో నటించడం హ్యాపీగా ఉంది. తెలుగులో 'మన్యంపులి'ని ఆదరించినట్టుగానే ఈ సినిమాను ఆదరించాలని కోరుకుంటున్నా' అని అన్నారు. 'ఈ సినిమా మలయాళంలో నాకు మంచి పేరు తెచ్చిపెట్టింది. 1971లో ఇండో పాక్ బార్డర్‌లో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా ఎమోషనల్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాను. బార్డర్‌లో ఇరువైపుల సైనికుల భావోద్వేగాలు, బాధలు, బాధ్యతల గురించి ఒక ఎమోషనల్ డ్రామాతో సినిమా తీశాం. ఇందులో మోహన్‌లాల్ మేజర్‌గా, అల్లు శిరీష్ సోల్జర్‌గా నటించారు. ఇరువురు తమ పాత్రలకు న్యాయం చేశారు. ఈ సినిమాను తెలుగులో బాలాజీ విడుదల చేయడం ఆనందంగా ఉంది' అని దర్శకుడు మేజర్ రవి చెప్పారు. నిర్మాత బాలాజీ చెబుతూ, 'ప్రస్తుతం చిత్ర అనువాద కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. ఈ చిత్ర తెలుగు ట్రైలర్‌ను మోహన్‌లాల్‌గారు విడుదల చేయడం హ్యాపీగా ఉంది. త్వరలో హైదరాబాద్‌లో గ్రాండ్‌గా చేయనున్న ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు మోహన్‌లాల్, అల్లు శిరీష్, దర్శకుడు మేజర్ రవితోపాటు తెలుగు సినీ ప్రముఖులంతా హాజరవుతారు' అని చెప్పారు.

హమ్మయ్య దొరికింది..



ఫ్రాన్సెస్ మెక్ డోర్మండ్

నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరైనా సరే తమ జీవితంలో ఒక్కసారైనా ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డును దక్కించుకోవాలని కలలు కంటుంటారు. ఆ కలను సాకారం చేసుకునే దిశగా అహర్నిశలు కష్టపడతారు. అంతగా గొప్పగా భావించే ఆస్కార్ అవార్డును అదే వేడుకలో ఎవరైన దొంగిలిస్తే ఎలా ఉంటుంది.. ఊహించడానికి ఆశ్చర్యంగానే అనిపిస్తున్నా ఇలాంటిది నిజంగానే జరిగింది. సోమవారం అట్టహాసంగా జరిగిన 90వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తమనటిగా ఆస్కార్ అవార్డు అందుకున్న ఫ్రాన్సెస్ మెక్ డోర్మండ్ (త్రీ బిల్‌బోర్డ్స్ ఔట్‌సైడ్ ఎబ్బింగ్, మిస్సోరి) ఆనందం క్షణాల్లో ఆవిరైపోయింది. ఎందుకంటే ఆమె అవార్డును టెర్రీ బ్రయాంట్ అనే వ్యక్తి దొంగిలించాడు. ఈ దొంగతనం కోసం అతను టిక్కెట్ కొని మరీ ఈ వేడుకకు రావడం విశేషం. ఎంతో కష్టపడి గెల్చుకున్న అవార్డు చోరీకి గురైందని తెలుసుకున్న ఫ్రాన్సెస్ భోరున విలపించింది. కొంత సేపటి తర్వాత లాస్ ఏంజిల్స్ పోలీసులు దొంగను పట్టుకుని, అవార్డును ఫ్రాన్సెస్‌కు అప్పగించడంతో కథ సుఖాంతమైంది.

నయా చిత్రం షురూ..

అల్లరి నరేష్ హీరోగా ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర్ ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఏటీవి సమర్పణలో రామబ్రహ్మం సుంకర సమర్పిస్తున్న ఈ చిత్రానికి పి.వి.గిరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ తాజా సినిమా పూజా కార్యక్రమాలు ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్ర బృందం తెలియజేస్తూ, 'అల్లరి నరేష్, అనిల్ సుంకర కాంబినేషన్‌లో గతంలో 'ఆహా నా పెళ్లంట', 'యాక్షన్ త్రీడి', 'జేమ్స్‌బాండ్' వంటి చిత్రాలు వచ్చి మంచి విజయం సాధించాయి. హ్యాట్రిక్ హిట్స్ అనంతరం ఈ కాంబినేషన్‌లో వస్తున్న నాల్గవ చిత్రమిది' అని చెప్పింది.



అల్లరి నరేష్

షమ్మి ఆంటీ ఇకలేరు..



షమ్మీ

అలనాటి బాలీవుడ్ నటి షమ్మీ (89) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ సందీప్ ఖోస్లా తన ట్విట్టర్ ఎకౌంట్ ద్వారా అభిమానులకు తెలిపారు. బాలీవుడ్‌లో షమ్మిని అందరూ షమ్మి ఆంటీగా పిలుస్తారు. 18 ఏండ్ల వయసులో చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టిన షమ్మి కథానాయికగా నటించిన తొలి చిత్రం 'మల్హార్'. ఆ తర్వాత 'దిల్ అప్‌నా ఔర్ ప్రీత్ పరాయ్', 'హాఫ్ టిక్కెట్', 'హలాకు', 'సమాజ్ కో బదల్ దాలో', 'ఖుదా గవా', 'కూలీ నెం.1', 'గోపీకిషన్', 'హమ్ సాథ్ సాథ్ హై', 'ద ట్రైన్', 'ఆంచల్', 'కుద్రాత్', 'రెడ్ రోస్', 'ఆవారా బాప్', 'స్వర్గ్' వంటి తదితర చిత్రాలతో ప్రేక్షకుల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్నారు. 1949 నుంచి 1969 వరకు, ఆ తర్వాత 1980–2002 వరకు దాదాపు 200 చిత్రాలకు పైగా నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. భిన్న పాత్రలతో వెండితెర ప్రేక్షకులనే కాకుండా 'దేఖ్ భాయ్ దేఖ్', 'జబ్బాన్ సంభాల్ కే', 'శ్రీమాన్ శ్రీమతి', 'కభీ యే కభీ వో', 'ఫిల్మీ చక్కర్' వంటి సీరియల్స్‌తో బుల్లి తెర ప్రేక్షకుల్ని సైతం అలరించారు.

చేతులు చాచి.. యుగములు వేచి..



డి.వెంకటేష్, యం.యం.శ్రీలేఖ

అంజలి, ఆండ్రియా, వసంత్ రవి ప్రధాన పాత్రల్లో రామ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తారామణి'. ఈ చిత్రం తమిళంలో విడుదలై ఘనవిజయం సాధించింది. ఈ చిత్రాన్ని అదే పేరుతో జె.ఎస్.కె. ఫిలిం కార్పొరేషన్ సమర్పణలో డి.వి. సినీ క్రియేషన్స్ పతాకంపై డి.వెంకటేష్ తెలుగులో అందిస్తున్నారు. 'చేతులు చాచి.. యుగములు వేచి, నీకై ఎదురుచూస్తుంటాలే..' అంటూ సాగే మొదటి పాటను సంగీత దర్శకురాలు యం.యం.శ్రీలేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 'ఈ చిత్రంలోని తొలి పాటను విడుదల చేయడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమా గురించి నేను ముందే విన్నాను. తమిళంలో సక్సెస్‌ఫుల్‌గా రన్ అయిన సినిమా. ఇది నార్మల్ మూవీ కాదు. కరెంట్ ఎఫైర్స్‌తో ఉండే సినిమా ఇది. అన్ని ఎలిమెంట్స్ ఉంటూనే మహిళలకు బాగా కనెక్ట్ అయ్యే చిత్రం. ఎందుకంటే నేను కూడా ఈ సినిమా చూశాను. బాగా కనెక్ట్ అయ్యాను. మహిళలు ఎలా కష్టపడుతున్నారు?, ఫ్యామిలీ ప్రాబ్లమ్స్‌ని ఎలా ఫేస్ చేస్తున్నారు?, వాటిని ఎలా అధిగమిస్తున్నారు అనేది ఈ సినిమాలో చూపించారు. వీటితోపాటు లవ్, ఎమోషన్.. ఇలా అన్నీ కలిసి ఉన్న సినిమా. యువన్ శంకర్‌రాజా పాటలంటే ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వండర్‌ఫుల్ సాంగ్స్. డైరెక్టర్ రామ్ చాలా బాగా సినిమాని తీశారు. తెలుగులో రిలీజ్ చేస్తున్న వెంకటేష్‌గారికి ఈ సినిమా మంచి పేరుతోపాటు మంచి లాభాలు కూడా తెచ్చిపెట్టాలి. అలాగే ఆయన తెలుగులో స్ట్రయిట్ సినిమాలను కూడా నిర్మించి అభిరుచిగల నిర్మాతగా గుర్తింపు పొందాలి' అని చెప్పారు. నిర్మాత డి.వెంకటేశ్ మాట్లాడుతూ, 'శ్రీలేఖగారు ఫస్ట్ సాంగ్‌ని రిలీజ్ చేశారు. సినిమా గురించి కూడా చాలా బాగా చెప్పారు. ఇది ఖచ్చితంగా మహిళా ప్రేక్షకులకు బాగా రీచ్ అవుతుందను కుంటున్నాను. అందుకే శ్రీలేఖగారితో ఈ పాటను రిలీజ్ చేయించాం. తమిళంలో ఏడెనిమిది వారాలు ఆడి మంచి కలెక్షన్స్ రాబట్టిన సినిమా ఇది. అక్కడి ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈ సినిమా తెలుగులో అంతకంటే పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు

నినాదాల హోరు...



- రెండోరోజూ పార్లమెంట్ స్తంభన
- రిజర్వేషన్ కోటా పెంపునకు టీఆర్ఎస్ పట్టు
- 'హోదా'కు ఏపీ ఎంపీల సమరం
- మరాఠీ భాషకు 'శాస్త్రీయహోదా'కు శివసేన డిమాండ్
- పీఎన్‌బీ స్కాంపై ప్రధాని మౌనం వీడాలి : కాంగ్రెస్ ధర్నా

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

పార్లమెంట్ ఉభయసభలు నినాదాలతో హోరెత్తుతున్నాయి. పీఎన్‌బీ స్కాం నుంచి మొదలు ఆయా రాష్ట్రాల హక్కుల వరకు వివిధ పార్టీల ఎంపీలు నిరసనగళం విప్పుతున్నారు. ఫలితంగా ఉభయసభలు వరుసగా రెండోరోజూ స్తంభించిపోయాయి. రిజర్వేషన్ కోటా కోసం టీఆర్ఎస్, ప్రత్యేక హోదా కోసం టీడీపీ-వైసీపీ, కావేరి నదీ జలాల నిర్వహణ బోర్డు కోసం తమిళనాడు, పీఎన్‌బీ స్కాంపై వామపక్షాలు, కాంగ్రెస్ ఇలా విపక్షాలన్నీ ఆందోళన బాట పట్టాయి. అదనంగా ఒకప్పటి ఎన్డీయే సర్కారు మిత్రపక్షం శివసేన సైతం నిరసన బాట పట్టింది. మరాఠీ భాషకు 'శాస్త్రీయహోదా' కల్పించాలంటూ ఆ పార్టీ ఎంపీలు వెల్ ఆందోళనకు దిగారు. దీంతో ఏం చేయాలో పాలుపోక మోడీ సర్కారు ఉక్కిరిబిక్కిరవుతోంది. పీఎన్‌బీ స్కాంపై కాంగ్రెస్ పార్టీని దోషిగా నిల్చోపెట్టాలన్న వ్యూహంలో ఉన్న బీజేపీ... ప్రాంతీయ పార్టీలు లేవనెత్తుతున్న అంశాలకు మాత్రం ఏం సమాధానం చెప్పాలో తెలియని అయోమయ స్థితిలో ఉంది. దీంతో వరుసగా రెండోరోజూ పార్లమెంట్ ఉభయసభలు ఎలాంటి సభాకార్యక్రమాలు నిర్వహించకుండానే బుధవారానికి వాయిదా పడ్డాయి. అంతకముందు పీఎన్‌బీ స్కాంపై ప్రధాని మౌనం వీడాలంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో ఆ పార్టీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టింది.

యూపీఏ అవకతవకలపై చర్చించాలి : పార్లమెంట్ వ్యవహారాల మంత్రి అనంతకుమార్

యూపీఏ హయాంలో బ్యాంకింగ్ రంగంలో చోటుచేసుకున్న అవతవకలపై చర్చ జరగాలని పార్లమెంట్ వ్యవహారాల మంత్రి అనంత్‌కుమార్ లోక్‌సభలో అన్నారు. వాయిదా అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం ప్రారంభమైన తరువాత ఆందోళన చేస్తున్న ఎంపీలను ఉద్దేశించి అనంతకుమార్ మాట్లాడారు. 'యూపీఏ హయాంలో చోటుచేసుకున్న అవకతవకలు, అక్రమాలపై కూడా చర్చ జరగాలి. వాటిపై సమాధానం చెప్పేందుకు మోడీ సర్కారు సిద్ధంగా ఉంది' అని అన్నారు. బ్యాంకింగ్‌లో అక్రమాలు దశాబ్దంన్నర కాలానికి పైగా చోటుచేసుకుంటున్నాయని అన్నారు. 'గతకొన్ని సంవత్సరాలు'గా చోటుచేసుకున్న అక్రమాలపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకురావడం లేదని ఆయన ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత ఖర్గే మాట్లాడుతూ... రూల్ 52 ప్రకారం చర్చకు అనుమతించాలని, తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అయితే విపక్ష పార్టీల ఎంపీల నినాదాలతో సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. అంతకముందు ఉదయం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే టీఆర్ఎస్, టీడీపీ, అన్నాడీఎంకే, శివసేన, సీపీఐ(ఎం), కాంగ్రెస్ పార్టీల ఎంపీలు తమ డిమాండ్లతో నినదిస్తూ వెల్‌లోకి దూసుకొచ్చారు. ఫలితంగా నిమిషాల వ్యవధిలోనే స్పీకర్ సుమిత్రా మహాజన్ సభను 12 గంటలకు వాయిదా వేశారు.

ఇది బజారు కాదు... : రాజ్యసభ ఎంపీలనుద్దేశించి చైర్మెన్ వెంకయ్యనాయుడు

ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు కావేరీ నిర్వహణ బోర్డు, పీఎన్‌బీ స్కాంపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాజ్యసభలో ఆందోళన కొనసాగించిన ఎంపీలపై చైర్మెన్ వెంకయ్యనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నినాదాలు చేయొద్దని, ప్లకార్డులు ప్రదర్శించొద్దని 'ఇది బజారు కాదు.. పార్లమెంట్' అని వ్యాఖ్యానించారు. పెద్దల సభలో ఆందోళన చేస్తూ తమని తామే కించపరుచుకుంటున్నామని అన్నారు. అయితే ఎంపీలు తమ డిమాండ్లపై ఆందోళన విరమించకపోవడంతో సభను మొదట 11.30 నిమిషాలకు వాయిదా వేశారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోవడంతో సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. అనంతరం డిప్యూటీ చైర్మెన్ పీజే కురియన్ ఛైర్మన్ స్థానంలోకి వచ్చారు. ఈ సందర్భంగా పార్లమెంట్ వ్యవహారాల సహాయ మంత్రి విజయ్‌గోయల్ మాట్లాడారు. ప్రభుత్వం అన్ని అంశాలపై చర్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అయితే అవినీతి, కుంభకోణాలు మొదటి నుంచి జరుగుతున్నాయని, వాటన్నింటిపై చర్చ చేపట్టాలని అన్నారు. మరోవైపు విపక్ష ఎంపీలు తమ ఆందోళన కొనసాగించడంతో సభను మధ్యాహ్నం 3.30 గంటలకు ఆ తరువాత బుధవారానికి వాయిదా వేశారు.

ప్రధాని మౌనం వీడాలి : కాంగ్రెస్ ధర్నా

పీఎన్‌బీ కుంభకోణంపై ప్రధానమంత్రి మౌనం వీడాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ధర్నాకు దిగింది. ఆ పార్టీ అధ్యక్షుడురాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట పార్టీ ఎంపీలు ధర్నా చేపట్టారు. 'దేశ చౌకీదార్ ఎటుపోయాడు.. నిద్రపోయాడు' 'ప్రధానమంత్రి మౌనం వీడు' 'పీఎన్‌బీ స్కాంపై సమాధానం చెప్పు' అంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఆ పార్టీ సీనియర్ నాయకులు గులాంనబీ ఆజాద్, మల్లిఖార్జునఖర్గే, ఆనంద్‌శర్మ, టీ సుబ్బిరామిరెడ్డి, ఎంఏ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కోటా కోసం కొట్లాట..

- పార్లమెంట్‌లో టీఆర్ఎస్ పోరు
- గాంధీ విగ్రహం వద్ద ఎంపీల నిరసన
- లోక్‌సభ కార్యకలాపాల అడ్డగింత

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో జనాభాకనుగుణంగా రిజర్వేషన్ల కోటా పెంచాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. పార్లమెంట్ సమావేశాల మొదటి రోజు లోక్‌సభ కార్యకలాపాలు అడ్డుకున్న ఎంపీలు... మంగళవారం పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట నిరసన కొనసాగించారు. రిజర్వేషన్ల శాతం ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా ఉందని, జనాభాకనుగుణంగా కోటా పెంచుకునే అధికారం రాష్ట్రాలకే ఉండాలని టీఆర్ఎస్ ఎంపీలు పట్టుబట్టారు. 'తెలంగాణలో రిజర్వేషన్ కోటా పెంచండి' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. 'ఒకే దేశం ఒకే చట్టం' 'రిజర్వేషన్ సాధిద్దాం' 'జై తెలంగాణ' అంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఇటు లోక్‌సభలోనూ ఎంపీలు తమ ఆందోళన కొనసాగించారు. స్పీకర్ వెల్‌లోకి దూసుకెళ్లిన టీఆర్ఎస్ ఎంపీలు.. రిజర్వేషన్ శాతం పెంచాలంటూ నినాదాలు చేశారు.

పార్లమెంట్ ఆవరణలో గాంధీ విగ్రహం వద్ద నిరసన అనంతరం టీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ... 'రిజర్వేషన్లపై దేశవ్యాప్తంగా ఒకే చట్టం అమలు కావడం లేదు. తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో రిజర్వేషన్ కోటా ఒక్కో విధంగా ఉంది. రాజ్యాంగం అన్ని రాష్ట్రాలకు సమానంగా ఉండదా?' అని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్లను పెంచాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామని, నాలుగు సంవత్సరాలవుతున్నా కేంద్రం నిర్ణయం తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. 'జనాభాకనుగుణంగా రిజర్వేషన్ పెంచుకునే వెసులుబాటు రాష్ట్రాలకు ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ పెంచేందుకు అవసరమైతే ఆర్టికల్ 16లోని క్లాజ్ 4ను మార్చాలని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రధానిని కోరారని ఎంపీ వినోద్‌కుమార్ చెప్పారు. ఎంపీ కవిత మాట్లాడుతూ..'దేశంలో రిజర్వేషన్ కోటా సరైన పద్ధతిలో లేదు. అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు ఉండాలి.

తప్పకుండా తెలంగాణకు న్యాయం దక్కుతుందని ఆశిస్తున్నాం' అని అన్నారు. కాగా రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా పరిమితి విధించలేదని ఎంపీ సీతారాం నాయక్ చెప్పారు. సుప్రీంకోర్టు వెలువరించిన ఇందిరాసహానీ తీర్పులోనూ అవసరమైతే రిజర్వేషన్ శాతాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారని చెప్పారు. పైగా రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్‌కు ప్రత్యేక చట్టం ఉందని, కేంద్రం దాన్ని కూడా పక్కన పెట్టిందని ఎంపీ సీతారాం నాయక్ విమర్శించారు. ఈ ఆందోళనలో ఎంపీలు మల్లారెడ్డి, నగేష్, బాల్క సుమన్, బూర నర్సయ్యగౌడ్, కొండా విశ్వేశ్వరరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

లోక్‌సభలోనూ ఎంపీల ఆందోళన..

రిజర్వేషన్లపై లోక్‌సభలో టీఆర్ఎస్ ఎంపీలు తమ ఆందోళన రెండోరోజూ కొనసాగించారు. ఉదయం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ఈ అంశంపై నినాదాలు చేస్తూ ఎంపీలు వెల్‌లోకి వచ్చారు. రిజర్వేషన్ పెంచాలంటూ నినాదాలు చేశారు. ఫలితంగా స్వల్పకాల వ్యవధిలోనే సభ పలుమార్లు వాయిదా పడింది.

కొత్తగూడెం ఎయిర్‌పోర్టు అభివృద్ధి రాష్ట్రానిదే..

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెంలో ఏర్పాటు చేయనున్న గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు అభివృద్ధి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని కేంద్ర పౌర విమానాయాన మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. తెలంగాణలోని కొత్తగూడెంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాంతీయ అనుసంధానం స్కీం కింద పలు విమానాశ్రయాలు నెలకొల్పాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని ఆ శాఖ సహాయ మంత్రి జయంత్‌సిన్హా తెలిపారు. టీఆర్ఎస్ ఎంపీ డి శ్రీనివాస్ అడిగిన ఓ ప్రశ్నకు మంగళవారం మంత్రి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. విమానాశ్రయాల అభివృద్ధి ఆయా రూట్లలోని ఎయిర్‌లైన్స్ డిమాండ్‌పై ఆధారపడి ఉంటుందని మంత్రి తెలిపారు. ఇక కొత్తగూడెం ఎయిర్‌పోర్టు విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వమే తన వనరులతో అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. కొత్తగూడెం ఎయిర్‌పోర్టు స్థలానికి కేంద్ర ప్రభుత్వం 2016 అక్టోబర్ ఏడో తేదీన ఆమోదం తెలియజేసిందని తెలిపారు.

రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని చెప్పలేం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు రైతులకు ఉచితంగా విద్యుత్తు ఇవ్వాలని తాము చెప్పబోమని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా, పంపిణీ ఖర్చుతో కూడుకున్నదని కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి ఆర్‌కేసింగ్ పేర్కొన్నారు. ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కరెంటు సరఫరా చేయాలని భావిస్తే.. సరఫరా ఖర్చు ఆ రాష్ట్రమే భరించాల్సి ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు రెగ్యులేటరీ కమిషన్ ఉత్తర్వుల ప్రకారం వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తోందని చెప్పారు. శివసేన ఎంపీ రాజ్‌కుమార్ దూత్ రాజ్యసభలో ఈ మేరకు ఓ ప్రశ్న అడిగారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా విద్యుత్త ఇస్తున్న మాట నిజమేనా.. ఒకవేళ అది వాస్తవమైతే ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ మాదిరిగా రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని కేంద్రం ప్రతిపాదిస్తుందా అని ప్రశ్నించారు.

బీసీ గాధా పై శ్వేతపత్రం ఇవ్వండి..

మొదటిపేజీ తరువాయి

చెప్పాలంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేవలం కొన్ని వృత్తులు, కులాలకు సంక్షేమ పథకాలు, రాయితీలు, తాయిలాలు ప్రకటించినంత మాత్రాన బీసీల అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో సమానావకాశాలు కల్పించినప్పుడే వారి ఎదుగుదల సాధ్యమవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో 2018-19 బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం వారికి నిధులు కేటాయించాలని కోరారు.

తెలంగాణ మేధావుల ఫోరం చైర్మెన్ ప్రొఫెసర్ ఐ.తిరుమలి మాట్లాడుతూ... బీసీలు తమ హక్కుల కోసం నిర్వహించే ఆందోళనలను రాజకీయ పోరాటాలుగా మార్చాలని సూచించారు. అప్పుడే పాలకులు దిగొస్తారని అన్నారు. టీఆర్ఎస్ సర్కారుకు బీసీల అభివృద్ధిపట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. బీసీల హక్కులు, నిధులకు సంబంధించిన సమాచారం కోసం తాను ముఖ్యమంత్రి కార్యాలయం, బీసీ కమిషన్, బీసీ సంక్షేమశాఖ చుట్టూ తిరినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సదస్సులో సామాజిక ఉద్యమ నేత డాక్టర్ రామనర్సయ్య, బీసీ హక్కుల పోరాట సమితి కార్యదర్శి పాండురంగాచారి, చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేశ్, గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, వృత్తి సంఘాల నేతలు యాదయ్య, అరుణ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు...

- బీసీల జనాభా ప్రకారం (52 శాతం) వారికి నిధులు కేటాయించాలి, సబ్‌ప్లాన్ ప్రకటించాలి
- ప్రతి జిల్లాలో బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేయాలి
- కార్పొరేషన్, ఫెడరేషన్ల లోన్లకు బ్యాంకు లింకేజీ తొలగించాలి
- సంచార జాతులు, ఎంబీసీలు, బీసీలకు ప్రాధాన్యత క్రమంలో నిధులను కేటాయించాలి
- ఎంబీసీ కులాల జాబితాను వెంటనే విడుదల చేయాలి. వారికోసం గతేడాది కేటాయించిన రూ.1000 కోట్లలో ఖర్చు చేయని నిధులను రాబోయే బడ్జెట్‌లో నిధులకు జమ చేసి, ఖర్చు చేయాలి
- వివిధ సంక్షేమ పథకాల అమల్లో జరుగుతున్న లోపాలను సవరించేందుకు బీసీ సంఘాలు, కుల సంఘాలతో ప్రభుత్వం చర్చించాలి
- బీసీ కార్పొరేషన్, ఫెడరేషన్‌కు వెంటనే పాలక మండలిని నియమించాలి
- బీసీల ఆర్థిక, సామాజిక స్థితిగతులపై నిర్వహించిన సర్వే గణాంకాలను వెంటనే విడుదల చేయాలి.

రూ.5 కోట్ల బంగారం స్వాధీనం

మొదటిపేజీ తరువాయి

రూ.5 కోట్ల విలువ గల 15.239 కిలోల బంగారు ఆభరణాలను తన షాపులో పని చేసే అంబర్‌పేట్‌కు చెందిన వి.మనోజ్‌కుమార్, బహదూర్‌పురకు చెందిన ప్రదీప్ అగర్వాల్‌కు ఇచ్చి ఆదివారం రాత్రి ఆటోలో అత్తాపూర్‌కు తరలిస్తున్నారు. అదే సమయంలో ఆలియాబాద్ చౌరస్తాలో ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ లింగయ్య వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అక్కడ ఆటోను ఆపకుండా వెళ్లడంతో ఛాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్‌కు పోలీసులు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆటోను పట్టుకున్నారు. అందులో ఉన్న మనోజ్‌కుమార్, ప్రదీప్ అగర్వాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. బంగారు ఆభరణాలపై ఆరా తీయగా వారి నుంచి సరైన సమాధానం రాలేదు. మంగళవారం ఉదయం రాజారామ్ జువెలరీ షాపు యజమాని వి. అగర్వాల్‌ను అదుపులోకి తీసుకున్నారు. మైసూర్‌లోని జాయ్ అల్యూకాన్ జువెలరీ వారికి ఆర్డర్స్‌పై బంగారు ఆభరణాల డిజైన్స్ చేసి అందిస్తున్నట్టు, పన్ను కట్టకుండా ఉండేందుకే ఆభరణాలు దొంగచాటున తరలిస్తున్నట్టు విచారణలో వి.అగర్వాల్ అంగీకరించాడని సీపీ తెలిపారు. కేసును ఐటీ శాఖకు అప్పగిస్తున్నట్టు సీపీ తెలిపారు.

మూడో ఫ్రంట్ మంచిదే...

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా టీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావు మూడో ఫ్రంట్‌కు పిలుపునివ్వడం మంచి విషయమేనని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. అయితే ఈ రెండు పార్టీలకు భిన్నంగా ఏం చేస్తోందో చెప్పాలని అన్నారు. ఈ విషయంపై మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. 'ఒకవేళ మూడో ఫ్రంట్ కూడా కాంగ్రెస్, బీజేపీ మాదిరిగా వ్యవహరిస్తే దేశానికి ఎలాంటి ప్రయోజనం ఉండబోదు. మూడో ఫ్రంట్ లక్ష్యం ఏంటి? దేశంలో ఎలాంటి కార్యక్రమాలు చేయనుంది? బీజేపీ మతోన్మాదాన్ని ప్రతిఘటించేందుకు ఏం చేస్తది? ఇలాంటివి కూడా వివరిస్తే మూడో కూటమి దేశానికి మేలు చేస్తుందా లేదా అని ప్రజలు ఆలోచిస్తారు' అని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు ఇప్పటికే భ్రష్టుపట్టిపోయాయని చెప్పారు.

హెచ్‌ఎండీఏ కేసులో నిశాంత్‌కు బెయిల్

హైదరాబాద్ : హెచ్‌ఎండీఏలో డైరెక్టర్ చేస్తూ ఏసీబీకి పట్టుబడిన పురుషోత్తమ్‌రెడ్డిపై నమోదు చేసిన కేసుల్లో నిందితుడైన ఆయన బంధువు గడ్డం నిశాంత్‌రెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రతి సోమ,బుధవారాలు ఏసీబీ అధికారుల ఎదుట హాజరుకావాలని, రూ.20వేల చొపున రెండు పూచీకత్తులు సమర్పించాలని హైకోర్టు న్యాయమూర్తి టి. రజనీ మంగళవారం బెయిల్ ఇచ్చారు. పురుషోత్తమ్‌రెడ్డి అల్లుడికి నిశాంత్‌రెడ్డి సోదరుడని, ఆయనను పోలీసులు అరెస్ట్ చేసి ప్రశ్నించారని, దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నారని, బెయిల్ మంజూరు చేయాలని నిశాంత్‌రెడ్డి తరపు లాయర్ వాదించారు. అనంతరం బెయిల్ మంజూరు అయింది.

ఫుట్‌పాత్ ఆక్రమణలపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్.పాదచారులు నడిచి వెళ్లాల్సిన ఫుట్‌పాత్‌ల్ని వ్యాపారులు ఆక్రమించుకున్నారని ప్రజాహితంతో హైకోర్టును ఆశ్రయించిన పాపానికి తనను వ్యాపారులు దారుణంగా కొట్టారని పిటిషనర్ లక్ష్మీనివాస్ అగర్వాల్ హైకోర్టు ధర్మాసనం ద ష్టికి తెచ్చారు. హైదరాబాద్‌లోని సిద్ధిఅంబర్‌బజార్, మహబూబ్‌గంజ్ ప్రాంతాల్లో ఫుట్ఎాత్‌లపై వ్యాపారుల ఆక్రమణల్ని తొలగించాలని గతంలోనే హైకోర్టు ఆదేశించింది.

వైద్య విద్యలో పెరిగిన సీట్లు

27 సీట్లకు మెడికల్ కౌన్సిల్ అనుమతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వైద్య విద్యలో సీట్ల పెంపుకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ మేరకు మంగళవారం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 27 సీట్లను పెంచుతూ తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీంతో మరిన్ని వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

విభాగాల వారీగా సీట్ల వివరాలు

గాంధీ ఆస్పత్రి అనస్తేషియా విభాగంలో 2 సీట్లు, ఛాతీ విభాగంలో ఒక సీటు, కాకతీయ మెడికల్ కళాశాల చర్మ వ్యాధులలో ఒక సీటు, శస్త్ర చికిత్స విభాగంలో 5 సీట్లు, రేడియాలజీలో 3సీట్లు, కంటి విభాగంలో ఒకటి, నిమ్స్ ఆస్పత్రి అనెస్తేషియా విభాగంలో 6 సీట్లు, ఉస్మానియా ఆస్పత్రి స్త్రీ వ్యాధుల విభాగంలో 4 సీట్లు, కంటి విభాగంలో 3 సీట్లు కేటాయించారు.


ఉద్యోగం రాలేదని వికలాంగుడి ఆత్మహత్య

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఉద్యోగం రాలేదని ఓ వికలాంగ నిరుద్యోగి మృతిచెందిన ఘటన ఎల్బీనగర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా, మర్రిగూడకు చెందిన మహేందర్ సాగర్ రింగ్‌రోడ్డులోని ప్రభుత్వ వికలాంగుల హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ వరకు చదువుకున్నాడు. చాలాకాలం నుంచి ఉద్యోగాల భర్తీ కోసం ఎదురుచూస్తున్నాడు. కానీ ప్రభుత్వం ఎంతకీ భర్తీచేయకపోవడంతో ఆరునెలల నుంచి తీవ్ర నిరాశకు లోనయ్యాడు. ఇక ఉద్యోగం సాధించలేనని మనస్తాపానికి గురై మంగళవారం సాయంత్రం ఆరు గంటలకు హాస్టల్‌లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని ఆత్మహత్య విషయం ఆ నోట ఈనోట బయటకు పొక్కింది. దీన్ని తెలుసుకున్న ఎల్బీనగర్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, టీడీపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, జస్టిస్ చంద్రకుమార్, సీపీఐ(ఎం) రంగారెడ్డి నాయకులు చంద్రమోహన్, వికలాంగుల సంఘం నాయకులు రాజేందర్, అంజయ్యలు హాస్టల్ వద్దకు చేరుకుని మహేందర్ మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో నిరుద్యోగం అధికంగా పెరిగిందన్నారు. ఎంతోమంది వేలు ఖర్చుచేసి కోచింగ్‌లకు వెళ్లి చివరకు ఉద్యోగ ప్రకటన రాకపోవడంతో మనస్తాపానికి గురై ఇలా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం మహేందర్ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు..వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ఉద్యోగాల భర్తీ చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

ఎమ్‌వి యాక్ట్ సవరణ బిల్లును ఉపసంహరించాలి

బస్‌భవన్ వద్ద ఆర్టీసీ కార్మిక సంఘాల ధర్నా



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్రప్రభుత్వం రూపొందించిన మోటారు వాహన చట్ట సవరణ బిల్లు-2017ను తక్షణం రద్దు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. మంగళవారంనాడిక్కడి బస్‌భవన్ వద్ద టీఎస్‌ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ), ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అంతకు ముందు కార్మికులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు మాట్లాడుతూ దేశంలోని ఎమ్‌వీ యాక్ట్ సవరణ బిల్లుతో దేశంలోని ఆర్టీసీలు నిర్వీర్యమౌతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోలియం ఉత్పత్తుల్ని జీఎస్టీ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. బస్‌బాడీలపై జీఎస్టీని మినహాయించాలని, కనీస వేతనం రూ.24వేలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు ఆర్టీసీలకు ఆర్థిక సహకారాన్ని అందించాలని చెప్పారు. ఎంప్లాయిస్ యూనియన్ నాన్ ఆపరేషన్ రీజియన్ అధ్యక్షులు సాంబయ్య మాట్లాడుతూ మోటారు వాహన చట్ట సవరణ డ్రైవర్ల పాలిట ఉరితాడు వంటిదని, ఈ బిల్లు అమల్లోకి వస్తే రవాణారంగ కార్మికుల కుటుంబాలు వీధిపాలవుతాయని చెప్పారు. ఈ బిల్లును పార్లమెంటులో ఆమోదించవద్దని ఆయన ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరుతూ గవర్నర్‌కు వినతిపత్రం ఇస్తామని చెప్పారు. ఈ బిల్లును నిరసిస్తూ ఈనెల 20న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సదస్సుకు అన్ని ప్రజాసంఘాలు, రవాణా కార్మిక,ఉద్యోగ సంఘాలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంగాధర్, శ్రీశైలం, ఈయూ నాయకులు సంగయ్య, కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు. బర్కత్‌పురా డిపో వద్ద జరిగిన ధర్నాలో టీఎమ్‌యూ డిపోకార్యదర్శి వెంకటయ్య, ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యదర్శి శేఖర్, రిజియన్ కార్యదర్శి బాలు తదితరులు పాల్గొన్నారు.

'ధరావత్' గల్లంతు

మొదటిపేజీ తరువాయి

గెలిచిన అభ్యర్థుల డిపాజిట్ డబ్బులను తిరిగి ఆయా అభ్యర్థులకు చెల్లించాలి. ఉమ్మడి జిల్లాలోని అనేక మండలాల్లోని అభ్యర్థులకు చాలా మందికి ఈ డబ్బులు చెల్లించలేదని సమాచారం. 2014 ఏప్రిల్‌లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో 550 స్థానాల్లో పోటీచేసిన దాదాపు రెండు వేల మంది అభ్యర్థులకు సంబంధించిన రూ.30లక్షల వరకు చెల్లించాల్సి ఉంది. ఐదేండ్లు కావస్తున్నా డిపాజిట్ డబ్బులను అధికారులు చెల్లించట్లేదు. 'పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా పోటీ చేశాను. డిపాజిట్ డబ్బుల కోసం ఎంపీడీఓను నాలుగైదు సార్లు కలిశా. ఇంకా రాలేదు వచ్చినప్పుడు ఇస్తామంటున్నరు. డబ్బులు ఇవ్వకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుతున్నారు.' అని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం, బర్దీపూర్‌కు చెందిన దత్తు వాపోయాడు. జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు చెల్లించిన డిపాజిట్లలో రూ. 12లక్షలను ఆరు నెలల కిందనే జడ్పీ చైర్‌పర్సన్ రాజమణి మురళీధర్‌యాదవ్ ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్కు రూపంలో అందించినట్టు సమాచారం. ఇక సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు 2013 జూలైలో నిర్వహించారు. ఇప్పటికీ ధరావత్ సొమ్ము కోసం ఎదురు చూస్తున్నామని పలువురు అభ్యర్థులు చెబుతున్నారు. గతంలో ఝరాసంగం మండలంలోని ఓ సర్పంచ్ అభ్యర్థి గతేడాది కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో మండలంలోని కొందరికి మాత్రమే డిపాజిట్ డబ్బులు చెల్లించారు. ప్రస్తుతం ఉన్న ఎంపీడీఓలు కొందరు గత ఎన్నికల సమయంలో తాము విధుల్లో లేమని, తమకు సంబంధం లేదని చెబుతున్నారని కొందరు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రూ.కోటిన్నర వరకు దిగమింగారు

సంగమేశ్వర్, ఆర్టీఐ కార్యకర్త, బర్దీపూర్, ఝరాసంగం మండలం, సంగారెడ్డి జిల్లా

స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు డిపాజిట్ చేసిన సొమ్ముకు సంబంధించిన వివరాలు కావాలని ఆర్టీఐ కింద సమాచారం కావాలని ఎంపీడీఓ, రాష్ట్ర కమిషనర్‌లను కోరాను. దరఖాస్తు చేసి నాలుగు నెలలు గడుస్తున్నా సమాచారం ఇవ్వట్లేదు. దీనిపై అవగాహన ఉన్న వారు రెండుమూడు సార్లు జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన తరువాత మాత్రమే దరావత్ తిరిగి ఇచ్చారు. అదీ కలెక్టరేట్ నుంచి ఒత్తిడి మేరకే చెల్లించారు. స్థానిక ఎన్నికల్లో పోటీచేసే వారు చాలా మంది నిరక్షరాస్యులుంటారు. ఎన్నికల్లో వారికి డిపాజిట్ దక్కినా తీసుకోవాలన్న అవగాహన ఉండదు. దీంతో చాలా మంది డిపాజిట్లను అధికారులు తిరిగి ఇవ్వలేదు. ఆ మొత్తం ఏం చేశారనేదీ చెప్పడం లేదు. దాదాపు రూ.కోటిన్నర వరకు దిగమింగారు.

దీనిపై అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.

మా దృష్టికి వస్తే డిపాజిట్లు అందేలా చర్యలు తీసుకుంటాం : వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి, సంగారెడ్డి

మొత్తం ఉమ్మడి జిల్లాలో అందరికీ డిపాజిట్లు రాకపోవడం అంటూ ఉండదు. ఇటీవల ఝరాసంగం మండలం నుంచి కొందరు డిపాజిట్లు రాలేదని మా దృష్టికి తీసుకొచ్చారు. అక్కడి ఎంపీడీఓ ద్వారా ఆ డబ్బులను అందించాం. ఇతర మండలాల్లో అలాంటి సమస్యేమీ లేదని భావిస్తున్నాం. ఎవరైనా డిపాజిట్ రాలేదని తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే అందేలా చర్యలు తీసుకుంటాం.

కొలువుల దందా

మొదటిపేజీ తరువాయి

అకాడమిక్ రికార్డు కూడా లేదని స్క్రీనింగ్ కమిటీ, హెచ్‌ఆర్ కమిటీలు తన నివేదికలో పేర్కొన్నాయి. అయినా విద్యార్హతలను విచారణ చేయాలనీ కండిషన్‌పై ఇంటర్వ్యూకు పిలిచారు. విచారణ చేయకుండానే అతనికి అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుకు ఎంపిక చేశారు. అయితే అతను న్యూజిలాండ్ దేశంలోని ఓట్యాగో యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పొందినట్టు ఆయన రికార్డుల్లో పేర్కొన్నారు.

జాతీయత లేకున్నా కొలువులు

భారతదేశంలో ఏ ఉద్యోగానికైనా భారతీయులే అర్హులు. కానీ హెచ్‌సీయూలో ఈ నిబంధన అమలు కావడం లేదు. 2007 నుంచి 2010 సంవత్సరాల మధ్య ఐదుగురు ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా (భారతీయ సంతతికి చెందిన విదేశీయులు-ఓసీఐ) అభ్యర్థులకూ వర్సిటీలో కొలువులు ఇచ్చారు. అసోసియేట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ నరేశ్‌బాబు(బయోకెమిస్ట్రీ), డాక్టర్ టి శారదదేవి(ప్లాంట్ సైన్స్), డాక్టర్ మహదేవ్ కల్యాణ్‌కర్ (మెడికల్ సైన్సెస్) అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ వినిత్ సీపీ నాయర్ (కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్), ప్రొఫెసర్‌గా డాక్టర్ జగన్ పొంగుబాల కొనసాగుతున్నారు. వీరి దరఖాస్తుల్లో మాత్రం జగన్ మినహా అందరూ జాతీయత ఇండియన్‌గా పేర్కొన్నారు. వాస్తవానికి వీరిలో సురేశ్‌బాబు, శారదదేవి, మహదేవ్‌కల్యాణ్‌కర్ అమెరికా దేశస్తులు, వినిత్ సీపీ నాయర్ ఆస్ట్రేలియాకు చెందినవారు. పోస్టు దరఖాస్తు సమయంలోనూ ఫీజును విదేశీ కరెన్సీలోనే చెల్లించారు. మోసపూరితంగా తాము ఇండియన్‌గా పేర్కొన్నా, కనీసం విచారణ చేయకుండా వారికి యూనివర్సిటీ ఉద్యోగాలు ఇచ్చేసింది. 2013లో వినిత్‌నాయర్ అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టు దరఖాస్తు చేశారు.

దీనిలో మాత్రం జాతీయత కాలంలో ఓసీఐగా పేర్కొన్నారు. దీంతో ఆయన దరఖాస్తును స్క్రీనింగ్‌కమిటీ, హెచ్‌ఆర్ కమిటీ రిజెక్ట్ చేసింది. అయినా నాటి వీసీ రామకృష్ణ రామస్వామి ఆయనకు ఆ పోస్టును కట్టబెట్టారు. అయితే వీరి నియామకాలపై ఫిర్యాదులు రావడంతో దీనిపై వర్సిటీ పాలక మండలిలో చర్చించారు. విచారణ చేయాలని, తప్పని తేలితే చర్యలు తీసుకోవాలని ఈసీ నిర్ణయించింది. దీనికి విరుద్ధంగా అప్పటి రిజిస్ట్రర్ రామబ్రహ్మం ఎంహెచ్‌ఆర్‌డీకి 2014 జూన్ 4న లేఖ రాశారు. నాలుగేండ్ల నుంచి పనిచేస్తున్నారనీ, వారిని కొనసాగించాలని దానిలో పేర్కొనడం గమనార్హం.

దీనిపై ఈసీలో మళ్లీ చర్చించనూ లేదు. దీంతో వారంతా ఆయా ఉద్యోగాల్లో నేటికీ కొనసాగుతున్నారు. వర్సిటీ నిబంధనల ప్రకారం నియామకాల సందర్భంలో ఎంపికైన వారిని పోలీస్, క్యారెక్టర్ విచారణ తప్పనిసరి. కానీ ఈ విషయాన్ని వర్సిటీ అధికారులు ఎన్నడో మరిచిపోయారు. మరి ఇప్పుడునైనా ఈ నియామకాలపై విచారణ చేయిస్తారో లేదో చూడాలి.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి: సాధిక్ హుస్సేన్, సాగర్ ఆర్‌టీఐ కార్యకర్తలు

హెచ్‌సీయూలో జరిగిన అక్రమ నియామకాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపించాలి. అర్హత లేని వారికి ఉద్యోగాలు కట్టబెట్టి, వర్సిటీ ప్రతిష్టకు మచ్చ తీసుకొస్తున్నారు. విదేశీయులకు ఉద్యోగాలు కల్పించి, దేశానికి రక్షణ సమస్య తీసుకొస్తున్నారు. ఇది బయటకు వెలికి తీసిన ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికైనా ఈఘటనలపై విచారణ జరిపి అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిపైనా, వారికి సహకరించిన ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలి.

కార్పొరేట్ బడుల్లో విద్యాహక్కు చట్టం దూరం


- పేద విద్యార్థులకు చదువు చెప్పని ప్రయివేటు పాఠశాలలు
- తెలుగురాష్ట్రాలకు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్ .పేద విద్యార్థులకు కూడా ప్రయివేటు పాఠశాలల్లో విద్య అందించాలన్న ప్రధాన లక్ష్యంతో రూపొందించిన విద్యాహక్కు చట్ట నిబంధనను తెలంగాణ,ఏపీల్లో అమలు పర్చకపోవడంపై హైకోర్టు మండిపడింది. చట్టాన్ని ఎందుకు అమలు చేయలేకపోయారో వివరణ ఇవ్వాలని ఏపీ/టీఎస్ ప్రభుత్వాలను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్, న్యాయమూర్తి కె.విజయలక్ష్మిలతో కూడిన డివిజన్ బెంచ్ నోటీసులు జారీ చేసింది. రెండు రాష్ట్రాల విద్యా శాఖ కార్యదర్శులు/కమిషనర్లు, కేంద్ర మానవ వనరుల శాఖ కార్యదర్శిలకు బెంచ్ మంగళవారం నోటీసులిచ్చింది. విద్యా హక్కు చట్టం అమలు చేయడం లేదని న్యాయశాస్త్ర విద్యార్థి తాండవ యోగేష్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యన్ని బెంచ్ విచారించింది. ఈ చట్టం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వనపర్తి జిల్లా ఆత్మకూరు నుంచి నుంచి తిప్పారెడ్డి రాసిన లేఖను కూడా హైకోర్టు పిల్‌గా పరిగణించి రెండు వ్యాజ్యాలపై బెంచ్ విచారణ చేపట్టింది. విద్యా హక్కు చట్టం వచ్చి పదేండ్లు అయినా నేటికీ అమలు ఎందుకు చేయడం లేదని బెంచ్ ఏపీ,తెలంగాణలను బెంచ్ ఆదేశించింది. ప్రయివేటు బడుల్లో పేదలకు 25 శాతం సీట్లు ఇవ్వాలనే చట్ట నిబంధన అమలు జరగడం లేదు. ప్రయివేటు పాఠశాలల్లో వసూలు చేసే ఫీజుల పూర్తి వివరాలేవీ కూడా విద్యాధికారి దగ్గర పొందుపర్చలేదు. చట్టం యొక్క ప్రధాన స్ఫూర్తిని ప్రభుత్వాలు నీరుగార్చుతున్నాయి. పేదలకు ప్రాథమిక విద్యలో ఫీజు రీయింబ్స్‌మెంట్ ఇవ్వడం లేదు. ఉన్నత విద్యకు మాత్రమే ప్రభుత్వాలు ఇస్తున్నాయి. దీని వల్ల విద్యా ప్రమాణాలు పడిపోతాయి. చట్టం అమలు జరిగేలా హైకోర్టు చర్యలు తీసుకోవాలి.. అని యోగేష్ వాదించారు. ఈ చర్యలు తీసుకుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య అనూహ్యంగా పడిపోతుందని, ఆతర్వాత ఎన్ని చర్యలు తీసుకున్నా ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులు చేరే వారే లేక మూతపడే ప్రమాదం ఉందని ఏపీ ప్రభుత్వ లాయర్ చెప్పారు. విచారణ మూడు వారాలకు వాయిదా పడింది.

సెన్సెక్స్ ▼ 430
33,317

నిఫ్టీ ▼109
10,249


డాలరుకు రూపాయి విలువ
64.96



బంగారం(10.గ్రా)
రూ. 31,652



వెండి (కేజీ)
రూ. 41,600



కోడిగుడ్లు			
హైదరాబాద్	345	విజయవాడ	340
ఒక్కగుడ్డుకు	4.5	చెన్నై	395
వరంగల్	347	ముంబయి	390



కొత్త జిక్సర్ వాహనాలొచ్చేశాయి..



ముంబయి: సుజుకీ మోటార్‌సైకిల్ ఇండియా మార్కెట్లోకి కొత్తతరం జిక్సర్ వాహనాలను ఆవిష్కరించింది. 2018 జిక్సర్ సిరీస్‌లో సరికొత్త జిక్సర్‌ను, జిక్సర్ ఎస్‌ఎఫ్‌ను అందుబాటులోకి తెచ్చినట్టుగా సంస్థ తెలిపింది. వీటి ధరను సంస్థ వరుసగా రూ.80,928, రూ.90,037గా నిర్ణయించింది. ఈ రెండు వాహనాలను సుజుకీ ఎకో పెర్ఫార్మెన్స్ టెక్నాలజీతో కూడిన అతి తక్కువ బరువు కలిగిన 155 సీసీ ఇంజిన్‌తో తాము రూపొందిచనట్టుగా సుజుకీ మోటర్ సైకిల్ ఇండియా తెలిపింది. వాస్తవానికి జిక్సర్ బ్రాండ్‌ను ఈ సంస్థ 2014లోనే అందుబాటులోకి తెచ్చింది. గిక్సర్ మోడల్స్ తమకు కీలకమైన ఉత్పత్తి అని సుజుకి మోటార్ సైకిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ప్రతినిధి సజీవ్ రాజశేఖరన్ చెప్పారు. వీటి పంపణీ ఇప్పటికే మొదలైందని దేశవ్యాప్తంగా తమ డీలర్‌షిప్‌లలో లభ్యమవుతాయని వెల్లడించారు.

సమ్మెబాటలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు

నవతెలంగాణ, వాణిజ్య విభాగం: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారానికి గాను సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకుల (ఆర్‌ఆర్‌బీ) ఉద్యోగులు, అధికారులు సమ్మె బాట పట్టాలని నిర్ణయించారు. 'యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ రీజినల్ రూరల్ బ్యాంక్స్' (యూఎఫ్‌ఆర్‌బీయూ) పిలుపు మేరకు తెలుగు రాష్ట్రాల్లోని అయిదు ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకుల ఉద్యోగులు ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు సమ్మెకు వెళ్లనున్నారు. రెండు రాష్ట్రాల్లో కలుపుకొని మొత్తం 2150 శాఖలలో దాదాపు 10వేల మందికి పైగా ఉద్యోగులు ఈ బ్యాంకుల్లో పని చేస్తున్నారు. గ్రామీణ బ్యాంకుల ప్రయివేటీకరణ యత్నాలను వ్యతిరేకిస్తున్నామని.. నిధుల సమీకరణ కోసం ఆర్‌ఆర్‌బీలను మార్కెట్ బాట పట్టించాలని సర్కారు యోచించడాన్ని కూడా తాము వ్యతిరేకిస్తున్నట్టుగా ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల ఆర్‌ఆర్‌బీ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలిపింది. ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకుల అధికారులు మూడు రోజుల పాటు సమ్మెబాట పట్టనుండడం, సమ్మెకు ముందు తరువాత కలుపుకొని నాలుగు రోజుల సెలవులు రానుండడంతో ఈ బ్యాంకుల్లో దాదాపు ఏడు రోజుల పాటు బ్యాంకింగ్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. ఈ నేపథ్యంలో రైతులకు, స్వయ సహాయక సంఘాల వారికి మార్చి నెలాఖరులో ఆర్థిక కష్టాలు ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

హ్యావెల్స్ నుంచి వాటర్ ప్యూరిఫైయర్లు



నవతెలంగాణ, వాణిజ్య విభాగం: హ్యావెల్స్ ఇండియా తాగు నీటి శుద్ధి యంత్రాల వ్యాపారంలోకి అడుగు పెట్టింది. కంపెనీ దక్షిణాది మార్కెట్లోకి తొలిసారిగా వాటర్ ప్యూరిఫైయర్లను మంగళవారం హైదరాబాద్ కేంద్రంగా విడుదల చేసింది. అత్యధునిక నీటి శుద్ధి విలువతో కూడిన టెక్నాలజీని తాము సొంతంగా అభివృద్ధి పరచుకొని పేటెంట్లు పొందాక.. వాటర్ ప్యూరిఫైర్లను మార్కెట్లోకి తెచ్చినట్టుగా కంపెనీ ఉపాధ్యక్షుడు, వ్యాపార విభాగం అధినేత శశాంక్ శ్రీవాస్తవ్ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.100 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నట్టుగా ఆయన వివరించారు. రూ.10,499-రూ.23,999 ధరల శ్రేణిలో కంపెనీ మొత్తం ఆరు వాటర్ ప్యూరిఫైయర్లను మార్కెట్లోకి ఆవిష్కరించింది.

రెండు లక్షల కోట్లు ఆవిరి!

- ఎగిసి..పడిన మార్కెట్లు
- భయపెట్టిన బ్యాంకింగ్ స్టాక్స్
- ఎస్‌ఎఫ్‌ఐవో సమన్లతో నష్టాలు..
- ఆఖరి గంటలో అనూహ్య అమ్మకాలు
- 430 పాయింట్లు కుంగిన సెన్సెక్స్
- 10,300 దిగువకు నిఫ్టీ



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం మదుపరులను కంటనీరు పెట్టించాయి. మంగళవారం ఉదయం ప్రారంభం నుంచి లాభాల్లో కొనసాగిన స్టాక్ మార్కెట్లు చివరి గంటలో అనూహ్యంగా నష్టాల్లోకి జారుకున్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంకుల అధినేత్రులు చందాకొచ్చర్, శిఖా శర్మాతో పాటుగా అయిదు బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులకు సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్' (ఎస్‌ఎఫ్‌ఐవో) సమన్లు జారీ చేసిందన్న వార్తలు మార్కెట్ సెంటిమెంట్‌ను బాగా ప్రభావితం చేశాయి. దీంతో బ్యాంక్ స్టాక్స్ కౌంటర్‌లో ఒక్కసారిగా విపరీతమైన అమ్మకాలు నమోదు అయ్యాయి. ఫలితంగా అంతకు ముందు నమోదైన లాభాలన్నింటిని తూడ్చేస్తూ బీఎస్‌ఈ సూచీ సెన్సెక్స్ దాదాపు 430 పాయింట్ల మేర కుంగి 33,317 పాయింట్లకు జారింది. ఇది మూడు నెలల కనిష్టం కావడం గమనార్హం. మరోవైపు ఎన్‌ఎస్‌ఈ సూచీ నిఫ్టీ దాదాపు 109 పాయింట్లు పడిపోయి 10,249 పాయింట్లకు చేరింది. యాక్సిస్ బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకుల సరైన ప్రమాణాలను పాటించనందుకు గాను ఆర్‌బీఐ ఆయా బ్యాంకులకు జరిమానా విధించడం.. తాజాగా ఎస్‌ఎఫ్‌ఐవో సమన్ల నేపథ్యంలో బ్యాంకింగ్ స్టాక్ భారీగా కుదేలై 52 వారాల కనిష్టాన్ని చేరాయి. ఐసీఐసీఐ బ్యాంక్, పీఎన్‌బీ, కోటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, యెస్ బ్యాంక్‌ల స్టాక్‌లు దాదాపు 2.77 శాతం వరకు పడిపోయాయి. ఫలితంగా మార్కెట్లో దాదాపు రూ.2 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైపోయింది.

ఉదయం లాభాల్లో ప్రారంభమై..

ఆసియా మార్కెట్లు మెరుగ్గా రాణించడంతో ఉదయం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 34,063 పాయింట్ల గరిష్టాన్ని కూడా తాకింది. ఈ దశలో కొందరు మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో పాటు ప్రతికూల పవనాల నేపథ్యంలో.. సెన్సెక్స్ ఒక దశలో 33,209.76 పాయింట్ల కనిష్టాన్ని కూడా చేరింది. ఆ తరువాత కొంత కోలుకొని 430 పాయింట్ల (1.27%) నష్టంతో 33,317 పాయింట్ల వద్ద ముగిసింది. డిసెంబరు 14 తరువాత సెన్సెక్స్ ఇంతటి కనిష్టానికి చేరడం ఇదే ప్రథమం. దీంతో వరుసగా గత అయిదు సెషన్లలో బీఎస్‌ఈ సెన్సెక్స్ 1,129 పాయింట్ల మేర కుంగినట్టయింది. టాటా స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హీరో మోటోకార్ప్, కోల్ ఇండియా మినహా సెన్సెక్స్‌లో మిగతా స్టాక్‌లన్నీ నష్టాల్లో నడిచాయి. సన్ ఫార్మా (3.19%), ఐసీఐసీఐ బ్యాంక్ (2.71%), ఎంఅండ్‌ఎం (2.57%), యాక్సిస్ బ్యాంక్ (2.42%), భారతీ ఎయిర్‌టెల్ (2.18%) రిలయన్స్ (1.96%) మేర కుంగి అత్యధికంగా నష్టపోయిన స్టాక్స్‌గా నిలిచాయి. బీఎస్‌ఈలోని రంగాల వారీ సూచీలు గరిష్టంగా 1.68 శాతం వరకు కుంగాయి. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీలో కేవలం 9 స్టాక్స్ మాత్రమే లాభాల్లో నిలవగా మొత్తం 41 స్టాక్స్ నష్టాలను మూటగట్టుకున్నాయి. ట్రేడ్ వార్‌తో ఇప్పటికప్పుడు పెద్దముప్పు వచ్చే అవకాశమేది లేదని విశ్లేషణలు వెలువడుతున్న వేళ ఆసియా, ఐరోపా మార్కెట్లు లాభాల్లో నడిచాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంఫ్ ప్రకటించిన 'ట్రేడ్ వార్' భయాలు కొనసాగినప్పటికీ తక్కువ ధరల వద్ద స్టాక్స్ కొనుగోలు వల్ల తొలత లాభాలు వచ్చినా.. అవి నిలవలేదు.

ప్రపంచ కుబేరుడు బెజోస్: ఫోర్బ్స్

- సంపదలో బిల్‌గేట్స్‌ను దాటేశాడు..
- మూడో స్థానంలో వారెన్ బఫెట్
- 19వ స్థానంలో ముఖేశ్ అంబానీ
- 58వ స్థానంలో అజీమ్ ప్రేమ్‌జీ
- 41 మంది భారతీయులకు చోటు



నవతెలంగాణ, వాణిజ్య విభాగం: ప్రపంచంలోని అపర కుబేరుల తాజా జాబితాను ఫోర్బ్స్ పత్రిక వెల్లడించింది. 2018 ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల జాబితాలో అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ ప్రపంచంలోనే సంపన్నుడిగా నిలిచారు. ఈయన ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉంటూ వచ్చిన మైక్రోసాఫ్ట్ సహ-వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను వెనక్కి నెట్టి బెజోస్ మొదటి స్థానాన్ని ఆక్రమించుకున్నాడు. బెజోస్ సంపదను 112 బిలియన్ డాలర్లుగా ఫోర్బ్స్ అంచనా వేసింది. బిల్ గేట్స్ 90 బిలియన్ డాలర్లతో రెండవ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.. ఇక ఈ జాబితాలో 84 బిలియన్ డాలర్లతో బిలియన్ డాలర్లతో అమెరికన్ వ్యాపార దిగ్గజం వారెన్ బఫెట్ మూడవ స్థానంలో నిలవగా... సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ అధిపతి మార్క్‌జుకర్ బర్గ్ 71 బిలియన్ల డాలర్ల సంపదతో అయిదవ స్థానంలో నిలిచారు. ప్రపంచంలో ధనికులు, పేదల మధ్య అంతరం మరింత పెరిగిపోతుండడం పట్ల ఫోర్బ్స్ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 2,200 మంది బిలియనీర్లు. 9.1 ట్రిలియన్ డాలర్ల విలువైన నికర విలువను కలిగి ఉన్నారని నివేదించింది. కాగా, ఈ ఏడాది ప్రపంచ కుబేరుల ఫోర్బ్స్ జాబితాలో భారత్ నుంచి రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ 40.1 బిలియన్ డాలర్ల సంపదతో 19వ స్థానంలో నిలిచారు. కాగా ఈ ఏడాది ముఖేశ్ అంబానీ సంపద 536 మిలియన్ల మేర తగ్గినట్టుగా ఫోర్బ్స్ తెలిపింది. అంబానీతో కలుపుకొని మొత్తం 41 మంది ఈ జాబితాలో స్థానం సంపాదించుకున్నారు. అంబానీ తరువాత విప్రో అధినేత అజీమ్ ప్రేమ్‌జీ 18.8 బిలియన్ డాలర్ల సంపదతో 58వ స్థానంలోను, 18.5 బిలియన్ డాలర్ల సంపదతో ఉక్కు దిగ్గజం లక్ష్మి మిట్టల్ 58వ స్థానంలోను, ఐటీ సర్వీసుల దిగ్గజం హెచ్‌సీఎల్ అధినేత శివ్‌నాడర్ 14 బిలియన్ డాలర్ల సంపదతో 98వ స్థానంలోను, దిలీప్ సంఘ్వీ 12.8 బిలియన్ డాలర్ల సంపదతో 115వ స్థానంలో చోటు దిక్కించుకున్నారు.

ఫోర్బ్స్ జాబితాలో టాప్-15 కుబేరులు

జెఫ్ బెజోస్	చార్లెస్ కోచ్
బిల్ గేట్స్	డేవిడ్ కోచ్
వారెన్ బఫెట్	లారీ ఎల్లిసన్
బెర్నార్డ్ ఆర్నాల్ట్ అండ్ ఫ్యామిలీ	మైఖేల్ బ్లూమ్బెర్గ్
	లారీ పేజ్
మార్క్ జుకర్‌బర్గ్	సర్జీ బ్రిన్
అమంగియో ఒర్టెగా	జిమ్ వాల్టన్
కార్లోస్ స్లిమ్ హెల్ అండ్ ఫ్యామిలీ	ఎస్. రాబ్సన్ వాల్టన్
	ముఖేష్ అంబానీ (19)

కొచ్చర్, శిఖాలకు విచారణ సమన్లు



ముంబయి: పంజాబ్ నేషన్ బ్యాంకులో(పీఎన్‌బీ) వజ్రాల వ్యాపారీ మోడీ చేసిన భారీ కుంభకోణపు దర్యాప్తు వేగంగా సాగుతోంది. ఈ కేసునకు సంబంధించి 'సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్' (ఎస్‌ఎఫ్‌ఐవో) బ్యాంకు అధికారులకు సమన్లు జారీచేసింది. ప్రయివేటు రంగంలో అతిపెద్ద బ్యాంకులైన ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంకుల అధినేత్రులకూ ఎస్‌ఎఫ్‌ఐవో సమన్లు జారీ చేయడం విశేషం. ఐసీఐసీఐ బ్యాంక్ అధినేత్రి చందాకొచ్చర్, యాక్సిస్ బ్యాంక్ ఎండీ శిఖా శర్మతో పాటు మొత్తం 31 బ్యాంకులకు చెందిన అధికారులకు ఎస్‌ఎఫ్‌ఐవో నుంచి సమన్లు జారీ చేస్తూ వారిని ముంబయిలోని తమ కార్యాలయానికి రావాల్సిందిగా కోరింది. పీఎన్‌బీలో భారీ కుంభకోణానికి పాల్పడి విదేశాలకు పారిపోయిన నీరవ్ మోదీ, మోహుల్ చౌక్సిలకు సంబంధించే వీరికి నోటీసులు అందినట్టుగా సమాచారం. అయితే నీరవ్ మోదీ సంస్థలతో తమకేమీ సంబంధం లేదని, చౌక్సికి చెందిన గీతాంజలి గ్రూప్‌నకు మాత్రమే తాము రుణం అందించినందుకే ఎస్‌ఎఫ్‌ఐవో నుంచి తమకు సమన్లు అందినట్టుగా ఐసీఐసీఐ బ్యాంకు తెలిపింది. అయితే చోక్సీకి ఐసీఐసీఐ బ్యాంకు ఎంత రుణం అందించన్న విషయాన్ని.. ఆ బ్యాంకు బయటకు వెల్లడించలేదు. యాక్సిస్ బ్యాంకు కూడా గీతాంజలి గ్రూప్‌కు భారీగా రుణం ఇచ్చినట్టు తెలుస్తోంది. మొత్తం అయిదు ప్రధాన బ్యాంకులకు చెందిన ఎండీలకు ఈ నోటీసులు జారీ అయినట్టుగా తెలిసింది. కాగా, మరోవైపు గీతాంజలి గ్రూప్ బ్యాంకింగ్ ఆపరేషన్స్ వైస్-ప్రెసిడెంట్ విపుల్ చిటిలియాను సీబీఐ అధికారులు ముంబై ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకుంది. పీఎన్‌బీ స్కామ్‌పై ఆయన్ను సీబీఐ ప్రశ్నిస్తోంది. సీబీఐ ఇప్పటి వరకు ఈ కేసులో 16 మందిని అరెస్ట్ చేసింది. ఈ వార్తల నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంకు షేరు, యాక్సిస్ బ్యాంకు షేరు నష్టాల బాట పట్టాయి.


తెలుగు రాష్ట్రాల ఆస్తుల విభజన జరుగుతూ... ఉంది

- కేంద్ర ప్రభుత్వం వెల్లడి

నవతెలంగాణ-న్యూఢిల్లీబ్యూరో

తెలంగాణ, ఏపీ మధ్య ఉమ్మడి సంస్థల ఆస్తుల విభజన జరుగుతూ... ఉందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. విభజన చట్టంలోని షెడ్యూల్ తొమ్మిదిలో పొందుపరిచిన మొత్తం 89 సంస్థలకుగాను షీలాభీడే కమిటీ.. ఇప్పటి వరకు 71 సంస్థల విభజన పూర్తి చేసిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హన్సరాజ్‌గంగారాం అహిర్ లోక్‌సభలో ఓ ప్రశ్నకు ఇచ్చిన రాతపూర్వక సమాధానంలో వివరించారు. ఏపీ ఎంపీ అవంతి శ్రీనివాస్ ఉమ్మడి సంస్థల ఆస్తుల విభజనపై ఈ మేరకు ప్రశ్నించారు. షెడ్యూల్ పదిలో పొందుపరిచిన సంస్థల వివరాలను తెలియజేయాల్సిందిగా రెండు రాష్ట్రాలకు లేఖలు రాసినట్టు తెలిపారు. ఉన్నత విద్యాసంస్థల విభజనకు సంబంధించి జనాభా నిష్పత్తిన ఆస్తులు పంచుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిందని వివరించారు. అయితే రెండు రాష్ట్రాలు ఇందుకు అంగీకరించకపోతే ఓ కమిటీని నియమించాలని కేంద్రానికి సుప్రీంకోర్టు ఆ తీర్పులో పేర్కొందని తెలిపారు. సుప్రీం ఆదేశాలకు అనుగుణంగా ఏపీ, తెలంగాణ నుంచి ఒక్కో సభ్యుడితో కమిటీని ఏర్పాటు చేశామని వివరించారు. ఆ కమిటీ చివరగా గతేడాది జనవరి 13న సమావేశమైందని తెలిపారు. అయితే ఉన్నత విద్యాసంస్థల ఆస్తుల విభజనపై ఏకాభిప్రాయం కుదరలేదని తెలిపారు.

ప్రజల కలలు సాకారం కావాలి : కేటీఆర్



నవతెలంగాణ-కోదాడ

తెలంగాణ ప్రజల ఆకాంక్షలు సాకారం కావాలనే లక్ష్యంతో కేసీఆర్ పాలన సాగిస్తున్నారని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లకు శంకుస్థాపన అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ వస్తే విద్యుత్ ఉండదని, నీళ్లు రావని కాంగ్రెస్, టీడీపీ నాయకులు అవాకులు చెవాకులు పేలారని, నేడు వారి నోళ్లను మళ్లీ తెరవకుండా పాలన సాగిస్తున్నామని అన్నారు. గత పాలకులు ఫ్లోరోసిస్ సమస్యను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. రైతాంగం ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎరువులు, విత్తనాలు, విద్యుత్‌ను సకాలంలో అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఎకరానికి రూ.4వేల పెట్టుబడిని అందిస్తామని, రైతు కుటుంబంలో యజమాని చనిపోతే రూ.5లక్షల బీమా అందించనున్నట్టు కేసీఆర్ ప్రకటించారన్నారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను మూడేండ్లలోనే పూర్తిగా అమలు చేశామన్నారు. ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతాంగ సమస్యలను పరిష్కరించే దిశగా కేసీఆర్ పాలన సాగిస్తున్నారన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో శాసనమండలి వైస్ చైర్మెన్ నేతి విద్యాసాగర్, ప్రభుత్వ విప్ సునితామహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు.

కేటాయింపులు ఘనం.. విడుదల అధమం

- పీఆర్ ఇంజినీరింగ్‌లో బిల్లుల పెండింగ్
- పనుల్లో ఆలస్యం
- ఆందోళనలో వర్క్‌ఏజెన్సీలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖకు రాష్ట్రం ఆవిర్భావం తొలినాండ్లలోనే సర్కారు భారీగా నిధులు కేటాయించింది. దాదాపు నాలుగేండ్లకు సరిపడా బడ్జెట్‌ను ఇచ్చింది. అయితే ఒకేసారి నిధులు విడుదల చేస్తామని చెప్పినా, ఆచరణలో కార్యరూపం దాల్చలేదు. అవి అప్పుడప్పుడు మాత్రమే విదిల్చింది. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, పంచాయతీల భవనాల నిర్మాణం, ఆయా ప్రభుత్వ శాఖల జిల్లా కార్యాలయాల నిర్మాణం, శాఖాపరమైన కంప్యూ టరీకరణ, రాష్ట్ర కార్యాలయం నిర్వహణ, గ్రామీణ రోడ్ల నిర్మాణం(సీఆర్‌ఆర్) గ్రామీణ రోడ్ల నిర్వహణ(ఎంఆర్‌ఆర్). నాబార్డు పనుల కోసం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఇచ్చిన ప్రతిపాదనలను ప్రభుత్వం అమోదించింది. ఒకేసారి నిధులు ఇస్తామని చెప్పినా, అది జరగలేదు. గ్రామీణ రోడ్లు తళతళా మెరవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. ఆమేరకు నిధులు ఇవ్వడంలో మాత్రం సర్కారు వెనుక పడింది.పను లు జరిగినా బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం చోటు చేసు కున్న ది. ఇప్పుడు కూడా వర్క్ ఏజెన్సీలకు వందల కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించాల్సి ఉండటమే ఇందుకు సాక్ష్యం.

మొత్తం కేటాయింపులు

రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేండ్లుగా పంచాయ తీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పరిధిలో ఆయా పనుల కోసం మొత్తం రూ.7948 కోట్లు మంజూరు చేసింది. వీటి ద్వారా 24,590.94 కిలోమీటర్ల మేర రోడ్లు, 631 బ్రిడ్జీలు, 118 భవనాలు నిర్మించాలని ఇంజినీరింగ్ యంత్రాంగం ప్రతిపాదించింది.



పంచాయతీలతో పాటు మండల పరిషత్ భవనాలు, ఇతర పనులు ఆయా పథకాల కింద పనులు చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. కాగా మూడేండ్లలో స్వల్ప లక్ష్యాలను మాత్రమే సాధించగలిగారు. 2017, మార్చి నాటికి అనుకున్న లక్ష్యంలో 5355.69 కిలోమీటర్ల రోడ్లు వేశారు.120 బ్రిడ్జీలను నిర్మించారు. మరో 22 పంచా యతీ భవనాలతోపాటు మండల పరిషత్ భవనాలను కట్టారు. ఈ సందర్భంగా సుమారు రూ.1772.66 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. మిగతా నిధులు క్యారీపార్వర్డ్ అయ్యాయి. అయితే ఇప్పటికీ వర్క్‌ఏజెన్సీలకు బిల్లులు ఇవ్వ డంలో అలసత్వం కనిపిస్తున్నది. ఒక్కోసారి బడ్జెట్ రిలీజ్ ఆర్డర్(బీఆర్‌వో) ఇచ్చినా, రాష్ట్ర గణాంక శాఖ ద్వారా ప్రభుత్వం ఫ్రీజింగ్ పెట్టి నిధులు విడుదల కాకుండా అడ్డుకుంటున్నది.

మూడు రకాల నిధులు

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ ఆయా పనులను మూడు రకాల నిధులతో చేపట్టింది. ఒకటి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్లు కాగా, కేంద్రం నుంచి వచ్చే ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన(పీఎంజీఎస్‌వై), కేంద్ర ప్రభుత్వం రంగ సంస్థ నాబార్డు ద్వారా కొన్ని నిధులను సమకూర్చుకుంది. నాలుగేండ్లుగా కలిపి రూ.7948.09 కోట్లుగా ఉంది. ఇందులో కేవలం రూ. 4991.19 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. కాగా దాదాపు 2956.9 కోట్లు వచ్చే ఆర్థిక సంవత్సరానికి క్యారీపార్వర్డ్ చేసే అవకాశం ఉంది.

నెల రోజుల్లో రూ.2956 కోట్లు ఖర్చయ్యేనా...?

గత నాలుగేండ్ల కాలంలో రూ.2956.9కోట్లు 2018-19 ఆర్థిక సంవత్సరానికి క్యారీపార్వర్డ్ అవనున్నాయి. ఈనెలలో ఖర్చు చేయడానికి అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. ఒకవైపు పనులు జరుగుతున్నా, మరోవైపు సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ నిధులు ఈ ఏడాదికి మురిగిపోయినట్టేనని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు.

ఈ ఏడాది రూ.3803.67 కోట్లు

2017-18 ఆర్థిక సంవత్సరంలోనూ ప్రభుత్వం బడ్జెట్లో భారీగానే నిధులు చూపించింది. పాత పనులతోపాటు కొత్త వాటికి నిధులు మంజూరు చేశారు. దాదాపు 4683.90 కిలోమీటర్ల రోడ్లు, 467 బ్రిడ్జీలు, 96 భవనాలను నిర్మించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటి కోసం రూ.3803.67 కోట్లను ప్రతిపాదించారు. ఇందులో 1070.61 కిలోమీటర్ల రోడ్లు, 112 బ్రిడ్జీలు, 16 భవనాల పని పూర్తిచేశారు. ఇందుకోసం రూ.1058.79 కోట్లను మాత్రమే వ్యయం చేశారు. కాగా పాత పనులకు సంబంధించిన బిల్లులు రూ.353.02 కోట్లు ఉండగా, రూ.706.77 కోట్లు వాస్తవంగా ఖర్చయ్యాయి.

నిధులు, ఖర్చు వివరాలు(రూ.కోట్లల్లో)

సంవత్సరం	ప్రతిపాదన	ఖర్చు
2014-15	2169.64	510
2015-16	1649.74	1649.74
2016-17	2499.70	1772.66
2017-18	3803.67	1058.79
మొత్తం	7948.09	4991.06

తల్లీకూతుళ్ల ఆత్మహత్యాయత్నం

- తల్లి, చిన్న కుమార్తె మృతి
- పెద్ద కుమార్తె పరిస్థితి విషమం

నవతెలంగాణ-దేవరకొండ

భార్యాభర్తల మధ్య ఏర్పడిన తగాదాల నేపథ్యంలో తనకు, తన పిల్లలకు అన్యాయం జరుగుతుందని ఆందోళనకు గురైన తల్లి ఇద్దరు కుమార్తెలకు విషం తాగించి, తానూ తాగింది. తల్లి, చిన్న కుమార్తె మృతిచెందారు. పెద్ద కుమార్తె పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన నల్లగొండ జిల్లా దేవరగొండ పట్టణంలో మంగళవారం జరిగింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుగొమ్ము మండలం కాశరాజుపల్లి గ్రామానికి చెందిన బొమ్ము అచ్చయ్యకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య బొమ్ము రాములమ్మ(35)కు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు. ఐదేండ్ల కింద అదే గ్రామానికి చెందిన అంజమ్మకు చందంపేట మండలం పెద్దమూల గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. ఆ తర్వాత ఆమె విడాకులు తీసుకుంది. అంజమ్మను కూడా అచ్చయ్య వివాహం చేసుకున్నాడు. ఈమెకు ఒక కుమారుడు ఉన్నాడు. ఈ క్రమంలో కొంతకాలంగా అచ్చయ్య, రాములమ్మ మధ్య గొడవలు జరుగుతున్నాయి. సోమవారం దేవరకొండ పట్టణంలో పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుకున్నారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో మంగళవారం కూడా చర్చలు జరిపేందుకు ఇరువర్గాల వారు పట్టణానికి వచ్చారు. పంచాయితీ విషయమై మాట్లాడేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో తనకు, తన పిల్లలకు అన్యాయం జరుగుతుందని రాములమ్మ మనస్తాపానికి గురైంది. పట్టణంలోని ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న లత, ఐదో తరగతి చదువుతున్న ప్రియాంక(10), మూడో తరగతి చదువుతున్న రామరాజును తల్లి బయటకు తీసుకొచ్చింది. అనంతరం పురుగుల మందు కొని ఇద్దరు కుమార్తెలకు తాగించి, తానూ తాగింది. విషయం గమనించిన బంధువులు వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకుపోతుండగా మార్గమధ్యలో రాములమ్మ మృతిచెందింది. ప్రియాంక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. లత పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జనగాం ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గీత కార్మికులను అక్రమంగా అరెస్టు చేసి అవమానపరిచిన జనగాం ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. కార్మికులు ప్రభుత్వానికి చెల్లిస్తున్న రూ.15 కోట్ల పన్నును రద్దు చేస్తామంటూ ఎక్సైజ్‌శాఖ మంత్రి పద్మారావు ప్రకటించినప్పటికీ అధికారులు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకపోతుల రమణ ఒక ప్రకటనలో విమర్శించారు. పన్నులు చెల్లించొద్దంటూ మంత్రే స్వయంగా ప్రకటించారని గుర్తుచేశారు. ఈ అంశాన్ని పట్టించుకోని అధికారులు బలవంతంగా పన్నులు వసూలు చేస్తున్నారు.. చెల్లించని వారిపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం జనగాం పట్టణంలోని తాటి వనాల్లోకి వెళ్లిన ఎక్సైజ్ అధికారులు అక్కడి గీత కార్మికులను నానా దుర్భాషలాడారని పేర్కొన్నారు. వారిని అరెస్టు చేసి లాకప్‌లో బంధించి అవమానపరిచారని తెలిపారు. ఈ చర్యలను నిరసిస్తూ తమ సంఘం ఆందోళన చేపట్టిందని వివరించారు. దాంతో కార్మికులను వదిలి పెట్టారని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో అనేక చోట్ల జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

18మందిపై మాల్‌ప్రాక్టిస్ కేసులు

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల్లో భాగంగా మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు గణితం-1, బాటనీ, సివిక్స్, సైకాలజీ-1 పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు 5,17,055 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 4,92,952 మంది హాజరయ్యారు. ఈ పరీక్షల్లో మొత్తం 18మంది విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల, ఖమ్మం, కామారెడ్డి జిల్లాల్లో ఒక్కొక్కరు, నిజామాబాద్‌లో ఇద్దరు, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో ముగ్గురి చొప్పున, నాగర్‌కర్నూల్ జిల్లాలో ఐదుగురు విద్యార్థులపై కేసులయ్యాయి.





రేణుక సింగ్ : పర్యాటకులకు ఒక ప్లేస్ అంటూ ఉండనట్లే రేణుకకు కూడా సొంత ఉరూ అంటూ లేదనే చెప్పాలి. ప్రస్తుతం ముంబాయిలో ఉంటున్న అప్పటికి నాలుగు ఊర్లు మారింది. పర్యటన పట్ల ఇష్టం ఉండటంతో జాబును వదిలిపెట్టి. పర్యటననే జీవితంగా మలుచుకుంది. జీవితమే శాశ్వతం కానప్పుడు ఇక ఒక జాబ్ అంటూ మనిషికి ఎందుకూ అంటూ ఆమెకు.. నచ్చిన పని కొంతకాలం చేస్తూ కొంత కూడబెడుతూ పర్యటన చేయడం అలవాటు చేసుకుంది. మొదట్లో రైటర్‌గా, నవలా రచయితగా, స్క్రిప్ట్ రైటర్‌గా పనిచేసినప్పటికీ వేటిలో ఆనందం కనిపించకపోవడంతో ట్రావెల్ బ్లాగ్‌నే వృత్తిగా మలుచుకుంది. తను తిరిగిన ప్రదేశాలను, బంధించిన చిత్రాలను ఆ బ్లాగ్‌లో ఉంచుతూ ప్రఖ్యాత బ్లాగర్‌గా పేరు సంపాధించింది.
బ్లాగ్: http://www.renuka-voyagerforlife.com/

చారుకేసి రమదూరై : బెంగుళూరులో నివసిస్తున్న చారుకేసి రమాదురై ట్రావెల్ ఫ్రీలాన్స్ రైటర్‌గా గత 11 సంవ్సరాలుగా పనిచేస్తుంది. ఇండియా వంటి దేశాల్లో ట్రావెల్‌ను వృత్తిగా చేసుకున్న వాళ్ళు వేళ్ళమీద లెక్కపెట్టే సంఖ్యలో ఉంటే వాళ్ళలో ముందు వరుసలో ఉండే వ్యక్తి రమాదురే. ఇప్పటికే ఆరు ఖండాలు, 42 దేశాలు, భారతదేశంలో 22 రాష్ట్రాలు చుట్టేసిన ఆమె తన అనుభవాలను నాలుగు వందలకు పైగా సోర్టీస్‌గా రచించింది. ఆ స్టోరిస్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ట్రావెల్ మాగజైన్స్ అయిన బీబీసీట్రావెలర్, సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్, సింగపూర్ ఎయిర్‌లైన్స్, ఔట్‌లుక్ ట్రావెలర్, జెట్ వింగ్ వంటి వాటిలో ప్రచురితమైంది. స్వతహాగా రైటర్ కావడం, దాంతో పాటు ఫొటో గ్రాఫర్ కావడంతో గత 14 సంవత్సరాలుగా ట్రావెల్ బ్లాగ్‌ను నడుపుతుంది. సోలో ట్రావెల్ చేయాలనుకునే వాళ్ళకి ఈమె బ్లాగ్ మంచి సోర్స్...
బ్లాగ్ : http://charukesi.com/itchyfeet/



పర్యటనే వారి జీవితం...

పొద్దునలేస్తే పొట్టచేత బట్టుకుని ఉరుకులు పరుగులు.. అదే పనిగా పనిచేస్తూ నెల జీతానికి జీవితాన్ని తాకట్టుపెడుతూ బ్యాంక్ బాలెన్సులూ.. తెచ్చిపెట్టుకున్న నవ్వులూ.. బలవంతపు బంధాలనూ, పిప్పిలోంచి ఆనందం పిండుకుందామనే ఆశలు కొందరివైతే... వీలైనంత ఆహారాన్ని పొట్టలోకి కుక్కుతూ, జీవితంలో ఆనందం కోసం ఎగబడుతూ.. డబ్బే లోకంగా నకిలీ ఆనందాన్ని కొనుక్కుంటూ ప్రకృతినీ, ప్రపంచాన్ని తమ కాళ్ళకింద శాసించాలనుకుటారు ఇంకొందరు. ఈ యాంత్రిక ప్రపంచానికి దూరంగా ప్రకృతి ఒడిలో తమతో తాము ఉండాలనుకుంటారు. తమలోని ఆనందాన్ని.. భావాలనీ .. భావోద్వేగాలని అన్వేషించాలనుకుంటారు. తమకీ ప్రకృతికీ ఒక అనుబంధాన్ని ఏర్పరచుకుంటారు, ప్రకృతి రహస్యాలని వింటారు. పరికిస్తారు.. ఆనందిస్తారు.. కాలువగట్టున కూర్చొని ఉదయిస్తున్న సూర్యుడినీ.. నిద్రలేస్తున్న ప్రకృతినీ ఆస్వాదిస్తారు. నీటివలయాల్లో విశ్వరహస్యాలని శోధిస్తారు. ఎగిరే పక్షి స్వేచ్ఛ తమదిగా చేసుకుంటారు. విచ్చుకున్న పువ్వులోని నవ్వు వాళ్ళ ముఖంలో కనిపిస్తుంది. తమలోకి తామూ తొంగి చూసుకోవడానికి, ఆ ప్రకృతిని తమదిగా చేసుకోవడానికి అప్పుడప్పుడు ఆ ప్రకృతిలోకి పయనించే వాళ్లు కొందరైతే... శాశ్వతంగా ఆ ప్రకృతి వెంటే తిరిగేవారు మరి కొందరు. అలాంటి వాళ్ళే ఈ పది మంది పర్యాటక ప్రేమికులు.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆ పదిమంది సోలో పర్యటకుల గురించి జర దేఖో పాఠకుల కోసం....

మృదుల త్రివేది : ఐఐటి కాన్పూర్‌లో పిహెచ్‌డీ చేసిన మృదుల 2005 నుంచి ట్రావెల్ బ్లాగింగ్‌ను వృత్తిగా చేసుకుంది. స్వతహాగా స్పోర్ట్స్ ఉమెన్ కావడంతో తరచూ పర్యటనలు చేసేది. క్రమంగా ఆదే వ్యాపకంగా మారడంతో తన జాబ్‌ను కూడా వదిలేసి పర్యటననే వృత్తిగా చేసుకుంది. తాను చూసిన, పర్యటించిన ప్రదేశాల గురించి తన బ్లాగ్‌లో రాస్తూ పోయింది. ఆమె బ్గాగ్ రాతలు కొన్నినెలల్లోనే బిబిసి, ద గార్డియన్, నేషనల్ జియోగ్రఫిక్ లో ప్రచురితం కావడమే కాకుండా 2007 సంవత్సరానికి గానూ ఇండియా వెబ్‌బ్లాగ్ అవార్ట్‌ను సొంతం చేసుకుంది. 2012 మేలో మలేషియా ప్రభుత్వ పర్యాటకు శాఖ అమెను "బ్లాగింగ్ ఆండ్ టూరిజం" అనే అంశంపై ఉపన్యసించడానికి అహ్వానించింది.
మృదుల త్రివేది **బ్లాగ్** :http://traveltalesfromindia.in/



అనురాధ శంకర్ : ఒక గృహిణిగా, యాత్రికురాలిగా, ఫ్రీలాన్స్ రైటర్‌గా ప్రఖ్యాతి గాంచిన మరో వ్యక్తి అనురాధ శంకర్. ఫిజిక్స్‌లో మాస్టర్స్ పూర్తిచేసిన ఆమె పిహెచ్‌డీలో ఎన్‌రోల్ కూడా చేసుకుంది. పెళ్లయ్యాక తరచూ భర్తతో టూర్‌కు వెళ్ళె ఆమె క్రమంగా దాన్నే వృత్తిగా చేసుకుంది. పెళ్లయిన స్త్రీలు ట్రావెల్ చేయడానికి ఇబ్బందులు పడతారు కానీ అనురాధ శంకర్ మాత్రం ఒంటరిగా ప్రయాణం చేయడంపైన ఇష్టం పెంచుకుంది. దేశంలోని వివిధ ప్రదేశాలను సందర్శిస్తూనే ఆసక్తి కరంగా అనిపించిన వాటిని వివిద మ్యాగజైన్స్‌కు, రాస్తూ ఉండేది. తర్వాత తనే ఒక బ్లాగ్‌ను మొదలుపెట్టి తన పర్యటన విశేషాలను పాఠకులతో పంచుకున్నది. అనురాధ శంకర్
బ్లాగ్ :http://www.awanderingmind. in/p/a bout.html





శివ్యనాథ్ : 23 ఏండ్ల శివ్యానాథ్ ప్రపంచాన్ని చుట్టి వచ్చేందుకు తన కార్పొరేట్ ఉద్యోగాన్ని వదులుకుంది. డెహ్రాడూన్‌లో గడిపిన తన బాల్యపు రోజుల్లో పర్వతాలకు అవతల ఏముండొచ్చు అనీ ఆలోచిస్తూ గడిపింది. సింగపూర్లో తన గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తరువాత, సింగపూర్ టూరిజం బోర్డులో జాయిన్ అయింది. ఉద్యోగం చేస్తున్న సమయంలోనే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ట్రావెల్ బ్లాగర్లను ఫాలో కావడం మొద లెట్టింది. 2011లో ఆమె తన జాబుకు 2 నెలలు సెలవు పెట్టి పశ్చిమ యూరోప్ అంతటా చుట్టి వచ్చింది. ఈ ప్రయాణయే ఆమెను జాబు విడిచిపెట్టి, దేశాల గుండా ప్రయాణం చేసేలా చేసింది. తన పర్యటన అనుభవాలను ఎప్పటికప్పుడు తన బ్లాగ్‌లో రాస్తూ 2013 సంవత్సరానికిగానూ ఉత్తమ ట్రావెల్ బ్లాగర్ అవార్డ్‌ను కూడా సొంతం చేసుకుంది. **బ్లాగ్:** http://the-shooting-star.com/



అమృత దాస్ : షిల్లాంగ్‌కు చెందిన అమృత దాస్‌దీ మరో కథ. సౌత్ గోవాలోని పోర్చుగీసు విల్లాలో ప్రాపర్టీ మేనేజర్‌గా జాబ్ చేసేది. కానీ ప్రపంచ ప్రర్యటన పట్ల ఇష్టం ఉన్న ఆమె.. తన జీవితాన్ని ఉదయం 9 నుంచి 5 గంటల మధ్య కుదించడానికి ఇష్టం లేక 2014లో తన జాబ్‌ను వదిలేసింది. ప్రపంచాన్ని చుట్టేసేందుకు బయలుదేరింది. ఇప్పటికే దేశంలోని దాదాపు 20 రాష్ట్రాలను చుట్టివచ్చిన ఆమె, నేపాల్, స్విట్జర్లాండ్, ఇటలీ, సింగపూర్, ఇండోనేషియా, పారిస్ వంటి దేశాలను కూడా పర్యటించింది. ఈ పర్యటన అనుభవాలనే ప్రఖ్యాత ట్రావెల్ మాగజైన్స్‌లో రాస్తూ ఫ్రీలాన్స్ ట్రావెల్ రైటర్‌గా మారిపోయింది. దాంతో పాటూ కొత్తగా ట్రావెల్ రచనల కోసమే ఒక బ్లాగ్‌ను నడుపుతున్నది. **బ్లాగ్:** http://travellingidesofmarch.com/



అంకిత సిన్హా: న్యూజెర్సిలో ఉంటున్న ప్రవాస భారతీయురాలు. ట్రావెలింగ్ పట్ల ఇష్టం ఉండటంతో ఐటి జాబ్‌ను వదిలేసింది. 2011 చివరలో తన ఉద్యోగాన్ని వదిలేసి పర్యటనే తన హాబీగా చేసుకుంది. ఇప్పటికే 18 దేశాలను తిరిగొచ్చిన ఆమె తన అనుభవాలను 300 స్టోరీస్‌గా టావ్రెలింగ్ బ్లాగ్‌లో రాసింది. స్వయంగా తను చూసిన ప్రదేశాలు, చేసిన సాహస కృత్యాలను తన బ్లాగ్‌లో కళ్ళకు కట్టినట్లూ రాయడంతో అందరి దృష్టిని ఆకర్షించింది. క్రమంగా పర్యటననే తన వృత్తి, ప్రవృత్తిగా చేసుకొని త్వరలోనే అవుట్‌బ్యాక్ వెంచర్స్ అండ్ స్కైడైవింగ్ ఇన్ ఇండియా అనే సంస్థలను స్థాపించింది ఈ రెండు కూడా టూరిజంతో ముడిపడినవే. ఆమె సోలోగా చేసిన పర్యటన విశేషాలను బ్లాగ్‌లో ప్రాచుర్యం పొందడంతో 2014లో బెస్ట్ ట్రావెల్ అవార్డ్, 2013లో ఐబిఎం అవార్డ్, స్పెయిన్‌ప్రభుత్వం 'విన్నర్ ఎట్ ఎక్సలెన్స్ ఇన్ ట్రావెల్' అవార్డ్ బహుకరించారు.
అకింత సిన్హా **బ్లాగ్**: http://www.ankionthemove.com/

- రూప ✆ 7661910634

పట్టుదల ఉండాలే కాని మహిళలు సాధించలేనిది అంటూ ఏదీ ఉండదు ఈ ప్రపంచంలో. ప్రపంచాన్ని చుట్టిన వారు మహిళా పర్యాటకలు చాలామంది వున్నారు. 27 ఏండ్ల కాసీ డీ పీకోల్ గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుని బద్దలు కొట్టింది. 2015 జులై 24 న మొదలు పెట్టిన తన ప్రపంచ యాత్రను 2017 ఫిబ్రవరి 2 వరకు ముగించింది. మన దేశంలో విభ అనే ఆవిడ ఒంటరిగా 80 దేశాలు చుట్టి వచ్చారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది ఉంటారు. నా ప్రయాణంలో పరిచయమైన కొంతమంది మహిళా పర్యాటకులతో నాలో దాచుకున్న కొన్ని మధురమైన అనుభవాలు "అంతర్జాతీయ మహిళ దినోత్సవం" సందర్భంగా మీ కోసం...



ఒంటరి యానం... ఓ సాహసం!

కెనడాలో : ఇక నా అనుభవాల విషయానికొస్తే కెనడాలోని వియా ట్రెయిన్‌లో ఉదయం ఐదు గంటలకు 84 ఏండ్ల ముసలావిడ కలిశారు. ఆమెతో మాట్లాడాను. ట్రెయిన్ ఐదు గంటలకి ఉంటే మీరు ఇంత త్వరగా ఎందుకొచ్చారని అడిగితే ఇది నా జీవిత కల. వియా ట్రెయిన్‌లో ప్రయాణం చేయాలని ఎప్పడినుంచో కలగన్నాను. ఇప్పుడు నేరవేరింది. అందుకే గంట ముందే స్టేషన్ కు వచ్చి కూర్చున్నాను అని తెలిపింది. అంత పెద్ద ముసలావిడ ఇంత ఉత్సాహంగా మాట్లాడుతుంటే ఆ... అని నోరు తెరిచాను. పిచ్చి చలి. ఆ చలిలో వణుకుతూ ఒక కాఫీ తాగుతూ నాలుగు గంటలు ఒక్కతే స్టేషన్‌లో గడిపింది. పర్యటనలకు, కోరికలకు వయసుతో సంబంధం లేదని ఆ క్షణం మనసులో అనుకున్నాను. ఇదొక మధురమైన అనుభవం.



ఐలాండ్‌లో : బోనీ రోజారియో అనే మహిళ గల్లపాగోస్ ఐలాండ్‌లో కలిశారు. తన ప్రయాణానికి అడ్డుగా వస్తుందేమోనని పెండ్లి కూడ చేసుకోలేదు. బోనీ రోజారియో ఐలాండ్ ద్వీపములో నెల రోజుల పాటు పేయింగ్ గెస్ట్‌లాగ రూమ్ తీసుకొని ఉంది. రోజుకి పది డాలర్లు అంటే ఆశ్చర్యపోయాను. సరే మీ రూమ్ చూడాలని అని అంటే తీసుకొని వెళ్ళింది. రూమ్‌లో టీవీ ముందు ఒక టేబుల్, బాత్ రూమ్ ఉంది. మరొక విషయం అక్కడికి వచ్చే స్పానిష్ యాత్రికులకు గైడ్‌లాగ ఆ నెల రోజులు పని చేసింది. ఇంగ్లీషు వచ్చి స్పానిష్ రాని వాళ్ళకి గైడ్‌లాగ పని చేస్తూ తను చూడదలచుకున్న ప్రదేశాలనన్నిటిని చూస్తుంది. అక్కడ నేను ఉన్నన్ని రోజులు ప్రతిరోజు కలిసేది. ఇప్పటికీ ఫేస్ బుక్‌లో మాట్లాడుతు ఉంటాను. చిలీ నుండి వచ్చిన ఆంద్రే అనే అమ్మాయి కూడ అక్కడే పరిచయం అయింది. తాను స్పానిష్, ఇంగ్లీషు పుస్తకాన్ని ట్రాన్స్‌లేట్ చేస్తుంది. తనకు ఇండియా చూడాలనే కోరికట.

జర్మనీలో : అమెరికా నుండి జర్మనీ వచ్చిన 50 ఏండ్ల మహిళ కలిశారు. తను ప్రతిరోజు రాత్రి హిట్లర్ కి సంబంధించిన సంతతిని, అతని చరిత్రని కనుక్కొనడానికి ఆ కారు డ్రైవర్‌తో వెళ్ళింది. ఏంటి అంత ధైర్యం వాడు చంపేస్తే అంటే నాకు చావంటే భయం లేదు. నేను అలాంటి వాటికి భయ పడను అన్నది. ఆమె ధైర్యసాహసాలకు మెచ్చుకున్నాను.

మొరాకోలో : అలాగే మొరాకోలో ఫ్రాన్స్ నుండి వచ్చిన ఆవిడ ను కలిశాను. బస్‌లో ప్రయాణిస్తుంటే తన వస్తువు ఏదో బస్ కింద పడిపోయింది. తనకు 50 ఏండ్లు ఉంటాయి. కాని చిన్న పిల్లల కిందకు దిగి వెంటనే బస్ కిందకు దూరి ఆ వస్తువు తీస్తుంటే ఆశ్చర్యపోయాను. నేను మొరాకోలో ఏడు రోజులు ఉన్నాను. తన గురించి కాస్త తెలుసుకున్నాను. తాను యోగా టీచర్. ఇండియా అంటే చాలా ఇష్టమని చెప్పారు. ప్రతి సంవత్సరం ఆరు నెలలు ఇండియాలో ఉంటుంది. ఇండియాకు వస్తే గోవాలో ఉంటుంది. హైదరాబాద్ వచ్చినప్పుడు మా ఇంటికి కూడా వచ్చారు.


బాంబేలో : బాంబే ఎయిర్ పోర్ట్‌లో ఒక అమ్మాయిని కలిశాను. తాను మారిషస్ నుండి వచ్చింది. ఇండియా చూడటానికి ఒక్కతే! అలాగే ఇండియా నుండి రోమ్‌కి వెళ్తున్న సమయంలో ఎయిర్ పోర్ట్‌లో 40 ఏండ్ల మహిళ పరిచయం అయింది. తనకు ఎయిర్ పోర్ట్‌లో ఇంగ్లీషులో పామ్ నింపడానికి కొంత సహాయం చేశాను. ఫ్లైట్ ఎక్కే వరకు ఆవిడ వాళ్ళ ఇంటికి రమ్మని పిలిచారు. మూడు రోజుల పాటు మా పిల్లలతో కలిసి వారి ఇంట్లో గడిపాం. చిన్న సహాయం, నోటి మాట ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఇలా చాలామందిని కలిశాను. ఈ రోజులలో ప్రతి స్త్రీ ఒంటరిగా ఏ ప్రదేశమైనా వెళ్ళగలదని అనడానికి ఎన్నో ఉదాహరణలు తీసుకోవచ్చు. ఇవన్నీ నా జీవితంలో మధురమైన అనుభవాలు.

- నర్మదా రెడ్డి,9849018510

సాహస యాత్రికులు...

సాహస యాత్ర, యాత్ర అనుభవాలు అనగానే రాహుల్ సాంకృత్యాయాన్, చే గువేరాల విశ్వదర్శనం, మోటార్ సైకిల్ డైరీస్ గుర్తొచ్చాయి. ఇక్కడా యాత్ర చేసింది ఒంటరిగానే. కానీ మహిళలు. మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లాడాన్నే సాహసకత్యంగా చూస్తున్న చోట, దేశాలు దాటడం మాములు విషయం కాదు. నిజంగా సాహసకత్యమే. బజారుకు పోతానే లక్ష జాగ్రత్తలు చెప్పడాన్ని చూస్తున్నాం. వీళ్లకు అట్లే చెప్పి ఉంటారు. వెళ్లొద్దనే చెప్పారు. అయినా వాళ్ళు చూడాలనుకున్న ప్రపంచానికి వారి జెండర్ అడ్డంకి కాలేదు. జెండర్ చట్రాలను దాటి ప్రపంచాన్ని వాళ్ళు అనుకున్నట్లుగా తిరిగి రాసిన కథలివి.

రాబిన్ డేవిడ్సన్



ఆస్ట్రేలియా ఎడారుల గుండా, ఖండపు కొసకు నాలుగు ఒంటెలు, ఓ కుక్కతో కలిసి 1700 మైళ్ళు చేసిన యాత్ర. ఆ క్రమంలో ప్రకతితో ప్రేమలో పడడం. అది తన దేహానికి, మైండ్ కి, విశ్వాసానికి విసిరే సవాళ్ళు. ఇంతకమునుపు ఎన్నడూ ఎదుర్కోని సవాళ్ళు. ఆ సవాళ్లను ఎదుర్కొంటూ తాను తెలుసుకున్న లోతులు. తన బలం. తన ధైర్యం. అక్షరీకరిస్తే ట్రాక్స్: " ఏ విమన్స్ సోలో ట్రాక్ ఆక్రాస్ 1700 మైల్స్ ఆఫ్ ఆస్ట్రేలియన్ అవుట్ బ్యాక్" చదువుతుంటే మనం ఒంటరిగా ఉన్నట్లు అనిపించదు. మనం వెంటనే భుజాన సంచి తగిలించుకుని గడపదాటాలి అనిపించేలా ఉంటుంది.

అమంద లింధౌట్

ఈ పేరు పత్రికలు చదివేవారికి కాస్త పరిచయం ఉండే ఉంటుంది. ప్రపంచ యాత్రకు బయలుదేరిన ఒక టీనేజర్ కథ. కథ అనడం అన్నా గాథ అనడం సబబు. ప్రపంచాన్ని చుట్టడానికి ప్రతి పెన్నీ దాచుకొని లాటిన్ అమెరికా, లావోస్, బంగ్లాదేశ్, ఇండియా, సిరియా, పాకిస్ధాన్ లు చుట్టింది. ఆమె ఒక ప్రఖ్యాత టివిలో జర్నలిస్టుగా పని చేయడానికి మునుపు ఇరాక్‌లో పర్యటించింది. కానీ 2008లో సోమాలియా పర్యటన పోయినప్పుడు 460 రోజులు అక్కడి మిలిటెంట్ల చేతిలో బందీగా ఉన్నది. బలవంతంగా ఇస్లాంలోకి మార్చిడి. లైంగిక దోపిడీకి గురి అయింది. ఆ స్థితుల నుండి తప్పించుకుని వెళ్లడం మాములు విషయం కాదు. అది ప్రాణాంతకమైనది. చివరికి తప్పించుకొని, ప్రపంచానికి తాను చాటిన విషయాలు ఒళ్ళు గగుర్పొడిచేవి. అయినా అవి ఏవి తన స్పిరిట్ ని దెబ్బతీయలేదని అంటారు. తన పుస్తకం " ఏ హౌస్ ఇన్ ద స్కై". ఆకాశంలో తాను నిర్మించాలకున్న కలలసౌధం ధ్వంసం అయిన. తిరిగి నిర్మించుకుంది. ఒక మహిళ యాత్రికురాలి పట్ల జరిగే అత్యంత జుగుప్సాకరమైన విషయాలు ఉన్న, చెక్కు చెదరని విశ్వాసమూ ఉన్న కథ.



సాహస యాత్రికురాళ్ళ కథలు

ఫెయిత్ కాన్లలోన్ కూర్చిన మహిళ సాహస యాత్రికురాళ్ళ కథలు "ఏ విమన్ ఆలోన్, ట్రావెల్ టెక్స్ ఫ్రమ్ ఆరౌండ్ ద గ్లోబ్". ఒంటరిగా యాత్రలు చేయాలనుకునే మహిళలు తప్పక చదవాల్సిన పుస్తకం. ప్రపంచాన్ని చుట్టిన ఒంటరి మహిళ కథలివి. సరైన ప్రణాళికతో కొందరు. అసలు ప్రణాళికలు అంటూ ఏమి లేకుండా వెళ్లాలనిపించి వెళ్లిన వాళ్ళు కొందరు. ఈ కథలన్నీ వారి పరిణామానికి గుర్తులు.



తాన్య షఫర్

ఆఫ్రికాకి యాత్ర కోసం పోవడమే కాదు. అక్కడి ప్రజలకు ఏదో చేయాలనే సంకల్పంతో పోయిన తాన్య గాథనే "సమ్‌బడీస్ హర్ట్ ఈస్ బర్నింగ్". ఘనా ఆఫ్రికాలో ఒకానొక దేశం. అక్కడికి ఓ సంవత్సరకాలం పాటు గడపడానికి వెళ్లడమే కాదు. ఆఫ్రికా ఖండంలో నిర్మించే బడులు, ఆసుపత్రులకు తానో వాలంటీర్ గా పనిచేసింది. ఒక దేశం నుండి మరొక దేశానికి అలానే పనిచేస్తూ పయనించింది. ఆ కాలమంతా తన రచన శక్తితో, తనకున్న సమయస్ఫూర్తి, నిజాయితీతో ఉత్తర అమెరికా సంస్కతి , ఆఫ్రికా ఖండ సంస్కతి మధ్య ఉన్న బేధాలను రాసింది.

- అల

ఈ శీర్షిక మీదే..

మీరు ఎన్నో ప్రదేశాలు చూసి ఉంటారు. మీ అనుభూతులను, ప్రయాణంలో ఎదురైన అనుభవాలను జరదేఖో పాఠకులతో పంచుకోండి..

jaradekhont @gmail.com

మా చిరునామా.. నవ తెలంగాణ తెలుగు దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ఫ్లాట్ నెం. 21/1, ఆజమాబాద్, ఆర్.టి.సి కళ్యాణ మండపం సందు, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 500020

మిక్స్‌డ్ గోల్డ్ గురి

- దీపక్, మెహులిలకు కాంస్య పతకం
- షూటింగ్ ప్రపంచకప్

ఓం ప్రకాశ్ జోడీగా మనుకు మరో పసిడి



మెక్సికో : షూటింగ్ ప్రపంచకప్‌లో భారత్ గన్ గర్జిస్తోంది. ఏడాది ఆరంభ వరల్డ్‌కప్‌లోనే పతకాల పంట పండిస్తోన్న టీమ్ ఇండియా షూటర్లు.. భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేర్చారు. 16 ఏండ్ల వయసులోనే సీనియర్ ప్రపంచకప్‌లో పసిడి పతకం సాధించిన పిన్న వయస్కురాలిగా రికార్డు సృష్టించిన మను భాకర్.. మంగళవారం మరో స్వర్ణం సాధించేసింది. ఈ సారి 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో అదరగొట్టిన మను భాకర్ వరల్డ్‌కప్‌లో రెండో గోల్డ్ ఖాతాలో వేసుకున్నది. ఓం ప్రకాశ్ మితర్వాల్ జోడీగా బరిలోకి దిగిన మను భాకర్ ఔరా అనిపించింది. మరో ఆరు రౌండ్లు మిగిలి ఉన్న సమయంలో జర్మనీ జోడీ కంటే 0.1 పాయింట్ల వెనుకంజలో కొనసాగింగిన మను, ఓం జోడీ పోటీ పూర్తయ్యేసరికి వారి కంటే ఓ పాయింట్ ఆధిక్యంలో నిలిచింది. తొలి దశలో 98.7 పాయింట్లు సాధించిన మను, ఓం లు నాల్గో స్థానంలో నిలిచారు. రెండో దశకు వచ్చేసరికి 200.0 పాయింట్లతో రెండో స్థానానికి చేరుకున్నారు. ఆఖరి రౌండ్‌కు ముందు 377.2తో రెండో స్థానంలో ఉన్న మను జోడీ.. ఆఖరి రౌండ్లో అత్యధికంగా 39.7 పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకున్నది. 476.1తో మను భాకర్, ఓం ప్రకాశ్‌లు స్వర్ణం సాధించగా.. జర్మనీ జోడీ 475.2తో రజతం, ఫ్రాన్స్ జంట 415.1తో కాంస్యం దక్కించుకున్నారు. భారత్‌కే చెందిన మరో జోడీ రిజ్వి, అగర్వాల్‌లు 372.4తో కాంస్య పోరులో భంగపడ్డారు. వ్యక్తిగత విభాగంలో రిజ్వి పసడి పతకం సాధించిన సంగతి తెలిసిందే. ఇక పది మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో భారత్‌కు కాంస్యం దక్కింది. దీపక్ కుమార్, మెహులీ ఘోష్ జోడీ 435.1తో పతకం సొంతం చేసుకున్నది. 502.0 పాయింట్లతో చైనా అగ్రస్థానంలో నిలువగా, 498.4తో రోమానియా జంటకు రజతం లభించింది.

లంకతో తొలిపోరులో యువభారత్‌కు తడబాటు. ముక్కోణపు సిరీస్ నిదాస్ ట్రోఫీ ప్రయాణాన్ని రోహిత్ నేతృత్వంలోని భారత్ ఓటమితోనే మొదలెట్టింది. ఓపెనర్ శిఖర్ ధావన్ ధనాధన్ అర్థ శతకంతో గర్జించినా.. సమిష్టిగా ఆడిన లంకేయులు సీనియర్స్ లేని భారత్‌కు చాలా రోజుల తర్వాత లంక గడ్డపై ఓటమి రుచి చూపారు. కుశాల్ పెరీరా హాఫ్ సెంచరీతో రాణించి లంక విజయంలో కీలక భూమిక వహించాడు.

ధావన్ దంచినా..

తొలి పోరులో శ్రీలంక చేతిలో భారత్ పరాజయం

- రాణించిన కుశాల్ పెరీరా
- ముక్కోణపు టీ20 సిరీస్

నవ తెలంగాణ-కొలంబో

నిదాస్ ట్రోఫీలో హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే ఓటమి ఎదురైంది. సీనియర్ ఆటగాళ్లు జట్టులేని వేళ రోహిత్ శర్మ సారథ్యంలోని యువ భారత్‌ను శ్రీలంక ఐదు వికెట్ల తేడాతో ఓడించింది.



టీమ్ ఇండియా ఓపెనర్ శిఖర్ ధావన్ (90, 49 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) విజృంభించటంతో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఐదు వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. కాపాడుకోగల లక్ష్యమే అయినా భారత బౌలర్లు తడబాటుకు గురయ్యారు. వికెట్లు పడగొట్టటంలో సఫలమైనా.. ఒత్తిడిలో పరుగుల కట్టడి చేయలేకపోయారు. పొట్టి క్రికెట్‌లో బంతికి బంతికి సమీకరణం మారుతుంది. ప్రేమదాస మైదానంలో టీమ్ ఇండియా విషయంలో ఇదే జరిగింది. ఓ దశలో భారత్ గెలుపు దిశగా అడుగులేసినా ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్ అంచనాలకు మించి ఆడారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కుశాల్ పెరీరా (66, 37 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) సహా లంక ఆటగాళ్లు సమిష్టిగా రాణించారు. దీంతో మరో తొమ్మిది బంతులు మిగిలుండగానే లంక లక్ష్యాన్ని ఛేదించేసింది. భారత్ రెండో పోరులో బంగ్లాదేశ్‌తో గురువారం తలపడనున్నది.

ధావన్ ధనాధన్ : టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు శుభారంభమేమీ దక్కలేదు. ఇన్నింగ్స్ నాలుగో బంతికే పరుగులేమీ చేయకుండానే సారథి రోహిత్ శర్మ (0) ఔటయ్యాడు. ఆ తర్వాత 9 పరుగుల వద్ద సురేశ్‌రైనా.. నువాన్ ప్రదీప్ బంతికి బౌల్డయ్యాడు. ఈ క్రమంలో వచ్చిన మనీశ్ పాండే (37, 35 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్)తో కలిసి శిఖర్ ధావన్ (90) ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఎవరు బంతులేసినా సరే ఎదురుదాడికి దిగాడు. మనీశ్ పాండే కాస్త నెమ్మదిగా ఆడినా పరుగులు సాధించాడు. వీరోచిత ఫామ్ కనబరచిన ధావన్ అదే ఊపులో వరుస బౌండరీలు, సిక్సర్లతో అర్ధశతకం సాధించాడు. ధనంజయ డిసిల్వా వేసిన 10.5వ బంతిని బౌండరీకి తరలించి ఐదో అంతర్జాతీయ టీ20 అర్ధశతకం సాధించాడు. ధావన్, మనీశ్ కలిసి మూడో వికెట్‌కు 95 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ, జట్టు స్కోరు 104 వద్ద మనీశ్‌ను మెండిస్ ఔట్ చేశాడు. ఆపై కాస్త వ్యవధిలోనే ఆరు సిక్సర్లు, ఆరు ఫోర్లతో చెలరేగిన ధావన్‌ను గుణతిలక పెవిలియన్ బాట పట్టించాడు. శతకానికి పది పరుగుల దూరంలో ధావన్ వికెట్ కోల్పోయాడు. 18వ ఓవర్ ఆఖరు బంతిని షాట్ ఆడబోయిన ధావన్ ఫీల్డర్ తిసారా పెరీరాకు క్యాచ్ ఇచ్చాడు. చివర్లో రిషబ్ పంత్ (23, 23 బంతుల్లో), దినేశ్ కార్తీక్ (13 నాటౌట్)లు మెరవడంతో నిర్ణీత ఓవర్లలో టీమ్ ఇండియా ఐదు వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. శ్రీలంక బౌలర్లలో దుశ్మంత చమీరా రెండు వికెట్లు పడగొట్టాడు. నువాన్ ప్రదీప్, జీవన్ మెండిస్, దనుష్క గుణతిలక తలో వికెట్ తీసుకున్నారు.

కుశాల్ మెరుపులు : భారత్ నిర్దేశించిన 175 పరుగుల లక్ష్యాన్ని ఛేధించే క్రమంలో ఆరు ఓవర్లలోపే లంక ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. అయినా, వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ కుశాల్ పెరీరా రాణించాడు. నిలకడగా ఆడి ఆ జట్టును ఆదకున్నాడు. అంతకుముందు ఉనద్కత్ వేసిన రెండో ఓవర్‌లో ఓపెనర్ దనుష్క గుణతిలక (19) ధాటిగా ఆడబోయి పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మరో ఓపెనర్ కుశాల్ మెండిస్ (11) కూడా తక్కువ పరుగులకే వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో పెవిలియన్ బాట పట్టాడు. కానీ కుశాల్ పెరీరా దూకుడుగా ఆడుతూ స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. దినేశ్ చండిమాల్ (14), ఉపుల్ తరంగ (17)లను చాహల్ బౌల్డ్ చేశాడు. వాషింగ్టన్ సుందర్‌కే వికెట్ కోల్పోయిన కుశాల్ పెరీరా అప్పటికే లంక జట్టును పటిష్ట స్థితికి చేర్చాడు. ఆఖర్లో దశున్ శనక (15 నాటౌట్), తిశార పెరీరా (22) నాటౌట్‌లు ఆచితూచి ఆడటంతో 18.3 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి లంక లక్ష్యాన్ని ఛేదించింది. ఎక్స్‌ట్రాల రూపంలో వారికి 11 పరుగులు లభించాయి. భారత బౌలర్లలో జైదేవ్ ఉనద్కత్‌కు ఒక వికెట్ దక్కగా.. వాషింగ్టన్ సుందర్, యుజ్వేంద్ర చాహల్‌లు చెరో రెండు వికెట్లు తీశారు.

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (సి) జీవన్ మెండిస్ (బి) చమీరా 0, శిఖర్ ధావన్ (సి) తిశార పెరీరా (బి) గుణతిలక 90, సురేశ్ రైనా (బి) ప్రదీప్ 1, మనీశ్ పాండే (సి) గుణతిలక (బి) మెండిస్ 37, రిషబ్ పంత్ (సి) ప్రదీప్ (బి) చమీరా 23, దినేశ్ కార్తీక్ (నాటౌట్) 13, ఎక్స్‌ట్రాలు 10, మొత్తం : (20 ఓవర్లలో 5 వికెట్లకు) 174.

వికెట్ల పతనం : 1-1, 2-9, 3-104, 4-153, 5-174.

బౌలింగ్ : దుష్మంత చమీరా 4-0-33-2, నువాన్ ప్రదీప్ 3-0-38-1, అఖిల ధనంజయ 4-0-37-0,. తిశార పెరీరా 3-0-25-0, జీవన్ మెండిస్ 3-0-21-1, ధనుష్క గుణతిలక 3-0-16-1.

శ్రీలంక ఇన్నింగ్స్ : ధనుష్క గుణతిలక (సి) పంత్ (బి) ఉనద్కత్ 19, కుశాల్ మెండిస్ (సి) ధావన్ (బి) సుందర్ 11, కుశాల్ పెరీరా (స్టం) కార్తీక్ (బి) సుందర్ 66, దినేశ్ చండిమాల్ (బి) చాహల్ 14, ఉపుల్ తరంగ (బి) చాహల్ 17, దసున్ శనక నాటౌట్ 15, తిశార పెరీరా నాటౌట్ 22, ఎక్‌ట్రాలు 11, **మొత్తం : (18.3 ఓవర్లలో 5 వికెట్లకు) 175.**

వికెట్ల పతనం : 1-12, 2-70, 3-98, 4-127, 5-136.

బౌలింగ్ : జైదేవ్ ఉనద్కత్ 3-0-35-1, వాషింగ్టన్ సుందర్ 4-0-28-2, శార్దూల్ ఠాకూర్ 3.3-0-42-0, యుజ్వేంద్ర చాహల్ 40-37-2, విజయ్ శంకర్ 2-0-15-0, సురేశ్ రైనా 2-0-14-0.

• కోహ్లి ర్యాంకు యథాతథం

దుబాయ్: ఐసీసీ తాజాగా టెస్టు తాజా ర్యాంకింగ్స్‌లో పరుగుల యంత్రం విరాట్ కోహ్లి 912 పాయింట్లతో యాథాతథంగా రెండో స్థానంలోనే కొనసాగుతున్నాడు. పుజారా(810) టాప్-10లో చోటు దక్కించుకుని ఆరో ర్యాంకులో నిలిచాడు. బౌలర్లలో స్పిన్ మాంత్రికుడు రవిచంద్రన్ అశ్విన్ ఒక స్థానం కోల్పోయి ఆరో స్థానానికి పరిమితమయ్యాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు.

• ఫైనల్ ఆశలు గల్లంతు

ఐపో (మలేసియా) : ప్రతిష్టాత్మక సుల్తాన్ అజ్లాన్ షా హాకీ టోర్నీలో భారత్ ఫైనల్ చేరే అవకాశాన్ని కోల్పోయింది. మంగళవారం జరిగిన పోరులో ప్రపంచ నెంబర్ వన్ ఆస్ట్రేలియా చేతిలో 2-4తో ఓడింది. భారత్ తరపున రమన్‌దీప్ సింగ్ ఒక్కడే 52, 53 నిమిషాల్లో గోల్స్ చేశాడు.

• మహిళలు భళా!

ఇంచియోన్ (ద.కొరియా) : దక్షిణ కొరియా పర్యటనలో మహిళల హాకీ జట్టు వరుసగా రెండో విజయంతో దూసుకుపోతున్నది. ఐదు మ్యాచుల సిరీస్‌లో రెండో పోరులో ఆతిథ్య దక్షిణ కొరియాను 3-2తో ఓడించింది. పూనమ్ రాని (6వ), రాణి (27వ) గుర్జిత్ కౌర్ (32వ) నిమిషాలలో గోల్స్‌తో భారత్‌ను విజయపథాన నడిపారు.



తరం మారింది కానీ.. బుద్ధి మారదే!

- ఆస్ట్రేలియా హద్దులు లేని స్లెడ్జింగ్
- మైదానంలో ప్రత్యర్థులపై మాటాల తూటాలు

నవతెలంగాణ క్రీడా విభాగం

కుక్కల గుంపు...

2014 మార్చి 5న కేప్‌టౌన్ టెస్టు ముగిసిన అనంతరం ఆస్ట్రేలియా ఆటగాళ్ల దురుసు ప్రవర్తనపై సఫారీ ఆటగాడు డుప్లెసిస్ సింపుల్‌గా చేసిన వ్యాఖ్య ఇది. అప్పుడు మైకెల్ క్లార్క్ సారథ్యంలోని కంగారూలు అత్యున్నత ప్రమాణాలతో క్రికెట్ మాత్రమే కాదు అత్యంత దిగజారుడు వైఖరితో స్లెడ్జింగ్‌కూ దిగింది. దక్షిణాఫ్రికా కంటే ముందు ఇంగ్లాండ్‌కూ ఆసీస్ ఇదే రీతిలో మాటల యుద్ధంలో వేధన మిగిల్చింది. ప్రత్యర్థి బ్యాట్స్‌మన్ క్రీజులో ఉండగా.. ఆసీస్ ఆటగాళ్లంతా చుట్టూ చేరి చేసే రచ్చ అంతా ఇంతా కాదు. వ్యక్తిగత విషయాలపై దూషణకు దిగిన సందర్భాలకు లెక్కేలేదు!.



కుక్కల గుంపు.. మళ్లీ వచ్చింది!

2018 మార్చి 5న దర్బన్‌లో ఆస్ట్రేలియా గెలుపొందిన తర్వాత దక్షిణాఫ్రికా ఆటగాళ్ల మాట ఇది. ఇక్కడా ఎలాంటి సందేహం లేకుండా కంగారూలు క్రికెట్ పరంగా ఉన్నత ప్రమాణాలతో ఆడారు. కానీ మళ్లీ మాటల విషయానికొచ్చేసరికి కొలమానానికి అందనంత దిగజారిపోతున్నారు. ఏబీ డివిలియర్స్ రనౌట్ కాగా.. అతడి ఛాతిపైనే బంతిని విసిరేసి వెళ్లిపోయే నీచ స్థితికి ఆసీస్ పడిపోయింది.

కొంతకాలంగా ప్రపంచ క్రికెట్‌పై ఆస్ట్రేలియా పట్టు కోల్పోయి.. ఆధిపత్యం టీమ్ ఇండియా చేతుల్లోకి వచ్చేసింది. అగ్రజట్టుగా ఉన్న కాలంలో ప్రత్యర్థులను లెక్కచేయని ఆసీస్.. తరం మార్పిడిలో కాస్త నెమ్మదించింది. మళ్లీ విజయాలు వచ్చేసరికీ.. కంగారూ బృందం తమ బుద్ధి బయట పెట్టుకుంటున్నారు.

ఆస్ట్రేలియా అంటేనే అదీ!

ప్రపంచ క్రికెట్‌లో ఎన్నో జట్లు కొంత కాలం పాటు అత్యున్నత ప్రమాణాలతో కూడిన క్రికెట్‌లో అలరించాయి. అందులోని దిగ్గజ ఆటగాళ్లను క్రికెట్ ప్రపంచం ఎన్నటికీ మరిచిపోదు. అలాంటి జట్లలో, ఆ దిగ్గజ ఆటగాళ్లలో ఆస్ట్రేలియాతో పాటు ఆ జట్టు ఆటగాళ్లు సైతం ఉన్నారు. మిగతా జట్లు నం.1 ఆటతో, ప్రత్యర్థి జట్లతో క్రీడాస్ఫూర్తితో వ్యవహరించగా.. అందుకు భిన్నంగా ఆస్ట్రేలియా మాత్రం ఆటకు తోడు తలపొగరు ఒంటపట్టిం చుకున్నది. జట్టు విజయాల బాటలో నడిచినా, జట్టు ఓటమి కోరల్లోకి వెళుతోందని వారికి అనిపించినా... వెంటనే మాటల యుద్ధానికి తెర తీయటం ఆస్ట్రేలియా ఆటగాళ్లకు క్రికెట్‌తో పెట్టిన విద్య. మిగతా జట్లు మరీ అమాయకమేమీ కాకపోయినా.. స్లెడ్జింగ్ పరిధులు దాటిన సందర్భాలు చాలా తక్కువ. కానీ ఇదే ఆస్ట్రేలియా విషయానికొస్తే గీత దాటకుండా స్లెడ్జింగ్ చేసిన సందర్భాలు అసలు లేవనే చెప్పాలి!. గిల్‌క్రిస్ట్‌కు తోడు మాథ్యూ హెడన్ స్లిప్స్‌లో నిల్చోని బ్యాట్స్‌మెన్‌పై కవ్వింపు చర్యలకు దిగినా.. రోహిత్ శర్మను పట్టుకుని ఇంగ్లీష్‌లో మాట్లాడు అని వార్నర్ హెచ్చరించినా.. అదే వార్నర్ మన వరుణ్ అరోన్, విరాట్ కోహ్లిలతో వాగ్వాదానికి దిగినా ఆస్ట్రేలియా ఎన్నడూ తప్పు చేసిన స్వీయ విమర్శకు చోటివ్వలేదు. ఇటీవల భారత్‌తో టెస్టు సిరీస్‌లో ఆ జట్టు స్టీవ్ స్మిత్ సమీక్ష నిర్ణయం కోసం డ్రెస్సింగ్‌రూమ్ వైపు సైగలు చేసిన వీడియో బయటికొచ్చినా.. స్మిత్‌ను వెనకేసుకొచ్చిన ఘనత ఆ దేశ క్రికెట్ బోర్డుది. తొలి తరం క్రికెట్‌లోకి తొంగిచూస్తే.. ఆస్ట్రేలియా ఆటగాళ్ల నోటి దురుసు పర్వాలు కోకొల్లలు.



ఇప్పటికే గీత దాటేశారు..

తాజాగా దక్షిణాఫ్రికాతో దర్బన్ తొలి టెస్టులో ఆస్ట్రేలియా మంచి ప్రదర్శన చేసింది. విజయం సొంతం చేసుకున్నది. కానీ ఈ టెస్టులోనే సఫారీ స్టార్ బ్యాట్స్‌మన్ ఏబీ డివిలియర్స్‌ను రనౌట్ చేసిన సందర్భంగా స్పిన్నర్ నాథన్ లయాన్ ప్రవర్తన చర్చనీయాంశమైంది. పరుగుల ఖాతా తెరవకుండానే రనౌట్‌గా నిష్క్రమించిన డివిలియర్స్..క్రీజులోకి చేరేందుకు డైవ్ చేశాడు. కానీ ఫలితం లభించలేదు. వార్నర్ నుంచి బంతి అందుకున్న లయాన్ వికెట్లను గిరాటేసి.. ఆ బంతిని అక్కడే కింద పడిన డివిలియర్స్ ఛాతిపై పడేసి వెళ్లి సహచరులతో సంబరాలు చేసుకున్నాడు. ఈ ఘటనలో లెవల్ 1 తప్పిదంగా లయాన్ మ్యాచ్ ఫీజులో 15 శాతం కోతకు గురయ్యాడు. ఇక నాల్గో రోజు ఆటలో టీ విరామం సందర్భంగా డ్రెస్సింగ్‌రూమ్ మెట్లపై క్వింటన్ డికాక్‌తో డెవిడ్ వార్నర్ వాగ్వాదం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ సమయంలో ఆవేశంగా కనిపించాడు. సహచర ఆటగాళ్ల అతడిని వారించే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ వారి డ్రెస్సింగ్‌రూమ్‌లకు వెళ్లిపోయారు. ఈ వీడియోను సఫారీ స్థానిక మీడియా చానల్ ప్రసారం చేసింది. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుల మధ్య ఈ సంఘటన చిచ్చుపెడుతోంది. రెండో టెస్టు ఆరంభానికి ముందు ఇరు జట్ల కెప్టెన్లు, కోచ్‌లతో సమావేశమై ఆటగాళ్ల ప్రవర్తనా నియమావళిపై ఓ అవగాహనకు రావాలనే ప్రతిపాదన ముందుకొస్తుంది.

వార్నర్‌కిది అలవాటే!

ప్రస్తుతం క్వింటన్ డికాక్, డెవిడ్ వార్నర్ వివాదంలో ఎవరి పాత్ర ఏమిటో ఇంకా తెలియ రాలేదు. వార్నర్ భార్యను ఉద్దేశించి డికాక్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకే ఆసీస్ వైస్ కెప్టెన్ ఆవేశంతో ఊగిపోయాడని కంగారూ డ్రెస్సింగ్ రూమ్ సమాచారం. ఇటు దక్షిణాఫ్రికా సైతం డికాక్ వ్యాఖ్యలను వార్నర్ వ్యక్తిగతంగా తీసుకున్నందునే ఇది జరిగిందని చెబుతోంది. ఈ విషయంలో వార్నర్ హద్దులు మీరాడని అతడి ఆవేశాన్ని బట్టి చెప్పలేం కానీ ఇటువంటి వివాదాలు అతడికి అలవాటే అని చెప్పవచ్చు. వార్నర్ మాటల యుద్ధం దేశవాళీ నుంచే మొదలైంది. 2011 బిగ్ బాష్ ప్రిలిమినరీ ఫైనల్ ముగిసిన తర్వాత గాయపడిన ఫాస్ట్ బౌలర్ బ్రెట్ గీవ్స్‌తో వార్నర్ ట్వీట్టర్‌లో తలపడ్డాడు. ఇది జాత్యంహకార వ్యాఖ్యల వరకూ వెళ్లింది. క్రికెట్ బోర్డు స్పందించి.. ఇద్దరితో బహిరంగ క్షమాపణలు చెప్పించి వివాదానికి తెరవేసింది. కానీ అంతర్జాతీయ క్రికెట్ సర్క్యూట్‌లో ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఇదే వైఖరి కొనసాగించలేకపోయింది. వార్నర్ సహా ఇతర ఆటగాళ్లకు స్లెడ్జింగ్ విషయంలో సుద్దులు చెప్పటంలో విఫలమైంది. 2013లో చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా ఓ బార్‌లో తప్పతాగిన డెవిడ్ వార్నర్.. ఇంగ్లాండ్ ఆటగాడు జో రూట్‌పై చేయి చేసుకున్నాడు. దీంతో తర్వాత న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు దూరమైనా.. తదనంతరం వైఖరి మార్చుకోలేదు. ఇక 2013 యాషెస్ సిరీస్ గబ్బా టెస్టులో మిచెల్ జాన్సన్ మెరుపులకు ఇంగ్లాండ్ తల్లడిల్లింది. జొనాథన్ ట్రాట్ పదేపదే షార్ట్ బాల్స్‌కు వికెట్ కోల్పోవటంపై వార్నర్ అతడిపై మాటల తూటాలు పేల్చాడు. అగౌరవపరిచే వ్యాఖ్యలను ఇంగ్లాండ్ కోచ్ ఆండీ ఫ్లవర్ ఖండించినా.. ఒత్తిడి తట్టుకోలేక ట్రాట్ సిరీస్ మధ్యలోనే స్వదేశానికి వెళ్లిపోయాడు. 2015 మెల్‌బోర్న్‌లో భారత్‌తో వన్డేలో వార్నర్ మరోసారి రచ్చచేశాడు. రైనా, రోహిత్ క్రీజులో ఉండగా.. ఓవర్‌త్రో రూపంలో ఓ పరుగు తీశారు. ఆ సమయంలో రోహిత్ శర్మ హిందీలో ఏదో మాట్లాడాడు. దీంతో ఇంగ్లీష్‌లో మాట్లాడు అంటూ వార్నర్ ఆవేశానికి లోనయ్యాడు. అందుకు మ్యాచ్ ఫీజులో 50 శాతం కోతకు గురయ్యాడు. ఈ సారి ఆసీస్ క్రికెట్ బోర్డు సైతం వార్నర్‌ను హెచ్చరించింది. అనవసర వివాదాలకు వెళ్లొద్దని హితవు పలికింది.


రోహిత్‌తో వార్నర్ వాగ్వాదం (2015)

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State Editor : S.Veeraiah.Tel Tel/2014/59462.